అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం 05-12-2024

సంపుటి : 10 | సంచిక : 336 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50

రిజర్వేషన్ల వర్గీకరణ వివాదాలతో మనువాదులకు అవకాశమివ్వొద్దు

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లను కాపాడుకుంటూ, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన తరుణమని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సమయంలో రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై గత మూడు ...13లో



పట్టువీడని ప్రతిపక్షాలు

అదానీ, ప్రధాని ఒక్కటే

6లో..

పార్లమెంట్ ఆవరణలో విపక్షాల ఆందోళన

నిరసనలు చేయొద్దు : లోక్‌సభ సెక్రెటేరియట్ ఉత్తర్వులు



13లో..

పాలస్తీనా నుంచి ఇజ్రాయిల్ వైదొలగాల్సిందే

ఐరాస తీర్మానానికి భారత్ ఓటు.. స్వతంత్ర పాలస్తీనా ఆవిర్భావానికి మద్దతు

అనుకూలం 157...అమెరికా సహా 9 దేశాలు వ్యతిరేకం

దిగొచ్చిన యోగి సర్కార్

జైల్లో పెట్టిన రైతులు విడుదల



నోయిడాలో రైతుల భారీ ఆందోళన

నిరంకుశత్వంపై గొంతెత్తిన రైతాంగం

అవసరమైతే ఢిల్లీకి : ఎస్‌కేఎం నేతలు

వివరాలు 3లో..

చేతల్లో చూపాం



పదేండ్లలో చేయలేనిది..పది నెలల్లోనే చేశాం

" ఏడాది ప్రజాప్రభుత్వంలో 55143 ఉద్యోగాలిచ్చాం. కాళేశ్వరం నీళ్లు లేకుండానే 1.56కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి. ఎకరా సాగులో కేసీఆర్ కోటి ఎలా సంపాదించారు?. తుమ్మిడిహెట్టిని పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేస్తాం. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తాం. వచ్చే ఎన్నికల్లో వారి ఓట్లు మాకు బోనస్. త్వరలోనే రామగుండంలో ఎయిర్‌పోర్టు తీసుకొస్తాం" - పెద్దపల్లి యువవికాస సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

రూ.1024.90కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్‌గా శంకుస్థాపనలు

సభలోనే గ్రూప్-4 ఉద్యోగ నియామకపత్రాలు అందజేత

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి / పెద్దపల్లి

'నాలుగు కోట్ల ప్రజల ఉద్యమం, 1200మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఫలాలు ఓ కుటుంబంలోని నలుగురికే దక్కాయి.. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేయలేనిది.. మేము అధికారంలోకి వచ్చిన పది నెలలోనే చేసి చూపాం. పది నెలల ప్రజా ప్రభుత్వంలో భర్తీ చేసిన 55143 ఉద్యోగాలే అద్దం పడుతాయి. కాళేశ్వరం చుక్క నీరు లేకుండానే కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టుల కిందనే కోటీ 53లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం పండించి దేశంలోనే అగ్రగామిగా నిలిచాం. ఈ ఐదేండ్ల కాలం అధికారంలో ఇంతకు పదింతలు చేసి చూపి రాబోయే ఎన్నికల్లో ప్రజలను ఓట్లు అడిగేందుకు వెళ్తాం. వాళ్లే సమాధానం చెబుతారు' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏడాది ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన యువవికాస సభలో ఆయన ప్రసంగించారు. అంతకు ముందు పెద్దపల్లి జిల్లాలో చేపట్టబోయే రూ.1024.90కోట్ల అభివృద్ధి పనులకు వర్చువల్ పద్ధతిలో సీఎం శంకుస్థాపనలు చేశారు. సభా ప్రాంగణం సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీఈఈటి, ఏఎల్ఈఏపి, టాస్క్, ఎస్ఎస్ఐసి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడా శాఖ, సింగరేణి సంస్థ స్టాళ్లను పరిశీలించారు. సీఎం కప్ ఆవిష్కరించారు. గ్రూప్-4, సింగరేణి సంస్థ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు పంపిణీ చేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగిస్తూ.. 'పదేండ్లు అధికారంలో ఉండి వెలగబెట్టింది ఏమీ లేకపోగా.. మేము అధికారంలోకి వచ్చి పది నెలలు కాకముందే దిగిపోవాలి' అంటూ తమపై రాళ్లు విసురుతున్నారని బీఆర్ఎస్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తాము రోజుకు 18గంటలు పని చేస్తుంటే కొంత మంది భవిష్యత్‌లో తమకు చీకటే ఉంటుందని భావించి కడుపు మంటతో రోడ్ల మీదకు వస్తున్నారని అన్నారు. ఒకసారి బీఆర్ఎస్ పదేండ్ల పాలనను, ప్రజాప్రభుత్వ పది నెలల పాలనను పోల్చి చూసుకోవాలని హితవు పలికారు. విషప్రచారాన్ని తమ శ్రేణులు తిప్పి కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. 'ధాన్యం ...6లో

హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్

దేశంలోనే మొట్టమొదటి కేంద్రంగా రికార్డు

సీఎంతో కంపెనీ ప్రతినిధుల భేటీ

ఎంఓయూ కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం

6లో..



సంభాల్‌కు నోఎంట్రీ

రాహుల్, ప్రియాంకలను అడ్డుకున్న యూపీ పోలీసులు

ఘాజీపూర్ సరిహద్దు వద్ద కాన్వాయ్‌కి బ్రేక్

ప్రతిపక్ష నాయకుడిగా పర్యటించటం నా హక్కు విధి

పోలీసుల చర్యను ఖండించిన రాహుల్

వివరాలు 13లో..

కౌలు రైతుల సమస్యల్ని పట్టించుకోరా?

రేవంత్..వారికి రాసిన బహిరంగ లేఖ అమలెప్పుడు?

- రైతు ఆత్మహత్యల్లో ముప్పావు వంతు వారే
- వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాల్సిందే
- కౌలు రైతుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తాం : 'కౌలు రైతుల పబ్లిక్ హియరింగ్'లో వక్తలు
- పుట్టెడు కష్టాల్లో ఉన్నాం: బాధిత రైతులు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

'కౌలు రైతుల కష్టాలు, బాధలు, సమస్యలు తెలిసినా పట్టించుకోరా?' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని 'కౌలు రైతుల పబ్లిక్ హియరింగ్'లో వక్తలు ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షులుగా కౌలు రైతులకు రాసిన బహిరంగ లేఖను ఎప్పుడు అమలు చేస్తారు? అని నిలదీశారు. రైతు ఆత్మహత్యల్లో ముప్పావు వంతు వారేనని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 కౌలుదారు చట్టాన్ని అమలు చేయాలని కోరారు. తద్వారా వారికి గుర్తింపు కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) ఆధ్వర్యంలో ...6లో

9 నుంచి అసెంబ్లీ సమావేశాలు

నోటిఫికేషన్ విడుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాలు ఈనెల 9 నుంచి ప్రారంభం కానున్నాయి. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు ఉభయ సభలు కొలువుదీరనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పేరిట అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నర్సింహాచార్యులు నోటిఫికేషన్ జారీ చేశారు. శాసనసభ, మండలి వర్షాకాల సమావేశాలను గత జులైలో నిర్వహించిన సంగతి విదితమే. ఆ తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిమాణాలు శరవేగంగా మారాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. ఈ క్రమంలో ఈసారి అసెంబ్లీ సమావేశాలు మరింత హీటెక్కనున్నాయి. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు, సవాళ్లు, ప్రతి సవాళ్లు, ఆరోపణలు, ప్రత్యారోపణల నేపథ్యంలో జరగనున్న ఈ సమావేశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

సమాచారం లేదు

విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీల పట్ల కేంద్రం వివక్ష



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా విద్యాసంస్థల్లో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న వివక్ష విషయంలో తమ వద్ద ఎలాంటి సమాచారమూ లేదని కేంద్రం తెలిపింది. జేడీ(యూ) ఎంపీ అకోల్ కుమార్ సుమన్ అడిగిన ప్రశ్నకు.. కేంద్ర మంత్రి వీరేంద్ర కుమార్ లోకసభలో పై విధంగా తెలిపారు. విద్యా సంస్థల్లో వివక్షకు సంబంధించి ఎలాంటి సమాచారమూ నిర్వహించబడదని చెప్పారు. 2013 నుంచి 2022 వరకు ఎస్సీ, ఎస్టీల ...13లో

మహారాష్ట్ర గద్దెపై ఫడ్నవీస్

నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం

5లో..

డిప్యూటీ సీఎంలుగా శిండే, అజిత్ పవార్

ప్రధాని మోడీ సహా హాజరు కానున్న పలువురు నేతలు

ప్యాకేజ్డ్ నీరు ప్రమాదకారే

తేల్చి చెప్పిన ఎఫ్ఎస్ఎస్ఏఐ

న్యూఢిల్లీ : సీసాలలో ప్యాక్ చేసి విక్రయించే తాగునీరు, మినరల్ వాటర్ సురక్షితమైనదని భావిస్తున్నారా? అయితే మీ అభిప్రాయం సరైంది కాదని దేశీయ ఆహార నియంత్రణ సంస్థ ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) తేల్చేసింది. ప్యాకేజ్డ్ తాగునీరు, మినరల్ వాటర్...ఈ రెండింటితోనూ ...13లో

అధికారమెవ్వరికీ శాశ్వతం కాదు

తెలంగాణ తల్లి రూపాన్ని మారిస్తే చరిత్ర క్షమించదు



13లో..


కేసీఆర్ మీద కోపంతో అనేక కుట్రలు

ట్యాంక్‌బండ్‌పై విగ్రహాలు సరే..అంబేద్కర్ పేరిట కట్టిన సచివాలయం గురించి ఎందుకు మాట్లాడరు?

సీఎం రేవంత్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటి ప్రశ్న

భూప్రకంపనలు..

భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.3గా నమోదు




మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించిన శాస్త్రవేత్తలు

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఒకే సమయంలో కంపించిన భూమి

భూకంప దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు

నవతెలంగాణ- విలేకరులు

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం ఉదయం భూప్రకంపనలు సంభవించాయి. కొన్నిచోట్ల భూమి కంపించినప్పటి దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తమయ్యాయి. అన్ని జిల్లాల్లోనూ దాదాపు ఒకే సమయంలో భూమి కంపించింది. ఉదయం 7.27 నిమిషాలకు దాదాపు 3 నుంచి 5 సెకన్లపాటు భూమి కంపించింది. ఇండ్లల్లోని సామగ్రి కింద పడింది. ప్రజలు భయాందోళనకు గురయ్యారు. కొన్ని సెకన్లపాటే ఉండటంతో దాని తీవ్రత ఎవరికీ అర్థం కాలేదు. ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్టు శాస్త్రవేత్తలు తెలిపారు. అక్కడి నుంచి 225 కిలోమీటర్ల పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఉమ్మడి ఆదిలాబాద్‌లో కొన్ని సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాంనగర్, హాజీపూర్ ...3లో





సంక్షోభంలో పెట్టుబడిదారీ వ్యవస్థ

ప్రపంచ కార్మికులు ఐక్యం కావాల్సిన సమయమిదే...

చరిత్ర తెలిస్తేనే...సామ్రాజ్యవాదాన్ని దీటుగా ఎదుర్కోగలం

యువతరాన్ని టెక్నాలజీకి బానిసలుగా మారుస్తున్నారు

వారిని చైతన్యవంతుల్ని చేయాలి : రాష్ట్రస్థాయి సదస్సులో డబ్ల్యూఎఫ్‌టీయూ గౌరవాధ్యక్షులు జార్జియోస్ మావ్రికోస

3లో..



420 హామీలతో కాంగ్రెస్ సర్కారు మోసం

- తప్పుడు కేసులకు భయపడం..పోరాడుతాం : ఎమ్మెల్యే కేపీ. వివేకానంద



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో ప్రజలను నిలువునా మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద విమర్శించారు. తాము తప్పుడు కేసులకు భయపడబోమనీ, హామీలపై సర్కారును నిలదీస్తూ పోరాడుతామని తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుపై పెట్టిన కేసును ఆయన ఖండించారు. ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నిస్తున్న నేతలపై రేవంత్‌రెడ్డి సర్కారు తప్పుడు కేసులు బనాయిస్తున్నదని విమర్శించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఒక వ్యక్తి ఆరోపిస్తే హరీశ్‌రావుపై కేసు ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. తాము కూడా ఫిర్యాదులు చేస్తామనీ, పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా? అని నిలదీశారు. మాజీ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులను బుల్డోజర్లతో తొక్కిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి పదేపదే అంటున్నా ఎందుకు కేసులు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతల గొంతు నొక్కాలని చూస్తే సహించేదిలేదని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుపై పెట్టిన తప్పుడు కేసును వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు.

పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హల్‌చల్

- తన ఫిర్యాదును తీసుకోవాలని సీఐ వాహనం అడ్డగింత
- ఎమ్మెల్యేపై కేసు నమోదు

నవతెలంగాణ-బంజారాహిల్స్

బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో హల్‌చల్ చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో సీఐ బయటకు వెళ్తుండగా తన ఫిర్యాదును స్వీకరించిన తర్వాత వెళ్లాలని కౌశిక్ రెడ్డి కోరారు. అర్జెంట్ పని ఉందని.. తిరిగి వచ్చిన తర్వాత తీసుకుంటానని సీఐ చెప్పడంతో ఎమ్మెల్యే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు సీఐ వాహనాన్ని అడ్డుకుని నినాదాలు చేశారు. దాంతో సీఐ వెనక్కి వచ్చి ఫిర్యాదు పత్రం తీసుకున్నారు. ఈ క్రమంలో కాస్త ఉద్రిక్తత చోటుచేసుకుంది. దాంతో తమ విధులకు ఆటంకం కలిగించారని, బెదిరింపులకు పాల్పడ్డారని ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయగా కౌశిక్ రెడ్డి, అతని అనుచరుల మీద పోలీసులు కేసు నమోదు చేశారు.



ఇదిలా ఉండగా, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తన ఫోన్ ట్యాప్ అవుతోందని ఫిర్యాదు చేయడానికి బంజారాహిల్స్ ఏసీపీకి ఉదయాన్నే ఫోన్ చేస్తే మధ్యాహ్నం 3 గంటలకు రమ్మన్నారని తెలిపారు. సాయంత్రం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తాను వెళ్లేకన్నా ముందే ఏసీపీ వెళ్లిపోయారని, సీఐ కూడా వెళ్లి పోయేందుకు ప్రయత్నిస్తే కారును అడ్డుకొని ఫిర్యాదు స్వీకరించాకే వెళ్లాలని తమ కార్యకర్తలు సీఐ రాఘవేంద్రను కోరినట్టు చెప్పారు. అయితే, ఎమ్మెల్యే అనే కనీసం గౌరవం లేకుండా సీఐ ప్రవర్తించారని.. రాష్ట్ర డీజీపీకన్నా ఎక్కువ ప్రొటోకాల్ ఎమ్మెల్యేకు ఉంటుందని సీఐకి తెలియదా? అని ప్రశ్నించారు. పదవులు లేని సీఎం సోదరులకు పోలీసులు వంగి వంగి దండాలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఓ స్నేహితుడి పార్టీకి వెళితే ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్ రెడ్డి తన ఫోన్ ట్యాప్ చేసి అక్కడికి పోలీసులను పంపారని, తన దగ్గర డ్రగ్స్ పెట్టి కేసు పెట్టాలని ప్రయత్నించారని ఆరోపించారు. సీఎం రేవంత్, శివధర్‌రెడ్డిపై కేసు నమోదు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తమ నేత హరీశ్‌రావుపై బ్రోకర్‌లు కేసు పెడితే పోలీసులు ఎఫ్ఐఆర్ ఎలా నమోదు చేస్తారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ దేవుళ్ల మీద ఒట్లు వేయడం వల్లే రాష్ట్రంలో భూ కంపం వచ్చిందన్నారు. నాలుగేండ్లలో తమ ప్రభుత్వమే వస్తుందని, చట్ట విరుద్ధంగా ప్రవర్తిస్తున్న పోలీసులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ ఘటనపై సీఐ రాఘవేంద్ర మాట్లాడుతూ.. విధుల్లో ఉన్న పోలీసు అధికారులతో ఎమ్మెల్యే దురుసుగా ప్రవర్తించడమే కాకుండా తాను బయటికి వెళ్లకుండా వాహనాన్ని అడ్డు పెట్టారని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ఇతర నాయకులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

ఒకే రోజు ఆర్ఆర్‌బీ(జేఈఈ), గ్రూప్-2

- అభ్యర్థుల్లో ఆందోళన : ఎస్ఎఫ్ఐ-డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించే ఆర్ఆర్‌బీ(జేఈఈ) పరీక్ష, గ్రూప్-2 పరీక్ష ఒకే రోజు ఉన్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీలు తెలిపాయి. ఈ మేరకు ఆ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కోట రమేష్, కార్యదర్శులు టి నాగరాజు, ఆనగంటి వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకే రోజు రెండు పరీక్షలు ఉండడం వల్ల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఆర్ఆర్‌బీ (జేఈఈ) పరీక్షలు ఈనెల 16 నుంచి 18 వరకు ఉన్నాయని వివరించారు. ఈనెల 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయే అవకాశ ముందని తెలిపారు. గ్రూప్-2ను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.



10న హైదరాబాద్‌లో వికలాంగుల మహాధర్నా

- బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ, టీజేఎస్, టీడీపీ నాయకులకు ఆహ్వానం
- ఎన్‌పీఆర్‌డీ ప్రతినిధి బృందం వెల్లడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వికలాంగులకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్టు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ) రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఈ మహాధర్నాకు రాజకీయ పార్టీల నాయకులను బుధవారం ఎన్‌పీఆర్‌డీ ప్రతినిధి బృందం హైదరాబాద్‌లో కలిసి ఆహ్వానించింది. ఎంబీ భవన్‌లో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), సీపీఐ, టీజేఎస్, టీడీపీ కార్యాలయాల్లో ఎన్‌పీఆర్‌డీ ప్రతినిధి బృందం కె వెంకట్, ఎం అడివయ్య, ఆర్ వెంకటేశ్, జె మల్లేష్, ఆదర్శ్ కలిసి మహాధర్నాకు హాజరు కావాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వికలాంగులకు ఇచ్చిన హామీ లను అమలు చేయాలంటూ 20 రోజుల నుంచి ఉద్యమం చేస్తున్నామని వివరించారు. వికలాంగుల పెన్షన్ రూ. ఆరు వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. మహా ధర్నాకు హాజరవుతామనీ, అసెంబ్లీలో వికలాంగుల సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామంటూ రాజకీయ పార్టీల నాయకులు హామీ ఇచ్చారని చెప్పారు.

గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా దానకిషోర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి దాన కిషోర్‌ను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా కొనసాగుతున్న దానకిషోర్ గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా పూర్తి స్థాయిలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తారని ప్రభుత్వం పేర్కొంది.

కాగా ఇప్పటి వరకు గవర్నర్ ముఖ్య కార్యదర్శిగా ఉన్న బుర్రా వెంకటేశం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) చైర్మెన్‌గా నియమితులైన సంగతి విదితమే.

పుష్ప 2 టికెట్ ధరలు తగ్గించాలి : డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈనెల ఐదో తేదీన విడుదలవుతున్న పుష్ప2 సినిమా టికెట్ ధరలను రాష్ట్ర ప్రభుత్వం, ఫిల్మ్ ఇండస్ట్రీ కమిటీ పెంచడాన్ని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కార్యదర్శి ఆనగంటి వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెంచిన టికెట్ల ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రతి సినిమా విడుదల సందర్భంగా టికెట్ల ధరలను పెంచడం పరిపాటిగా మారిందని తెలిపారు. పుష్ప2 సినిమాకు ప్రీ రిలీజ్‌రోజు టికెట్ ధరలను రూ.800 వరకు పెంచారని పేర్కొన్నారు. విడుదలయ్యే రోజు ఈనెల ఐదున టికెట్ ధరలను రూ.300, రూ.400, రూ.500 వరకు ధరలను పెంచారని వివరించారు. టికెట్ ధరలను పెంచడం వల్ల ప్రేక్షకులపై భారం పడుతున్నదని విమర్శించారు. వినోదానికి ప్రజలను దూరం చేయడమే అవుతుందని తెలిపారు.

జేఎల్ బాటనీ, జువాలజీ పోస్టులకు అభ్యర్థుల ఎంపిక : టీజీపీఎస్సీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ఇంటర్ విద్యాశాఖ కమిషనరేట్ పరిధిలో 1,392 జూనియర్ లెక్చరర్ (జేఎల్) పోస్టులకు సంబంధించిన తుది ఫలితాల్లో భాగంగా బాటనీ, బాటనీ (ఉర్దూ మాధ్యమం), జువాలజీ, జువాలజీ (ఉర్దూమాధ్యమం), హిందీ, తెలుగు సబ్జెక్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) ప్రకటించింది. ఈ మేరకు టీజీపీఎస్సీ కార్యదర్శి ఈ నవీన్ నికోలస్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయా సబ్జెక్టులకు ఎంపికైన అభ్యర్థుల వివరాలను ఉఉఉ.్‌రజూం౬.ువీఱ.ఱఅ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని పేర్కొన్నారు. 1,392 జేఎల్ పోస్టుల భర్తీకి 2022, డిసెం బర్ తొమ్మిదిన టీజీపీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసిన విషయం తెలిసిందే.

లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించాలి

- ఆ తర్వాతే కొత్త సర్వేలు చేయించాలి : కమిషనర్‌కు ఆశా యూనియన్ వినతి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆశాలకు లెప్రసీ, పల్స్‌పోలియో పెండింగ్ డబ్బులు చెల్లించిన తర్వాతే కొత్త సర్వేలు చేయించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి.జయలక్ష్మి నేతృత్వంలో బుధవారం హైదరాబాద్‌లోని కోఠిలో ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం వైద్యారోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. డిసెంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్తంగా లెప్రసీ సర్వే చేయాలని జిల్లా అధికారులు ట్రైనింగ్‌ను ప్రారంభించారని, దీనిని తక్షణమే ఆపాలని కోరారు. రాష్ట్రంలో 2023లో సగం జిల్లాలకు, 2024లో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఆశాలు సర్వే చేసిన లెప్రసీ డబ్బులు, 2024లో సర్వే చేసిన పల్స్‌పోలియో డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం నేటికీ చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై కమిషనర్ కార్యాలయంలో అధికారులు లెప్రసీ రెండేండ్ల సర్వే డబ్బులు విడుదల చేసినట్టు గతంలో చెప్పి ప్రొసీడింగ్ ఆర్డర్స్ అందజేశారని గుర్తుచేశారు. అయితే జిల్లాల్లో డీఎంహెచ్‌ఓలు ప్రొసీడింగ్ ఆర్డర్స్ వస్తే, డబ్బులు వచ్చినట్టు కాదని చెబుతున్నారన్నారు. ఇదే విషయంపై రాష్ట్ర అధికారులు జిల్లా అధికారులు చెబుతున్న దాంట్లో వాస్తవం కాదంటున్నారని చెప్పారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఆశాలు గందరగోళానికి గురవుతున్నారని పేర్కొన్నారు. లెప్రసీ సర్వేతో పాటు 2024లో చేసిన పల్స్‌పోలియో డబ్బులు రాక ఆశాలు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. సంవత్సరాల తరబడి చేసిన పనికి డబ్బులు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసి, మళ్లీ కొత్తగా లెప్రసీ సర్వే చేయాలని ఒత్తిడి చేయడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు.

వారం రోజుల్లో పల్స్‌పోలియో డబ్బులు

కమిషనర్ కర్ణన్ మాట్లాడుతూ వారం రోజుల్లో పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు ఆశాల అకౌంట్లలో వేసేలా ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు. లెప్రసీ పెండింగ్ డబ్బులు తొందరలో చెల్లిస్తామని తెలిపారు. ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు, ఇతర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు టి.యాదమ్మ, రాష్ట్ర నాయకులు ఎం.మీనా, హైదరాబాద్ సెంట్రల్ కమిటీ సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జె.కుమారస్వామి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా కార్యదర్శి అనిత, జిల్లా నాయకులు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

న్యాస్ (పరాఖ్) పరీక్ష ప్రశాంతం

- రాష్ట్రవ్యాప్తంగా 82,033 మంది విద్యార్థుల హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరీక్షించేందుకు కేంద్ర విద్యాశాఖ బుధవారం నిర్వహించిన నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే (న్యాస్) పరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్ (పీఆర్ఎస్-2024) పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 3,342 పాఠశాలల్లో సర్వే నిర్వహించాల్సి ఉండగా, 3,302 స్కూళ్లలో సర్వేను నిర్వహించామని తెలిపారు. 40 పాఠశాలలు ఈ సర్వేను చేపట్టలేదని వివరించారు. వాటిలో ఐదులోపు విద్యార్థులుండడం, కొన్ని షిఫ్ట్ కావడం, మరికొన్ని విలీనం కావడం, ఇంకొన్ని మూతపడ్డాయని పేర్కొన్నారు. 99 పాఠశాలల్లో సర్వేను నిర్వహించామని తెలిపారు. 86,258 మంది విద్యార్థులు ఎంపికకాగా, 82,033 (95 శాతం) మంది విద్యార్థులు పరీక్ష రాశారని వివరించారు. రాష్ట్రంలో న్యాస్ పరీక్షను రాష్ట్ర విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎస్‌సీఈఆర్టీ) నిర్వహించిన విషయం తెలిసిందే. లాంగ్వేజ్‌లు, సాంఘిక, గణితం సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించింది.

ఎదుగూ బొదుగూ లేదు

ఇప్పటికీ 2009 నాటి 'గౌరవ' వేతనాలే
మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ఆవేదన

మధ్యాహ్న భోజన పథకం అమలులో కీలక పాత్ర పోషించే వంటవాళ్లు, సహాయకుల వేతనాలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉన్నాయి. ద్రవ్యోల్బణం పెరిగిపోతున్నప్పటికీ 2009 నుంచీ వీరికి లభిస్తున్న నెలసరి గౌరవ వేతనం కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే. దీనిని కనీస వేతనంగా పరిగణించకపోవడంతో ప్రభుత్వం దానిని పెంచకుండా తప్పించుకుంటోంది. వేతనాలు పెంచాలని, తమను రెగ్యులర్ ఉద్యోగులుగా చూడాలని, మెరుగైన పని పరిస్థితులు కల్పించాలని వేడుకుంటున్నా పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నిత్యం ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు. లక్షలాది చిన్నారుల ఆకలి తీరుస్తున్నప్పటికీ వీరి కడుపు మాత్రం నిండడం లేదు.

10 రాష్ట్రాలు, యూటీలలో అదే పరిస్థితి రాజధానిలో ఆందోళన

రాష్ట్రాల దయాదాక్షిణ్యాలపైనే...

న్యూఢిల్లీ : మధ్యాహ్న భోజన పథకంలో వంటవారు - సహాయకులుగా పనిచేస్తున్న కార్మికులకు 2009లో వెయ్యి రూపాయల నెలసరి గౌరవ వేతనాన్ని ప్రభుత్వం నిర్ణయించింది. అప్పటి నుంచి అందులో ఎలాంటి మార్పు చేయలేదు. ద్రవ్యోల్బణంతో సర్దుబాటు చేస్తే పదిహేను సంవత్సరాల క్రితం నిర్ణయించిన ఆ వెయ్యి రూపాయల విలువ ఇప్పుడు కేవలం రూ.540కి పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వాలు పెంచే మొత్తాన్ని బట్టే వీరు వాస్తవంగా పొందుతున్న వేతనం ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు కేరళ రూ.12,000 చెల్లిస్తుండగా ఢిల్లీ, గోవా వంటి రాష్ట్రాలతో పాటు పలు ఈశాన్య రాష్ట్రాలు ఇప్పటికీ కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే అందజేస్తున్నాయి.

సమాజ సేవ చేస్తున్నారట

ప్రస్తుతం జాతీయ కనీస ఫ్లోర్ వేతనం నెలకు రూ.5,340లు. దీని కంటే ఏ రాష్ట్రం కూడా తక్కువగా కనీస వేతనాన్ని నిర్ణయించకూడదు. దీని ప్రకారం రోజుకు రూ. 178 రూపాయల వేతనం అందజేయాల్సి ఉంటుంది. అయితే వంటవారు - సహాయకులను, కార్మికులుగా గుర్తించక పోవడంతో ప్రభుత్వం విధిగా అతనికి కనీస వేతనం ఇవ్వాల్సిన పని లేదు. నెలకు వెయ్యి రూపాయల గౌరవ వేతనం అంటే రోజుకు వచ్చేది 33 రూపాయలు మాత్రమే. పార్లమెంటులో ఎవరైనా ఈ అంశాన్ని లేవనెత్తితే 'వంటవారు-సహాయకులు కేవలం గౌరవ కార్మికులు. సామాజిక సేవ చేసేందుకు వారు సిద్ధమై వచ్చారు' అంటూ ప్రభుత్వం తప్పించుకుంటోంది.

ఏ రాష్ట్రంలో ఎంత వేతనం?

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కేరళ అత్యధికంగా రూ.12,000 వేతనం అందిస్తుండగా పాండిచ్చేరి రూ.10,000, తమిళనాడు రూ.4,100-12,500, హర్యానా రూ.7,000, దాద్రా నగర్ హవేలీ, డయ్యూ డామన్ రూ.4,408, కర్నాటక రూ.3,700, హిమాచల్ ప్రదేశ్ రూ.3,500, చండీగఢ్ రూ.3,300, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్ రూ.3,000, గుజరాత్, త్రిపుర రూ.2,500, అరుణాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రూ.2,000, రాజస్థాన్ రూ.1,742, బీహార్ రూ.1,650, అసోం, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మిజోరం, పశ్చిమ బెంగాల్ రూ.1,500, ఒడిషా రూ.1,400, ఇతర రాష్ట్రాలు వెయ్యి రూపాయిలు చొప్పున అందజేస్తున్నాయి.



గౌరవ వేతనం (నెలకు రూ.)

కేరళ	12,000
పుదుచ్చేరి	10,000
తమిళనాడు	4,100-12,500
హర్యానా	7,000
డీ అండ్ ఎన్ డమన్-డీయూ	4,408
కర్నాటక	3,700
హిమాచల్ ప్రదేశ్	3,500
చండీగఢ్	3,300
ఆంధ్ర ప్రదేశ్, పంజాబ్, - తెలంగాణ, ఉత్తరాఖండ్	3,000
గుజరాత్, త్రిపుర	2,500
అరుణాచల్ ప్రదేశ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్	2,000
రాజస్థాన్	1,742
బీహార్	1,650
అసోం ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మిజోరాం, పశ్చిమబెంగాల్	1,500
ఒడిశా	1,400
ఇతర రాష్ట్రాల్లో	1,000

ఎవరి వాటా ఎంత?

వెయ్యి రూపాయల గౌరవ వేతనాన్ని ఈశాన్య రాష్ట్రాలు, హిమాలయ రాష్ట్రాలు (ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్), జమ్మూకాశ్మీర్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 90:10 దామాషాలో భరిస్తున్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాలలో ఖర్చు మొత్తం కేంద్రానిదే. ఇతర రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పాండిచ్చేరిలో ఈ దామాషా 60:40గా ఉంది. అనేక రాష్ట్రాలకు కేంద్రం తన వాటాగా ఒక్కో కార్మికునికి కేవలం రూ.600 మాత్రమే ఇస్తుండడం గమనార్హం. 'ధరలు పెరిగిపోతుంటే నెలకు రూ.1,600తో మనుగడ సాగించడం ఎలా సాధ్యం? కిలో పప్పు రూ.150, కిలో ఉల్లిగడ్డలు రూ.80 పలుకుతున్నాయి. విదిల్చే స్వల్ప మొత్తాన్ని కూడా సక్రమంగా ఇవ్వడం లేదు. నాలుగు నుండి ఆరు నెలలు పోయాక ఇస్తున్నారు' అని బీహార్‌లో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పోరాడుతున్న కయారీ దేవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

తప్పని అదనపు చాకిరీ

వంటవారు-సహాయకులు వాస్తవానికి ఎనిమిది లేదా అంతకంటే ఎక్కువ గంటలే పని చేస్తున్నారు. ప్రధానోపాధ్యాయుడు, ఇతర ఉపాధ్యాయులు అదనపు పనులు పురమాయిస్తుంటారు. దీంతో వీరు రోజంతా పాఠశాలలోనే గడపాల్సి వస్తోంది. ఒకవేళ ఆయా పనులు చేసేందుకు నిరాకరిస్తే విధుల నుంచి తొలగిస్తామని బెదిరిస్తారని కార్మికులు వాపోతున్నారు. ఎందుకంటే వారు రెగ్యులర్ ఉద్యోగులు కారు. ఉద్యోగ భద్రత ఉండదు. ప్రస్తుతం దేశంలో పాతిక లక్షల మంది వంటవాళ్లు-సహాయకులు ఉన్నారని అంచనా. కూలి పని చేసే వారు రోజుకు కనీసం రూ.300 సంపాదిస్తున్నారని, తమకు మాత్రం కనీసం వంద రూపాయలు కూడా ఇవ్వడం లేదని వారు వాపోతున్నారు.

సుప్రీంకోర్టు ఆదేశాలతో...

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు వేడివేడిగా ఆహారాన్ని అందించేందుకు 2001లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. దేశంలోని 11 లక్షలకు పైగా పాఠశాలల్లో విద్యాభ్యాసం చేస్తున్న 12 కోట్ల మందికి ఈ పథకం ద్వారా మధ్యాహ్న భోజనాన్ని అందజేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు ఆహారాన్ని అందిస్తున్న పథకాలలో ప్రపంచంలోనే ఇది అతి పెద్ద పథకంగా పేరు తెచ్చుకుంది. అయినప్పటికీ కార్మికులకు మాత్రం కడుపు నిండడం లేదు.

జంతర్‌మంతర్‌లో నిరసన

ఉత్తరప్రదేశ్, బీహార్, ఒడిశా, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ తదితర రాష్ట్రాల నుంచి వందలాది మంది మధ్యాహ్న భోజన పథకం కార్మికులు మంగళవారం జంతర్‌మంతర్ వద్దకు చేరుకొని తమ డిమాండ్లను వినిపించారు.

భారత మధ్యాహ్న భోజన కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో వీరంతా వేతనాలు పెంచాలని, తమను రెగ్యులర్ చేయాలని, సామాజిక భద్రతా ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. పథకాన్ని ప్రయివేటీకరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను నిరసించారు. పార్లమెంట్ సభ్యులు, అధికారుల జీతాలు గణనీయంగా పెరుగుతుంటే తమకు ఎందుకు పెంచడం లేదని నిలదీశారు.

సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కమిటీ ఎన్నిక

కార్యదర్శిగా తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శిగా తుమ్మల వీరారెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా 21వ మహాసభ మిర్యాలగూడలోని బృందావన్ గార్డెన్, పెన్నా అనంతరామశర్మ నగర్‌లో కామ్రేడ్ రాచమల్ల రామచంద్రం, మారోజు చంద్రమౌళి ప్రాంగణంలో రెండ్రోజులు జరిగింది. బుధవారం మహాసభ ముగిసింది. ఈ సందర్భంగా జిల్లా మొత్తం 41 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శి వర్గ సభ్యులుగా ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నారి ఐలయ్య, బండ శ్రీశైలం, డబ్బికార్ మల్లేశం, పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, చిన్నపాక లక్ష్మీనారాయణ, సయ్యద్ హాషం, వి.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

పి.నర్సిరెడ్డి, గంజి మురళీధర్, మల్లం మహేష్, పి.వరలక్ష్మి, చౌగోని సీతారాములు, డి.సత్తయ్య, నన్నూరి వెంకటరమణారెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, పింజర్ల సైదులు, రాచకొండ వెంకన్న, బొజ్జ చిన్న వెంకులు, చలకాని మల్లయ్య, శ్రీనివాసు, పాదూరి శశిధర్‌రెడ్డి, రెమిడాల పరశురాములు, ఎం.రవి నాయక్, ఎం.వినోద్ నాయక్, ఆయూబ్‌ఖాన్, కొండేటి శ్రీను, కంబాలపల్లి ఆనంద్, నాంపల్లి చంద్రమౌళి, పుడుగుండ్ల రాములు, కర్నాటి మల్లేశం, కొండా అనురాధ, ఎండి.సలీం, జిట్ట సరోజ, రాగిరెడ్డి మంగారెడ్డి, కున్‌రెడ్డి నాగిరెడ్డి, చింతపల్లి బయన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, పోతినేని సుదర్శన్, మల్లు లక్ష్మి పాల్గొన్నారు.

నేడు మొబైల్ యాప్‌ను ఆవిష్కరించనున్న సీఎం

- 6 నుంచి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ : మంత్రి పొంగులేటి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అర్హులైన లబ్దిదారుల ఎంపికను పారదర్శకంగా చేసేందుకు వీలుగా మొబైల్ యాప్‌ను రూపొందించామని రాష్ట్ర రెవెన్యూ, పౌరసంబంధాల శాఖ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ యాప్‌ను గురువారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆవిష్కరిస్తారని ఒక ప్రకటనలో తెలిపారు. లబ్దిదారులు ఆర్థిక, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి స్వరూపం, కుటుంబ సభ్యుల వివరాలు, ఇంటి నిర్మాణానికి సంబంధించిన భూమి వివరాలు వంటి అంశాలు యాప్‌లో పొందుపరుస్తామని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వీలుగా ప్రతి గ్రామం, వార్డుల్లో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఇండ్ల పథకం అమలుకు ఉన్న అవరోధాలను అధిగమిస్తూ...అవసరమైన కార్యాచరణను వేగవంతం చేసినట్టు వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నట్టు పేర్కొన్నారు. మహిళల పేరిట ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాల్లో దశల వారీగా సుమారు 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుందని పేర్కొన్నారు.

వికలాంగులు, ఒంటరి మహిళలు, అనాథలు, వితంతువులు, ట్రాన్స్‌జెండర్లు, సఫాయి కర్మాచారులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామని వివరించారు.

భూప్రకంపనలు..

(మొదటి పేజీ తరువాయి)

మండలంలోని కర్ణమామిడి, గొల్లపల్లి, నర్సింగాపూర్, చెన్నూర్, లక్షెట్టిపేట, ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రవీంద్రనగర్, ఉట్నూర్, బేల మండలం సాంగిడి, నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్, ఆసిఫాబాద్ జిల్లాలోని కౌటాల, బెజ్జూరు, చింతలమానేపల్లి, కాగజ్‌నగర్‌లోని భట్టుపల్లి, కాపువాడ ప్రాంతాల్లో 2 నుంచి 3సెకన్ల పాటు భూమి కంపించినట్టు స్థానికులు చెప్పారు.

ఖమ్మం జిల్లాలో పలు ప్రాంతాల్లో భూమి కంపించినప్పుడు పాత ఇండ్లకు పగుళ్లు వచ్చాయి. బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ.. తాను పడుకున్న మంచం ఒక్కసారిగా కుదుపుకు గురైనట్టు చెప్పారు. ఇదే సమయంలో వంట సామాన్లు కింద పడ్డాయని తెలిపారు. ఇంటి గోడలు పగుళ్లు వచ్చాయని చెప్పారు. ముదిగొండ, గోకినేపల్లి, మాదాపురం తదితర గ్రామాల్లో కొన్ని సెకండ్లపాటు భూమి కంపించింది. తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన నారపోగు అక్కమ్మ ఇల్లు భూకంపానికి దెబ్బతిన్నదనీ, పరిహారం ఇప్పించాలని తహసీల్దార్ వనజకు వినతిపత్రం ఇచ్చారు. ఇంటి పెచ్చులు ఊడి మీద పడ్డాయనీ, సామాన్లు కిందపడి నష్టం జరిగిందని వినతి పత్రంలో పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో భూమి కంపించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. చండ్రుగొండ, బూర్గంపాడు, పినపాక, కొత్తగూడెం మండలాల్లో నాలుగు సెకండ్ల పాటు భూమి కంపించింది. సిద్దిపేట పట్టణం, కోటిలింగాల దేవాలయ ప్రాంతం, శ్రీనగర్ కాలనీల్లో, బీజేఆర్ చౌరస్తా ప్రాంతంలో ఉదయం కొన్ని సెకండ్ల పాటు భూకంపం వచ్చినట్టు స్థానికులు తెలిపారు. నంగునూరు, కోహెడ మండలాల్లో భూమి కంపించింది.

హైదరాబాద్‌లోనూ భూకంపం సంభవించింది. హిమాయత్‌నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, అమీర్‌పేట్, మధురానగర్, సరూర్‌నగర్, లాలాపేట్ సూరారం, అబ్దుల్లాపూర్‌మెట్, హయత్‌నగర్, యూసఫ్‌గూడా, బి.యన్.రెడ్డినగర్, ఉప్పల్, మేడ్చల్, ఖైరతాబాద్, బండ్లగూడలో భూమి కంపించింది. ఇండ్లలోని వస్తువులు కింద పడిపోయాయి. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి.

ములుగు జిల్లా ఏజెన్సీలో ఉదయం రెండు సెకండ్లపాటు భూమి స్వల్పంగా కంపించింది. తాడ్వాయి, మేడారం, కాటాపూర్, రంగాపూర్ బీరెల్లి తదితర అన్ని గ్రామపంచాయతీల్లో, సరిహద్దు మండలాల్లో కూడా ప్రకంపనలు వచ్చాయి. ప్రజలు ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. కాగా, జిల్లాలో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.35గా నమోదైనట్టు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. 20 ఏండ్ల తర్వాత తెలంగాణలో ఇది బలమైన భూకంపం అని తెలిపింది. ఏజెన్సీవ్యాప్తంగా ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న ఏపీ సెంటర్ నివేదికను పరిశీలించగా.. భూమి లోపల 40 కిలోమీటర్ల నుంచి ఈ రేడియేషన్ ఉద్భవించినట్టు అధికారులు వెల్లడించారు. మేడారం సమ్మక్క సారలమ్మ, పగడిద్దిరాజు, గోవిందరాజు వనదేవతల దర్శనం అనంతరం జిల్లా కలెక్టర్ మేడారంలోని అమ్మవార్ల పూజారులతో సమావేశమయ్యారు. ఆగస్టు 31న దట్టమైన అటవీ ప్రాంతంలో వేలాది చెట్లు నేలమట్టం కావడానికి, ఈ భూకంపానికి ఎలాంటి సంబంధమూ లేదని స్పష్టం చేశారు. భూమిలో జరిగిన కొన్ని చర్యల వల్ల భూకంపం వస్తుందని చెప్పారు. ఉదయం 7 గంటల 27 నిమిషాల సమయంలో 6 సెకండ్ల నుంచి 8 సెకండ్లపాటు భూకంపం వచ్చిందని తెలిపారు. ఉత్తర తెలంగాణలోని గోదావరి పరివాహక జిల్లాల్లోనూ భూకంపం సంభవించింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు ప్రవహిస్తున్న గోదావరి తీరంలో స్వల్పంగా భూమి కంపించినట్టు సమాచారం. హన్మకొండ జిల్లాలోనూ భూమి కంపించింది.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 నుంచి 5 సెకండ్లపాటు 10 నిమిషాల్లో 3 సార్లు భూమి కంపించింది. తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.3 పాయింట్స్‌గా అధికారుల అంచనా వేశారు. భూమి లోపల 40 కి.మీ నుంచి ఈ రేడియేషన్ ఉద్భవించినట్టు అధికారులు తేల్చారు. చిట్యాలలో 2 సెకన్ల పాటు భూమి కంపించిందని ప్రజలు తెలిపారు. ఒక్కసారిగా బారీ శబ్దాలు రావడంతో జనాలు భయంతో ఇంటి నుంచి బయటికి పరుగులు తీశారు. నకిరేకల్‌లో పది నిమిషాల్లో మూడుసార్లు ప్రకంపనల జరిగాయి. ఇంట్లో ఉన్న వంట సామగ్రి, ఎలక్ట్రానిక్ వస్తువులు చిందరవందరగా పడిపోయాయి. యాదాద్రి జిల్లాలో మోత్కూర్, అర్వపల్లిలో కొన్ని క్షణాల పాటు భూమి కంపించింది.

గతంలోనూ...

ఇలాంటి భూ ప్రకంపనాలు గతంలోనూ వచ్చినట్టు అధికారులు చెబుతున్నారు. 2022 అక్టోబర్ 12న ఆదిలాబాద్, 2021 అక్టోబర్‌లో ఆదిలాబాద్, పెద్దపల్లి, జగిత్యాల జిల్లాల్లో వచ్చాయి. అదే సంవత్సరం జులైలో నాగర్‌కర్నూల్ జిల్లాలోనూ భూప్రకంపనాలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. 1969, 2018లో కొత్తగూడెం, భద్రాచలంలో భూప్రకంపనలు వచ్చాయని వరంగల్ కాకతీయ వర్సిటీ జియాలజీ విభాగాధిపతి ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. భూకంపాలకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు మూడో జోన్ కిందికి వస్తాయన్నారు.

సంక్షోభంలో పెట్టుబడిదారీ వ్యవస్థ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉన్నదనీ, ఫలితంగా కార్మిక వర్గం తీవ్రమైన శ్రమ, ఆర్థిక దోపిడీకి గురవుతున్నదని వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యూఎఫ్‌టీయూ) పూర్వ ప్రధాన కార్యదర్శి, ప్రస్తుత గౌరవాధ్యక్షులు జార్జియోస్ మావ్రికోస్ అన్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐయూటీయూసీ సంయుక్తాధ్వర్యంలో "ప్రపంచ ట్రేడ్ యూనియన్ ఉద్యమ చరిత్ర- ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితులు" అంశంపై బుధవారంనాడిక్కడి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు జరిగింది. దీనిలో ఆయన ప్రధానవక్తగా ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీవర్గం టెక్నాలజీ పేరుతో యువతరాన్ని దోపిడీకి గురిచేస్తున్నదనీ, దీన్ని గుర్తించి వారిని చైతన్యవంతం చేయాల్సిన బాధ్యత కార్మికసంఘాలపైనే ఉన్నదని దిశానిర్దేశం చేశారు. సౌత్ కొరియాలో కార్మికవర్గం ఐక్యంగా పోరాడి గొప్ప విజయాలు సాధించిందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా వలస కార్మికుల సమస్యలు పెరుగుతున్నాయనీ, నిరుద్యోగం పెరగడంతో తక్కువ జీతాలతో సామాజిక భద్రతను వారు కోల్పోతున్నారనీ, వారందర్నీ ఐక్య పరుస్తూ, అండగా నిలవాల్సిన బాధ్యత కార్మికసంఘాలపైనే ఉన్నదని స్పష్టం చేశారు. భూత, భవిష్యత్, వర్తమాన కాలాల్లో పోరాటం లేకుండా ఏదీ సాధించలేమనే విషయాన్ని కార్మికవర్గానికి అర్థమయ్యేలా చెప్పాలని సూచిం చారు. 'నాటో' విస్తరణ పెరుగుతూ సామ్రాజ్య వాదబలం పెరుగుతున్నదని హెచ్చరించారు. కేవలం విశాల ఐక్యవేదికల ఏర్పాటు ద్వారానే దీన్ని తిప్పికొట్టగలమని తేల్చిచెప్పారు. యూరప్, ఫ్రాన్స్, పోర్చుగల్ వంటి దేశాల్లో ఐక్యపోరాటాలు మంచి ఫలితాలను ఇచ్చాయనీ, కార్మికవర్గ పోరాటాల చరిత్రను తెలుసుకోవడం ద్వారా ప్రజల్లో ఆశాభావం పెరిగి, బహుళజాతి సంస్థలను సమర్థవంతంగా ఎదుర్కోగలుగుతామన్నారు. దీనికోసం ప్రపంచ కార్మిక ఐక్యతా పోరాటాల చరిత్రను తెలుసుకోవడం అనివార్యమని స్పష్టంచేశారు. చరిత్రను ఎప్పుడూ రెండు కోణాల్లో చూడాలని విశ్లేషించారు. ఇజ్రాయిల్, పాలస్తీనా దాడికి సంబంధించి 2023 అక్టోబర్ 7న ఇజ్రాయిల్‌పై హమాస్ దాడిచేసినట్టు కనిపిస్తుందనీ, కానీ పాలస్తీనా వైపు నుంచి చరిత్రను అధ్యయనం చేస్తే ఆ దృష్టికోణం వేరుగా ఉంటుందని ఉదహరించారు. సామ్రాజ్యవాదం కేవలం తనకు అనుకూలమైన వాదనను మాత్రమే యువతరానికి, ప్రపంచానికి పరిచయం చేస్తుందని విమర్శించారు. 1945 మే 9న ఫాసిజానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాన్ని, హిట్లర్‌కు వ్యతిరేకంగా జరిగినట్టు సామ్రాజ్యవాదులు వక్రీకరించి ప్రచారం చేశారని చెప్పారు. అందుకే వాస్తవాలను యువతకు చెప్పకుంటే చరిత్ర వారికి మరోరకంగా అర్థమవుతుందన్నారు. అమెరికాకు వ్యతిరేకంగా వియత్నాం వీరోచిత పోరాటం, 1959 క్యూబా పోరాటం, ఆ తర్వాతికాలంలో జరిగిన స్పెయిన్, ఫ్రాన్స్, పోర్చుగల్ పోరాటాలను యువత, కార్మికవర్గాలు సరైన కోణంలో అర్థంచేసుకోవాలని వివరించారు. డబ్ల్యూఎఫ్‌టీయూగా ప్రపంచవ్యాప్తంగా అనేక పోరాటాల్లో భాగస్వాములుగా ఉన్నామన్నారు. పాలకవర్గం ఆర్థిక, సామాజిక భద్రతను దోపిడీ చేస్తూ, యువత ఆలోచనా విధానాన్ని నిర్వీర్యం చేసేలా ప్రయత్నాలు చేస్తుందని హెచ్చరించారు. శ్రమశక్తిని గుర్తించేలా, జీతభత్యాలు, సౌకర్యాలు పెరిగేలా, మానవతా దృక్పథం పెరిగేలా నూతన సాంకేతికత ఉండాలన్నారు. కానీ సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారులు కేవలం లాభాల కోసమే సాంకేతికతను చూస్తుంటారనీ, దీన్నే యువతరానికి అర్థమయ్యేలా చెప్పగలగాలని దిశానిర్దేశం చేశారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిల్లో కార్మికవర్గ పోరాటాలు భిన్నంగా ఉన్నా, సమస్యలు మాత్రం ఒకేతరహాలో ఉంటున్నాయనే వాస్తవాలను గమనించాలన్నారు. దానికోసమే అంతర్జాతీయ సంఘీభావంతో పోరాటాలు చేపట్టాలని చెప్పారు. దానికోసమే ఇంటర్నేషనల్ వర్కింగ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్థాయిలో సదస్సులు నిర్వహిస్తున్నామనీ, కార్మికవర్గ దృక్పథాన్ని ప్రపంచానికి అందించడమే వీటి ఉద్దేశ్యమని స్పష్టంచేశారు.



సదస్సుకు సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుక్క రాములు, మహ్మద్ యూసుఫ్ అధ్యక్షత వహించారు. డబ్ల్యూఎఫ్‌టీయూ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి స్వదేశ్ దేవ్‌రాయ్, ఆఫీస్ బేరర్ అర్కోచాంతియా అనస్థాసాకి, సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐయూటీయూసీ, ఏఐటీఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాలడుగు భాస్కర్, బాలరాజ్, రాజేంద్ర, బీఎస్ రాంబాబు, సీఐటీయూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాన వక్తను వివిధ సంఘాల నాయకులు సత్కరించారు.

దిగొచ్చిన యోగి సర్కార్

జైల్లో పెట్టిన రైతులు విడుదల

- నోయిడాలో రైతుల భారీ ఆందోళన
- నిరంకుశత్వంపై గొంతెత్తిన రైతాంగం
- అవసరమైతే ఢిల్లీకి వెళ్తాం : ఎస్‌కేఎం నేతలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

యూపీలోని రైతు వ్యతిరేక యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌పై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, వృద్ధుల మీద పోలీసుల దౌర్జన్యంపై రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. యోగి సర్కార్ నిరంకుశత్వానికి వ్యతిరేకంగా బుధవారం గ్రేటర్ నోయిడాలోని యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై జీరో పాయింట్ వద్ద భారీ మహాపంచాయత్‌ను నిర్వహించారు. డిమాండ్‌లన్నీ సాధించే వరకు నోయిడా-ఢిల్లీ హైవేలోని దళిత్ ప్రేరణ స్థల్ వద్ద పగలు, రాత్రి ఆందోళన కొనసాగించాలని మహాపంచాయత్ నిర్ణయించింది. శాంతియుతంగా నిరసన తెలిపే వారి ప్రాథమిక హక్కును ఉల్లంఘించి మంగళవారం జైలులో పెట్టిన 160 మంది రైతులందరినీ విడుదల చేయాలని యోగి సర్కారును డిమాండ్ చేసింది. 16 గంటల తర్వాత రైతు నేతలు, రైతులు, మహిళలు విడుదలయ్యారు.

జైలు నుంచి విడుదలైన రైతులకు మహాపంచాయత్ ఘన స్వాగతం పలికింది. రైతు నేతలను భుజాలపైకి ఎక్కించుకుని రైతులు వేదిక వద్దకు తీసుకెళ్లారు. విడుదలైన రైతు నాయకులు డాక్టర్ రూపేష్ వర్మ, సుఖ్‌బీర్ ఖలీఫా, సునీల్ ఫౌజీ తదితరులు మహాపంచాయత్‌లో ప్రసంగించారు. ఏ అధికారినీ నమ్మొద్దనీ, అధికారులు రైతులను మోసం చేశారని విమర్శించారు. ఏడు రోజుల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో చర్చలు జరుపుతామని హామీ ఇచ్చి, రైతులను అరెస్టు చేసి జైలుకు పంపారని విమర్శించారు. రైతులకు అనుకూలంగా 10 శాతం ప్లాట్లు, భూ సేకరణ వల్ల కలిగే అన్ని ప్రయోజనాలు ఇవ్వాలని, అంతకంటే తక్కువ రైతులకు ఆమోదయోగ్యం కాదంటూ హైపవర్ కమిటీ చేసిన సిఫారసులను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే మళ్లీ ఢిల్లీకి వెళ్తామని స్పష్టంచేశారు.

ఏఐకేఎస్ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్ మాట్లాడుతూ.. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులను అరెస్టు చేయడం ప్రభుత్వ అణచివేత విధానమనీ, రైతులను అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం రైతుల మనోధైర్యాన్ని విచ్ఛిన్నం చేయలేదని స్పష్టం చేశారు. అమాయక రైతులను చిత్రహింసలకు గురిచేస్తూ ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రతిష్ఠను పోలీసులు దిగజార్చారని విమర్శించారు. రైతుల పిల్లలు దిక్కులేని వారయ్యారన్నారు. "రైతులు తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు ఇప్పుడు ఢిల్లీతోపాటు లక్నో వెళ్లాల్సి ఉంటుందా? తిండి పెడుతున్న అమాయక రైతులను జైల్లో పెట్టి అణచివేత ధోరణిని ప్రదర్శించారు. దీనిని ఎంతమాత్రమూ సహించేది లేదు" అని అన్నారు.

రైతులను అడ్డుకున్న పోలీసులు

మహాపంచాయత్‌కు రాకుండా చాలా చోట్ల పోలీసులు రైతులను అడ్డుకున్నారు. బిస్రఖ్ ప్రాంత రైతులను దారిలో ఆపారు. ఎన్‌టీపీసీ నుంచి వస్తున్న రైతులను దాద్రిలో నిలిపివేశారు. కొంత మంది రైతులను చక్రసేన్‌పూర్ వద్ద అడ్డుకున్నారు. ఎస్‌కేఎం నేత రాకేశ్ తికాయత్‌ను అలీగఢ్‌లో పోలీసులు అడ్డుకున్నారు.

రైతులతో అధికారుల చర్చలు

బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఏడీఎం అతుల్ కుమార్, యమునా అథారిటీ ఓఎస్‌డీ శైలేంద్ర సింగ్, అదనపు పోలీసు కమిషనర్లు శివహర్మీనా, బబ్లూకుమార్ రైతులతో చర్చలు జరిపేందుకు పంచాయతీ స్థలానికి చేరుకున్నారు. అయితే రైతులు తమ సహచరులను బేషరతుగా జైలు నుంచి విడుదల చేయాలనీ, అప్పుడే చర్చలని స్పష్టం చేశారు. అప్పటి వరకు ఎటువంటి చర్చలుండవని స్పష్టం చేశారు. రైతుల పట్టుదలను చూసి పోలీసు యంత్రాంగం గంట సమయం కావాలని కోరింది. సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో రైతు నేతలు పవన్ ఖతానా, సుఖ్‌బీర్ ఖలీఫా, డాక్టర్ రూపేష్ వర్మ, సునీల్ ఫౌజీ, వికాస్ ప్రధాన్, అమన్ఠాకూర్, బాబీ నగర్, సుభాష్ చౌదరిలను జైలు నుంచి విడుదల చేసి పంచాయతీ స్థలానికి చేరుకున్నారు. పంచాయతీకి చేరుకోగానే రైతుల్లో ఉత్సాహం నిండింది. ఘనస్వాగతం పలికిన కార్యకర్తలు నాయకులను భుజాలపై ఎక్కించుకుని మహాపంచాయత్ స్థలం చుట్టూ ప్రదక్షిణలు చేసి రైతులకు అనుకూలంగా నినాదాలు చేశారు.

నిరంకుశత్వంపై ప్రజాస్వామ్యం విజయం : ఎస్‌కేఎం

యూపీ రైతులను సంయుక్త కిసాన్ మోర్చ (ఎస్‌కేఎం) హృదయపూర్వకంగా అభినందించింది. బీజేపీ నేతృత్వంలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం లో నిరంకుశ పాలనపై ప్రజాస్వామ్యం సాధించిన విజయమని ఎస్‌కేఎం వివరించింది. యూపీ రైతుల సమిష్టి బలం, ధృఢనిశ్చయాన్ని ప్రదర్శిస్తూ నిర్వహించిన మహాపంచాయత్ దేశవ్యాప్తంగా ప్రజలకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నది. మహాపంచా యత్‌కు రాకుండా ఎస్‌కేఎం నాయకుడు రాకేశ్ తికాయత్‌ను అడ్డుకున్నారు. ఆయన ప్రాథమిక హక్కులను తీవ్రంగా ఉల్లంఘించిన యూపీ పోలీసుల చర్యలను ఎస్‌కేఎం తీవ్రంగా ఖండిం చింది. నిరసనలు నిషేధించలేదనీ, రాజ్యాంగం ప్రకారం నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుని ప్రాథ మిక హక్కు అని పేర్కొన్నది. యూపీ పోలీసులు రాకేశ్ తికాయత్‌ను వెంబడించి, నేరస్థుడిగా లేదా తీవ్రవాదిగా నిర్బంధించడం అభ్యంతరకరమనీ, ఇది తప్పుడు పద్ధతి అని ఆందోళన వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య నిరసనను నేరపూరిత చర్యగా పరిగణించడం ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని నాశనం చేస్తుందని పేర్కొన్నది. ఐక్య రైతు ఉద్యమం యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వ నిరంకుశ పోకడలను తగిన బుద్ధి చెబుతుందని హెచ్చరించింది.

సంపాదకీయం

విజయోత్సవాలేనా..?



తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది విజయోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నది. సర్కారీ శాఖలు, విభాగాల వారీగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు శ్రీకారం చుట్టింది. ఉత్సవాలు చేయడం తప్పు కాదు. కానీ, ఏడాది నేపథ్యంలో తమ ప్రభుత్వ విజయాలను చెప్పుకోవడమేగాక, చేయలేనివి అంగీకరించి మున్ముందు ఎలా పరిష్కరిస్తారో కూడా ప్రజలకు చెప్పాలి. అదే జవాబుదారితనం. రూ. 18 వేల కోట్ల రుణమాఫీ, 53 వేల ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సన్నాలకు రూ. 500 బోనస్ తదితర పథకాలు ఆహ్వానించదగ్గవే. అలాగే రెండో ఏడాదిలోకి అడుగిడుతున్న తరుణంలో మరోసారి సమీక్షించుకుని విధాన పున:పరిశీలనతో తప్పొప్పులను సరిచేసుకోవాలి. ఒక వైపు రేవంత్ సర్కారు విజయోత్సవాలు చేస్తూ భారీ బహిరంగ సభల్లో తాము చేపట్టిన పథకాలు, ప్రాజెక్టుల గురించి సీఎం, మంత్రులు ఏకరువు పెడుతున్నారు. దీన్ని ప్రతిపక్షం కాంగ్రెస్‌వి అన్ని వైఫల్యాలేనని తిప్పికొడుతున్నది. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహాజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, యువవికాసం వంటి ఆరు గ్యారంటీల అమలు ఇంకా పూర్తికాలేదని నిలదీస్తున్నది. అంతేగాక కార్మికులు దీర్ఘకాలికంగా పోరాడుతున్న కనీస వేతనాల జీవో ఇవ్వలేదు. ఉద్యోగుల సమస్యలూ ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. యూనివర్సిటీకు చాన్స్‌లర్లను నియమించినా, వాటికి జవసత్వాలనిచ్చే నిధులివ్వలేదు.


> రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరీ దారుణంగా ఉందనేది కాదనలేని నిజం. కేంద్రంలోని పెద్దన్న మాత్రం అదనంగా అణా కూడా విదల్చడం లేదు. వారి కేంద్ర మంత్రులైతే రేవంత్ సర్కారుపై ఒంటికాలుమీద లేస్తున్నారు. కేంద్రం నుంచి తెచ్చేదేమీ లేకపోగా, తాము ప్రశ్నిస్తూనే ఉంటామని చెబుతుండటం విడ్డూరం. అసలు తామేమీ తెచ్చారో ప్రజలకు చెప్పాలి. దీనిపై కాంగ్రెస్ సర్కారు ఏంచేస్తున్నది ? అవసరమైతే కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన పథకాలేంటి? ఇచ్చిన నిధుల మాటేంటి? తదితర అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలి.

వంద రోజుల సంగతి పక్కనబెడితే 365 రోజులు కావస్తున్నా, మేనిఫెస్టో పథకాలేవీ సంపూర్ణంగా ప్రజలకు చేరలేదనేది వాస్తవం. ప్రజల్లో వ్యతిరేకత పాదుకుంటున్నది. రైతులు అసంతృప్తిగానే ఉన్నారు. రుణమాఫీ, రైతుభరోసా తదితర పథకాలు పూర్తిస్థాయిలో అన్నదాతలకు అందనేలేదు. వరంగల్ రైతు డిక్లరేషన్ సంగతే మరిచారు. పథకాలకు పేర్లు మార్చడం సాధారణమే అయినా, ఇచ్చిన మాటకు కాంగ్రెస్ సర్కారు కట్టుబడిలేదంటూ వామపక్షాలతోపాటు ప్రతిపక్షమూ ప్రశ్నిస్తున్నది. ప్రజాసంఘాలూ గొంతెత్తున్నాయి. కాగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరీ దారుణంగా ఉందనేది కాదనలేని నిజం. కేంద్రంలోని పెద్దన్న మాత్రం అదనంగా అణా కూడా విదల్చడం లేదు. వారి కేంద్ర మంత్రులైతే రేవంత్ సర్కారుపై ఒంటికాలుమీద లేస్తున్నారు. కేంద్రం నుంచి తెచ్చేదేమీ లేకపోగా, తాము ప్రశ్నిస్తూనే ఉంటామని చెబుతుండటం విడ్డూరం. అసలు తామేమీ తెచ్చారో ప్రజలకు చెప్పాలి. దీనిపై కాంగ్రెస్ సర్కారు ఏంచేస్తున్నది ? అవసరమైతే కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చిన పథకాలేంటి? ఇచ్చిన నిధుల మాటేంటి? తదితర అంశాలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలి.

విద్యావ్యవస్థలో మార్పుల కోసం ప్రత్యేకంగా కమిషన్ నియమించడం అభినందించదగ్గ పరిణామం. అదే సందర్భంలో గురుకుల, ఇతర పాఠశాలల్లో చిన్నారులకు పెట్టే భోజనం విషతుల్యం కావడం క్షమించరానిది. కొందరు విద్యార్థులు చనిపోగా, వందలాది మంది ఆసుపత్రుల పాలుకావడం దారుణం. ఎద్దును కొని పగ్గానికి భయపడ్డట్టు భారీ ప్రాజెక్టులు నిర్మించి, కాలువలను తవ్వడం విస్మరించడంతో వాటి లక్ష్యాలు నెరవేరడం లేదు. ఆర్థిక క్రమశిక్షణతో సామాన్యులకు ఏవైతే అవసరమో వాటిని గుర్తించాలి. ఆదిశగా రెండో సంవత్సరం ప్రణాళిక ఉండాలి. కేసీఆర్ చేసిన అప్పులకు ఏడాదిగా రూ.60 వేల కోట్లు వడ్డీ కట్టామని చెబుతున్న సర్కారు, ఆర్థిక క్రమశిక్షణను పాటించాల్సిన అవసరముంది.

జాతిపిత మహాత్మాగాంధీకి ప్రత్యేకంగా విగ్రహం కావాలా! ఆయన్ను భరతజాతి గుండెల్లో పెట్టుకుని గూడుకట్టిన సంగతి తెలియనిదా !? ఇకపోతే అభివృద్ధి, సంక్షేమ పథకాల సంగతి కాసేపు పక్కనబెడితే, అసలైన ఏడో గ్యారంటీ అయిన 'స్వేచ్ఛ' ప్రశ్నార్థకమవుతున్నది. గులాబీ బాస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదా! అనే అనుమానాలు రేకెత్తేలా రాష్ట్ర సర్కారు చర్యలు ఉంటున్నాయి. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కిన కేసీఆర్ సర్కారు వైఖరే ఇక్కడా కనిపిస్తున్నదనే అభిప్రాయాలు, ఆగ్రహాలు వ్యక్తమవు తున్నాయి. ధర్నాచౌక్‌ను మూసేసిన గులాబీ బాస్‌కు గత ఎన్నికల్లో ప్రజలు చేదు అనుభవాన్ని మిగిల్చిన చరిత్రా కండ్లముందే అద్దంలా కనిపి స్తున్నది. ఇప్పటికే బీజేపీ నేతృత్వంలోని కేంద్రం ఐపీసీ, సీఆర్‌పీసీ, ఐఈసీ చట్టాలను మార్చి న్యాయస్థానాల పరిధి నుంచి న్యాయాన్ని రాజ్యం చేతిలో తీసుకుంది.లగచర్ల ఆందోళనతో తెలంగాణ సర్కారు ఫార్మాసిటీ భూసేకరణ నోటిఫికేషన్‌తో పాటు ఇథనాల్ పరిశ్రమనూ ఉపసంహరించుకోవాల్సి వచ్చిందనే సంగతిని పెడచెవినపెడుతున్నది. నిరసనకు అవకాశమివ్వకపోతే బీఆర్ఎస్ అనుభవమే రుచిచూడాల్సి రావచ్చు. తస్మాత్ జాగ్రత్త.

సోషలిజం - సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



ప్రభాత్ పట్నాయక్

రాజ్యాంగ పీఠిక నుండి 'సోషలిజం' అన్న పదాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ మీద నవంబరు 22న జరిగిన విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి రెండు వ్యాఖ్యలు చేశారు. అవి ప్రాధాన్యత కలిగినవి. మొదటిది: రాజ్యాంగ పీఠికలో 'సోషలిజం' అన్న పదాన్ని ఒక సైద్ధాంతిక పరమైన ప్రాతిపదిక నుండి ఉపయోగించలేదని, అది ఒక సంక్షేమ రాజ్యాన్ని సూచించేదిగా, పౌరులందరికీ సమాన అవ కాశాలను గ్యారంటీ చేసే అర్థంలో ఉపయోగించారని అన్నారు. రెండవది: ఈ అర్థంలో సోషలిజం అనేది రాజ్యాంగ మౌలిక పునాదిలో అంతర్భాగంగా ఉంటుందని, ఏదో అదనంగా తోడు చేసిన పదంగా దానిని పరిగణించకూడదని, భారతీయ గణతంత్ర సమాజం ఏవిధంగా ఉండాలో దాని సారాంశంతో సోషలిజం అన్న పదం పెనవేసుకుని వుందని ఆయన అన్నారు.

సోషలిజం అన్న పదానికి ఒక వ్యవస్థీకృత అర్థాన్ని ఇవ్వడానికి ప్రధాన న్యాయమూర్తి సంసిద్ధులు కాలేదు. ప్రపంచం మొత్తం మీద 'సోషలిజం' అన్న పదాన్ని ఉత్పత్తి సాధనాలను, - కనీసం కీలకమైన ఉత్పత్తి సాధనాలను సమాజ ఉమ్మడి ఆస్తిగా ఉంచడం అన్న అర్థంలో వాడతారు. కాని ప్రధాన న్యాయమూర్తి ఆ అర్థంలో కాకుండా, ఫలితం ప్రాతిపదికగా సోషలిజాన్ని నిర్వచించారు. ప్రయివేటు సంస్థలు మనుగడలో ఉండడం (అంటే ఉత్పత్తి సాధనాలు ప్రయివేటు ఆస్తిగా ఉండడం) అనేది సోషలిజానికి ఏవిధంగానూ ఆటంకం కాబోదని, ఎవరి ఆస్తి అన్నదానితో నిమిత్తం లేకుండా పౌరులందరికీ సమాన అవకాశాలను గ్యారంటీ చేయగలిగే సంక్షేమ రాజ్యస్థాపనే ముఖ్యం అన్నది దాని భావం.


ఉత్పత్తి సాధనాల యాజమాన్యం ఎవరిది అన్న దాన్నిబట్టి సోషలిజాన్ని ఒక వ్యవస్థీకృత ప్రాతిపదికన నిర్వ చించడం సర్వత్రా ఉంది. అందరికీ సమాన అవకాశాలను గ్యారంటీ చేయాలంటే ముందు ఉత్పత్తి సాధనాలు సమా జపరం అవడం అవశ్యంగా జరగాలన్న అవగాహనతోటే ఆ విధంగా జరుగుతోంది. అయితే ప్రధాన న్యాయమూర్తి ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేయకుండానే అందరికీ సమాన అవకాశాలను గ్యారంటీ చేయవచ్చునని సూచి స్తున్నారు. వాస్తవానికి సోషలిజం అన్నది కేవలం ఒక సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడం అన్న లక్ష్యంతో మాత్రమే పరి మితం కాదు. దాని లక్ష్యం అంతకన్నా చాలా విస్తృతంగా ఉంటుంది. సమాజంలోని తక్కిన మానవులతో సంబం ధాలన్నీ తెగిపోయి ఒంటరిగా మిగిలిపోయే వ్యక్తులతో నిండిన, ముక్క చెక్కలైన పరిస్థితిని పెట్టుబడిదారీ వ్యవస్థ కల్పిస్తుంది. ఆ పరిస్థితిని అధిగమించి ఒక నూతన సమాజాన్ని నిర్మించడం సోషలిజం లక్ష్యం. అటువంటి నూతన సమాజం అందరికీ సమాన అవకాశాలను గ్యారంటీ చేయగలిగి వుండడం కూడా అవశ్యంగా జరగాలి.

> వాస్తవానికి సోషలిజం అన్నది కేవలం ఒక సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడం అన్న లక్ష్యంతో మాత్రమే పరి మితం కాదు. దాని లక్ష్యం అంతకన్నా చాలా విస్తృతంగా ఉంటుంది. సమాజంలోని తక్కిన మానవులతో సంబం ధాలన్నీ తెగిపోయి ఒంటరిగా మిగిలిపోయే వ్యక్తులతో నిండిన, ముక్క చెక్కలైన పరిస్థితిని పెట్టుబడిదారీ వ్యవస్థ కల్పిస్తుంది. ఆ పరిస్థితిని అధిగమించి ఒక నూతన సమాజాన్ని నిర్మించడం సోషలిజం లక్ష్యం. అటువంటి నూతన సమాజం అందరికీ సమాన అవకాశాలను గ్యారంటీ చేయగలిగి వుండడం కూడా అవశ్యంగా జరగాలి.

ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేయకుండా అటువంటి సంక్షేమ రాజ్యాన్ని నిర్మించడం సాధ్యమేనా అన్నది ఇక్కడ ప్రశ్న.

అది సాధ్యం కాదు అని మనం విశ్వసిస్తున్నాం. కాని, ఉత్పత్తి సాధనాలు ప్రయివేటు ఆస్తిగా ఉండడానికి, సమాన అవకాశాలను గ్యారంటీ చేయగలగడానికి మధ్య ఉన్న వైరుధ్యాన్ని ఇప్పుడు చర్చనీయాంశంగా చేయబోవడం లేదు. ప్రధాన న్యాయమూర్తి ప్రకటించినట్టుగా రాజ్యం పౌరులందరికీ సమాన అవకాశాలను గ్యారంటీ చేయగల గాలన్న అంశానికే సుప్రీంకోర్టు కట్టుబడి ఆ ప్రకారం నడుచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. సమాన అవకాశాలు అందరికీ ఉండే సమాజం ఏవిధంగా ఉండాలో పరిశీలించాలని కోరుతున్నాం.

ప్రస్తుతం భారత సమాజంలో ఒకపక్క సంపద కేంద్రీకరణ, మరొక పక్క నిరుద్యోగం, పౌష్టికాహారాన్ని సైతం పొందలేకపోతున్నంతగా పేదరికం పెరుగుతున్న పరిస్థితి ఉంది. అందుచేత మన సమాజం అందరికీ సమాన అవకాశాలను కల్పించే దిశగా నడుస్తోందని ఎవరూ వాదించలేరు. మరి ఆదిశగా నడుస్తోందని నిర్ధారించడానికి పరిగణనలోకి తీసుకోవలసిన సూచికలేమిటి?



నిరుద్యోగం లేదా మార్క్స్ చెప్పినట్టు శ్రామికుల రిజర్వు సైన్యం ఉన్నప్పుడు సమాజంలో సమాన అవకాశాలు ఉండ వన్నది స్పష్టం. ఒకవేళ నిరుద్యో గులకు భృతి కల్పించినా, ఆ నిరుద్యోగుల ఆదాయాలకు, కార్మికుల ఆదాయాలకు మధ్య తేడా ఎక్కువగానే ఉంటుంది. ఆ నిరుద్యోగుల సంతానం సైతం ఏమీ పొందలేని స్థితిలో ఉంటారు. వారికి, కార్మికుల సంతానానికి మధ్య సమాన అవకాశాలు గ్యారంటీ చేయడం అసాధ్యం.

నిరుద్యోగం వల్ల ఏర్పడే ఆర్థిక అసమానతే కాకుండా నిరుద్యోగిగా ఉండడం అనేదే సమాజంలో ఒక శాపంగా పరిగణించబడే స్థితిలో, ఆత్మ గౌరవాన్నే కోల్పోయిన ఆ నిరుద్యోగుల సంతానం చిన్నతనం నుండే గాయపడ్డ మనస్సులతో జీవితాన్ని ప్రారంభిస్తారు. అటువంటి పరిస్థితిని నివారించాలంటే, సమాన అవకాశాలను కల్పించాలంటే ముందు నిరుద్యోగాన్ని లేకుండా చేయాలి.

ఆర్థిక లేమిని తొలగించాలంటే అందుకు ఒక మార్గం నిరుద్యోగ భృతిని కూడా కార్మికులు పొందే వేతనంతో సమానంగా చెల్లించడం. కాని ప్రయివేటు సంస్థలు ఉండే వ్యవస్థలో ఇది అసాధ్యం. ప్రయివేటు రంగం గణనీయంగా కొనసాగే సమాజంలో- అది కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థే కానక్కరలేదు- నిరుద్యోగం ఉండడం అనేది కార్మికులను అదుపులో ఉంచే సాధనంగా ఉంటుంది. అందుచేత అటువంటి ఆర్థిక వ్యవస్థల్లో నిరుద్యోగులకు ఇచ్చే భృతి కార్మికులకిచ్చే వేతనాలతో సమానంగా ఉండడం ఆమోదయోగ్యం కాజాలదు. సమానంగా ఉంటే అప్పుడు నిరు ద్యోగం కార్మికులను అదుపులో ఉంచే సాధనంగా ఉండలేదు. పూర్తి స్థాయి ఉపాధి కల్పన జరిగిన సమాజంలో ఒక కార్మికుడిని పనినుండి తొలగించడం అనేది ఒక శిక్షగా ఉండలేదు. ప్రయివేటు సంస్థలు కొనసాడానికి, సమాన అవ కాశాలు గ్యారంటీ చేయాలన్న లక్ష్యానికి మధ్య ఉన్న మొట్టమొదటి వైరుధ్యం నిరుద్యోగం విషయంలోనే. ఈ విష యాన్ని ప్రధాన న్యాయమూర్తి అంగీకరించక పోయినప్పటికీ, సమాన అవకాశాలను గ్యారంటీ చేయడానికి నిరుద్యోగం ఆటంకం అని గుర్తించక తప్పదు.

సమాన అవకాశాలను గ్యారంటీ చేయాలంటే పరిగణించాల్సిన రెండో అంశం ఆస్తి వారసత్వాన్ని పూర్తిగా గాని దాదాపుగా కాని లేకుండా చేయడం. వారసత్వ హక్కు కొనసాగుతున్నప్పుడు ఒక శతకోటీశ్వరుడి కుమారుడు, ఒక కార్మికుడి కుమారుడు సమాన అవకాశాలను కలిగివున్నట్టు చెప్పలేం కదా. ఆ శతకోటీశ్వరుడి కుమారుడికి అప్పుడు ఆ కోట్లాది సంపద సంక్రమిస్తుంది. వాస్తవానికి బూర్జువా ఆర్థిక శాస్త్రం కూడా వారసత్వ హక్కును సమర్థిం చలేదు. పెట్టుబడిదారులకు తక్కినవారికన్నా అదనంగా కొన్ని ప్రత్యేక సామర్థ్యాలు ఉన్నందువల్లే వారికి లాభాలు సమకూరుతాయన్న ప్రాతిపదికన అది పెట్టుబడిదారీ వ్యవస్థను సమర్థిస్తుంది. దానివల్ల పోగుబడే సంపద మీద హక్కు అటువంటి ప్రత్యేక సామర్థ్యంతో నిమిత్తం లేకుండా వారసత్వంగా ఆ పెట్టుబడిదారుడి సంతానానికి సంక్రమిం చడాన్ని ఏవిధంగా సమర్థించగలుగుతుంది? అందువల్లే చాలా పెట్టుబడిదారీ దేశాల్లో వారసత్వ పన్ను రేటు చాలా ఎక్కువగా ఉంటుంది. జపాన్‌లో అత్యధికంగా 55 శాతం ఉంటే, తక్కిన దేశాల్లో 40 శాతం దాకా ఉంది. కాని ఆశ్చర్య కరంగా భారతదేశంలో వారసత్వ పన్నే లేదు. మరి సమాన అవకాశాల కల్పనకు ఆస్కారం ఎక్కడుంటుంది?

ఇక సమాన అవకాశాలు కల్పించడానికి తేల్చాల్సిన మూడవ అంశం సంపద అసమానతలను కనీస స్థాయికి తీసుకురావడం. సంపద అంటే అధికారం. అందులో రాజకీయ అధికారమూ ఉంటుంది, సామాజిక అధికా రమూ ఉంటుంది. ఈ అధికారం సమానంగా పంపిణీ అయినప్పుడే సమాజంలో అందరికీ సమాన అవకాశాలను కల్పించినట్లవు తుంది. సంపన్నుల సంతానం తమ తల్లితండ్రుల జీవిత కాలంలో సమాజంలో తక్కిన వారి సంతానం కన్నా పైచేయి కలిగి వుండే పరిస్థితులుంటే సమాన అవకాశాల కల్పన అసాధ్యం అవుతుంది. అందుచేత తల్లిదండ్రుల అనం తరం వారసత్వంగా సంపద మీద హక్కు పొందే వీలును లేకుండా చేస్తే సరిపోదు, ఆ తల్లితండ్రుల జీవిత కాలంలో కూడా వారి వద్దనున్న సంపద కారణంగా ఇతరుల కన్నా పైచేయి కలిగివుండే స్థితిని కూడా మార్చాలి. అంటే సంపదలో అసమానతలను తొలగించాలి. సంపదలో అసమానతలను తొలగించడంతోబాటే ఆదాయాల్లో అసమాన తలను కూడా కనిష్ట స్థాయికి తేవాలి. అప్పుడు మాత్రమే సమాన అవకాశాలను అందరికీ గ్యారంటీ చేయడం సాధ్యం.

ఇక నాల్గవది: ఆర్థిక అసమానతల కారణంగా విద్య, నైపుణ్యం పొందే విషయంలో అందరికీ ఒకే విధమైన అవకాశాలు లేకుండా పోయే పరిస్థితి ఉండకూడదు. అంటే అందరికీ విద్య, నైపుణ్యం పొందేందుకు సమాన అవకా శాలను కల్పించాలి. ఇది ప్రభుత్వ విద్యా వ్యవస్థను పెంపొందించి అందరికీ నాణ్యత కలిగిన విద్యను ఉచితంగా కాని, నామక: ఖర్చుతో గాని అందుబాటులో ఉంచాలి. ఇప్పుడు నయా ఉదారవాద వ్యవస్థలో విద్య దాదాపు ప్రయివేటీ కరించబడింది. దీని వలన సమాన అవకాశాలు అన్న లక్ష్యమే అర్థం లేనిది గా మారిపోయింది. అత్యధికులు విద్యా ర్థులు నాణ్యత కలిగిన చదువుకు అంతకంతకూ దూరం అయిపోతున్నారు. ఒకపక్క ప్రభుత్వ విద్యా వ్యవస్థ కొనసాగు తున్నా, ఖరీదైన ప్రయివేటు విద్యావ్యవస్థ ఇంకోపక్కన ఉన్నందున, అది ఒక బూటకపు ప్రతిష్ఠను సంతరించుకు న్నందున, ఆ ప్రయివేటు విద్యాసంస్థల నుండే అధికంగా ఉపాధికల్పన అవకాశాలు లభిస్తున్నందున సమాన అవకాశాల కల్పన అనేది అసాధ్యం అయిపోతున్నది. దీనిని నివారించాలంటే ఆ ప్రయివేటు సంస్థలు కూడా ప్రభుత్వ సంస్థలతో సమానంగా ఫీజులు వసూలు చేయాల్సిందేనన్న నిబంధనలు పెట్టాలి. దానర్థం అవి దాతృత్వ సంస్థలుగా మాత్రమే పని చేయాలి.

> ఆర్థిక లేమిని తొలగించాలంటే అందుకు ఒక మార్గం నిరుద్యోగ భృతిని కూడా కార్మికులు పొందే వేతనంతో సమానంగా చెల్లించడం. కాని ప్రయివేటు సంస్థలు ఉండే వ్యవస్థలో ఇది అసాధ్యం. ప్రయివేటు రంగం గణనీయంగా కొనసాగే సమాజంలో- అది కేవలం పెట్టుబడిదారీ వ్యవస్థే కానక్కరలేదు- నిరుద్యోగం ఉండడం అనేది కార్మికులను అదుపులో ఉంచే సాధనంగా ఉంటుంది. అందుచేత అటువంటి ఆర్థిక వ్యవస్థల్లో నిరుద్యోగులకు ఇచ్చే భృతి కార్మికులకిచ్చే వేతనాలతో సమానంగా ఉండడం ఆమోదయోగ్యం కాజాలదు. సమానంగా ఉంటే అప్పుడు నిరు ద్యోగం కార్మికులను అదుపులో ఉంచే సాధనంగా ఉండలేదు. పూర్తి స్థాయి ఉపాధి కల్పన జరిగిన సమాజంలో ఒక కార్మికుడిని పనినుండి తొలగించడం అనేది ఒక శిక్షగా ఉండలేదు. ప్రయివేటు సంస్థలు కొనసాడానికి, సమాన అవ కాశాలు గ్యారంటీ చేయాలన్న లక్ష్యానికి మధ్య ఉన్న మొట్టమొదటి వైరుధ్యం నిరుద్యోగం విషయంలోనే.

మరి అయిదవది: ఇది వైద్య, ఆరోగ్య కల్పనకు సంబంధించినది. ఇక్కడ కూడా విద్యకు వర్తించిన సూత్రాలే వర్తించాలి. సార్వత్రిక, నాణ్యతతో కూడిన ఆరోగ్య సంరక్షణ కల్పించినప్పుడే సమాన అవకాశాల కల్పన సాధ్యం. ఇది జరగాలంటే జాతీయ వైద్య సంరక్షణ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడవాలి. అక్కడ ఉచితంగా కాని, నామమాత్రపు రుసుముతో ఆని అందరికీ వైద్యం అందాలి.

పౌరులందరికీ సమాన అవకాశాలు గ్యారంటీ కావాలంటే పైన సూచించినవి కొన్ని కనీస అవసరాలు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత కాలంలో సంక్షేమ రాజ్య వ్యవస్థను సోషల్ డెమాక్రసీ చేపట్టి కీన్స్ సిద్ధాంతానికి అనుగుణంగా నిరుద్యోగాన్ని కనీస స్థాయిలో ఉంచింది (1960 దశకంలో బ్రిటన్‌లో నిరుద్యోగం రెండు శాతం మాత్రమే ఉండేది). అయినప్పటికీ ఆ వ్యవస్థ పౌరులందరికీ నిజమైన అర్థంలో సమాన అవకాశాలను గ్యారంటీ చేయ లేకపోయింది. అంతేకాక ఆ విధానాన్ని దీర్ఘకాలంపాటు కొనసాగించలేకపోయింది (1960, 1970 దశకాల్లో తలెత్తిన ద్రవ్యోల్బణ సంక్షోభాన్ని అది తట్టుకోలేకపోయింది. దాంతో అది కుప్పకూలింది). వర్గాలుగా చీలివున్న సమాజంలో అందరికీ సమాన అవకాశాలను గ్యారంటీ చేయడం అసాధ్యం అని ఆ సంక్షేమ రాజ్య అనుభవం నేర్పుతున్నది.

వలస విధానం అంతమైన తర్వాత పెట్టుబడిదారీ దేశాలకు ముడి సరుకుల మీద పెత్తనం లేకుండా పోయింది. దాని వలన ఆ దేశాలలో వర్గ వైరుధ్యాలు తీవ్రమయ్యాయి. దాని పర్యవసానంగా తీవ్ర స్థాయిలో ద్రవ్యోల్బ ణం పెరిగింది. అటువంటి వర్గ వైరుధ్యాలు లేని సమాజంలో మాత్రమే, అంటే ఉత్పత్తి సాధనాలు ప్రయివేటు ఆస్తిగా కాకుండా సమాజపు ఉమ్మడి ఆస్తిగా ఉన్నప్పుడు మాత్రమే నిజమైన అర్థంలో అందరికీ సమాన అవకాశాలు కల్పించడం సాధ్యం. అయితే ఇప్పుడు ఈ విషయం మీద చర్చ లేవనెత్తడం కన్నా అందరికీ సమాన అవకాశాలను కల్పించే సంక్షేమ వ్యవస్థ ఉండాలన్న సుప్రీం కోర్టు వైఖరికే అది కట్టుబడి వుండాలని కోరుకుందాం. ఆ దిశగా ముందుకు పడే అడుగులు సోషలిజం దాకా వెళ్ళకపోయినప్పటికీ, ఏ మేరకు పడినా అది సోషలిస్టులందరూ స్వాగతించాల్సిందే.

(స్వేచ్ఛానుసరణ)

గంగిగోవులు గాండ్రిస్తున్నాయి
అన్నం ముద్దలు నిప్పురవ్వలై
ఎగసిపడుతున్నాయి
మట్టి చేతులు గట్టి పిడికిళ్లు
బిగిస్తున్నాయి
దేశపు తలరాత రాసే
అన్నదాత కొంపాగోడూ వదలి
అన్నం నీళ్లు మాని
ఆక్రోశంతో అందరికీ
పిలుపిస్తున్నాడు
వ్యవసాయ చట్టాల చిట్టా
పట్టుకొని
ఇంద్రప్రస్థానికి

మట్టి పిడికిళ్లు



తరలివస్తున్నాడు
పరిహారం, ప్రయోజనాలిచ్చే
ఐదు ప్రధాన డిమాండ్లు
కోరుతూ
అణగారిన ఆశల్ని తట్టి
లేపుతున్నాడు
భవిష్యత్ భారతాన్ని
అంధకారంలోకి నెట్టొద్దంటూ
గద్దెనెక్కిన పెద్దల్ని
హెచ్చరిస్తున్నాడు
కాకుల్ని కొట్టి గద్దలకు పెట్టే
దిక్కుమాలిన పాత చట్టాలకు
పాతరేసి
కష్టానికి చట్టబద్ధత కల్పింపజేసి
నవభారతాన్ని
లిఖించేందుకు
కలిసికట్టుగా నడుం
కడుతున్నాడు
పాలకుల్లో చలనం
ప్రజల్లో చైతన్యం
తెచ్చేందుకు సరిహద్దుల
అవలనుంచి
ఢిల్లీవైపు దూసుకొస్తున్నాడు

- భీమవరపు పురుషోత్తమ్,
9949800253

'ప్రజాప్రభుత్వం'లో ఉద్యోగ, ఉపాధి ఉందా?



ఆనగంటి వెంకటేష్
9705030888

ప్రత్యేక తెలంగాణ సాధనకు జరిగిన ఉద్యమంలో నీళ్ల, నిధులు,నియమకాలే ప్రధాన డిమాండ్లు, ఇందులో నీళ్ల, నిధుల గురించి పక్కనపెడితే గత బీఆర్ఎస్ సర్కార్ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడం పట్ల నిర్లక్ష్యం వహించింది. ఉద్యోగాలివ్వకుండా, ఇచ్చిన నోటిఫికేషన్లు కూడా పేపర్‌లీకులు, పరీక్షల వాయిదాలు, కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండటంతో నిరుద్యోగుల్లో తీవ్ర ఆందో ళన తలెత్తింది. దీంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం లేదని, బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా నిరుద్యోగుల తరపున అప్పటి పీసీసీ అధ్యక్షునిగా రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్కలు పాదయాత్రలు చేశారు. వారి అధినాయకుడు రాహుల్‌గాంధీ సైతం హైదరాబాద్‌లో నిరుద్యోగులతో ములాఖత్ అయ్యారు.ఉద్యోగాల కల్పనకై యూత్ డిక్లరేషన్‌ను ప్రవేశపెట్టి ఉద్యోగాలిస్తామని చెప్పడంతో తెలంగాణలోని యాభై లక్షల మంది నిరుద్యోగుల ఓట్లతో రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మరి ఈ ఏడాది కాలంలో నిరుద్యోగుల ఆశలు ఫలించాయా? మేనిఫెస్టోలో పెట్టిన హామీలు అమలయ్యాయా? పాదయాత్రలో చేసిన వాగ్దానాలు నెరవేరాయా?పరిశీలించాల్సిన సమయమిది.

కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు యువతకు అనేక హామీలిచ్చింది.బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగాలను కూడా అమ్ముకుంటోందని, పదేండ్లుగా ఎలాంటి ఉద్యోగాలను భర్తీచేయలేదని, తాము అధికారంలోకి వస్తే మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పింది. గత ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని సొంత సంస్థగా మార్చుకుందని, తాము దేశంలో యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని తీర్చిదిద్దుతామని తెలిపింది. అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంగా చూస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వక పోగా గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ల ద్వారా 53,310 ఉద్యోగాలను మాత్రం భర్తీ చేసింది. అయితే మిగతా లక్షా యాభై వేల ఉద్యోగాలు సంగతి ప్రస్తావించింది లేదు. అంతే కాకుండా విద్యా, ఉపాధి అవకాశాలకు యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పింది. ప్రభుత్వ రాయితీలు పొందుతున్న ప్రయివేటు కంపెనీల్లోనూ తెలంగాణ యువతకు 75శాతం రిజర్వేషన్లు కల్పించి ఉద్యోగాలిస్తామని పేర్కొంది. సెంట్రలైజ్డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ద్వారా ఏడు జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్‌లను నెలకొల్పి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీనిచ్చింది. వీటిల్లో ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదు. ఇవే కాదు, అన్ని స్థాయిల్లో ఉద్యో గాలు పొందలేని యువతకు ఆర్థిక సహకారానికి రూ.వెయ్యి కోట్లతో రూరల్ యూత్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుచేసి స్వయం ఉపాధిని ప్రోత్సహిస్తామని చెప్పింది. కానీ ఏడాది గడిచినా ఆ ఊసే ఎత్తడం లేదు.



అమలుకాని జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి

తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వనరులకు కొదవేమిలేదు. వాటిని ఉపయోగించుకుని పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. సింగరేణి, కెటిపిఎస్, గ్రానైట్, ఫ్రూట్స్, లెదర్, పాడి, బయ్యారం ఉక్కు లాంటి స్థానిక పరిశ్రమలను జిల్లా స్థాయిల్లో ఏర్పాటు చేయవచ్చు. కానీ, కాంగ్రెస్ సర్కార్ ఆపని చేయడం లేదు. గత సర్కార్‌లాగే నిరుద్యోగులకు సంబంధించిన కొన్ని అంశాల్లో మొండిగా వ్యవహరిస్తున్నది.అసలు బిస్వాల్ కమిటీ చెప్పిన ఖాళీ పోస్టుల భర్తీపైన ఫోకస్ చేయకుండా దేశంలో ఒకే ఏడాదిలో 53వేల ఉద్యోగాలిచ్చిన ఘనత తమదేనని ప్రచారం చేసుకుంటోంది. ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో ఎన్ని పోస్టులు ఖాళీగా ఉన్నాయో, ఏ నెలలో ఎన్ని ఉద్యోగ నియామకాలు చేపడతామో జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తామని నమ్మబలికింది. కానీ అధికారంలోకి వచ్చిన ఆరునెలల తర్వాత ఇదే జాబ్ క్యాలెండర్ అంటూ ప్రణాళిక లేకుండా, తూతూ మంత్రంగా ఉద్యోగాల భర్తీకి చర్యలంటూ ఓ క్యాలెండర్‌ను ప్రకటించింది. ఇందులో ఎన్ని ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయో, ఎంత కాలా నికి ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారో కనీస ప్రస్తావన లేదు. ప్రకటించిన వాటికి కూడా ఇప్పటివరకు షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తోంది. దీంతో జాబ్ క్యాలెండర్ ప్రక్రియనే ఓ ప్రశ్నార్థకంగా మారింది. అంతేకాదు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేంతవరకు నిరుద్యోగ భృతి రూ.4వేలు ఇస్తామని ప్రకటించింది. కానీ బడ్జెట్‌లో దీనికి సంబంధించి నిధులు కేటాయించలేదు. అంటే ఇది అమలుకు నోచుకునే పరిస్థితి లేనట్టే కనిపిస్తోంది.

వివాదాలు, నిర్బంధాలు, ప్రచార ఆర్భాటాలు

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగాల కల్పనే తమ ప్రధాన ఎజెండాగా తీసుకున్న కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉపాధి అవకాశాలను,ఉద్యోగాల కల్పనను గొప్ప ప్రచార అస్త్రంగా మార్చుకుంది. గత ప్రభుత్వం ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దుచేసి అద నంగా పోస్టులను కలిపి నూతన నోటిఫికేషన్ వేసింది. ఈ డీఎస్సీ ప్రకటనపై రాష్ట్రంలో నిరుద్యోగత యువత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. ప్రభుత్వం చెప్పే మెగా డీఎస్సీ అంటే 11వేల పోస్టులు కాదని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల పోస్టులను భర్తీ చేస్తూ నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగ యువత కోరింది. అంతేకాదు, డీఎస్సీ పరీక్షలు ఉన్న సందర్భంలోనే గ్రూప్1, ఇతర పోటీపరీక్షలు వస్తున్నాయని, డీఎస్సీని కొంతకాలం వాయిదా వేయాలని, ప్రిపరేషన్‌కు తగిన సమయమివ్వాలని విన్నవించింది. హైదరాబాద్ అశోక్‌నగర్ చౌరస్తాలో నిరుద్యోగ అభ్యర్థులు ప్రతిరోజు శాంతియుతంగా తమ ఆవేదనను నిరసనల రూపంలో తెలిపింది. ప్రభుత్వం స్పందించపోగా ప్రశ్నించిన అభ్యర్థులపై ఉక్కుపాదం మోపింది. ఈ ఆందోళనల వెనుక కోచింగ్ సెంటర్ల నిర్వహకులున్నారని అసత్య ప్రచారం చేసింది.

గ్రూప్ 1 అభ్యర్థులపై పోలీసులతో లాఠీచార్జీ చేయించి, తీవ్ర గాయాల పాల్జేసింది.పైగా కేసులు కూడా బనాయించింది. జీవో 29పై కూడా ప్రభుత్వం సరైన అవగాహన కల్పించకుండా అనేక గందరగోళ పరిస్థితులు సృష్టించింది. ఈ జీవో ప్రకారం ఎలా రిక్రూట్మెంట్ చేస్తారో కూడా కనీసం అభ్యర్థులకు వివరించక వారిని ఆందోళనకు గురిచేసింది. ఉద్యోగ అవకాశాలు, కొత్త నోటిఫికేషన్, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగభృతి, యూత్ డిక్లరేషన్ అమలు గురించి అడుగుతున్న నిరుద్యోగ యువతపై నిర్బంధకాండ ప్రయోగిస్తోంది. గత సర్కార్‌లాగే రాష్టవ్యాప్తంగా నిరుద్యోగుల ముందస్తు అరెస్టులు, లాఠీఛార్జీలు, కేసులు బనాయించడం 'ప్రజాప్రభుత్వం'లోనూ షరమామూలే అయింది.

> తెలంగాణలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వనరులకు కొదవేమిలేదు. వాటిని ఉపయోగించుకుని పరిశ్రమలు ఏర్పాటుచేసి స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించవచ్చు. సింగరేణి, కెటిపిఎస్, గ్రానైట్, ఫ్రూట్స్, లెదర్, పాడి, బయ్యారం ఉక్కు లాంటి స్థానిక పరిశ్రమలను జిల్లా స్థాయిల్లో ఏర్పాటు చేయవచ్చు. కానీ, కాంగ్రెస్ సర్కార్ ఆపని చేయడం లేదు. గత సర్కార్‌లాగే నిరుద్యోగులకు సంబంధించిన కొన్ని అంశాల్లో మొండిగా వ్యవహరిస్తున్నది. అసలు బిస్వాల్ కమిటీ చెప్పిన ఖాళీ పోస్టుల భర్తీపైన ఫోకస్ చేయకుండా దేశంలో ఒకే ఏడాదిలో 53వేల ఉద్యోగాలిచ్చిన ఘనత తమదేనని ప్రచారం చేసుకుంటోంది.

హామీలు మరిచి..యువతను ఏమార్చి...

తాము అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీని టీజీపీఎస్సీగా మార్చుతామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం పేరైతే మార్చింది గానీ, నిరుద్యోగుల ఆశల్ని నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందింది. రాష్ట్రంలో ఖాళీలకనుగుణంగా ఉద్యోగావకాశాలు కల్పించాలని యువత అడుగుతుంటే ఇచ్చిన అరకొర ఉద్యోగాలకు ప్రచార ఆర్భాటాలు చేపట్టింది. ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలందజేసే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇటీవల పెద్దపల్లిలోనూ ప్రజాపాలన విజయోత్సవాల(యువ వికాసం) పేరుతో పెద్ద బహిరంగసభ తల పెట్టింది. ఈ సభల ద్వారా ఉద్యోగ నియామకాలు, ఉపాధి కల్పనకు సంబంధించి యువతను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోంది. కాంగ్రెస్ ఈ ఏడాది పాలనలో ప్రణాళికబద్ధంగా యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పినా ఆ దిశగా చర్యల్లేవు. మరో డీఎస్సీ ప్రకటన, గురుకులాల పోస్టుల భర్తీ, పోలీస్ రిక్రూట్మెంట్, గ్రూప్స్ పోస్టుల భర్తీతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల్లో బిస్వాల్ కమిటీ ఇచ్చిన ఖాళీ పోస్టుల ఆధారంగా స్పష్టమైన జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదు. అందుకే కాంగ్రెస్ ప్రచార ఆర్భాటాలు మానుకుని ఎన్నికల్లో యూత్ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా కార్యాచరణకు పూనుకోవాలి. లేదంటే గత ప్రభుత్వంలాగే కాంగ్రెస్ సర్కార్ కూడా యువత ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది.

బొటానికల్ గార్డెన్‌లో అటవీశాఖ విజయోత్సవాలు

75 థీమ్స్ పార్క్ ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కొండా సురేఖ • వర్చువల్‌గా ఎకో టూరిజం కార్యాలయంతో పాటు పలు కార్యాలయాలకు శంకుస్థాపన

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్/రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన "ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు"లో భాగంగా బుధవారం హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో గల కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో అటవీశాఖ ఆధ్వర్యంలో విజయోత్సవాలను నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా సీఎం ఎ.రేవంత్‌రెడ్డి, అటవీ, పర్యాటక శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫారెస్ట్, ఎకో టూరిజం డెవలప్‌మెంట్ ఆఫీస్‌కు సీఎం శంకుస్థాపన చేశారు. వర్చువల్ పద్ధతిలో కొత్తగూడెం - పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్‌లను మంత్రి సురేఖతో కలిసి ప్రారంభించారు. అనంతరం వృక్ష పరిచయ క్షేత్రం(75 థీమ్స్ పార్క్)ను వారు ప్రారంభించారు. పార్కులో మొక్కను నాటారు. బ్యాటరీ వాహనంలో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి మంత్రి సురేఖ, ఎమ్మెల్యే అరికపూడి గాంధీ, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, టీజీఎఫ్‌డీసీ కార్పొరేషన్ చైర్మెన్ పోదెం వీరయ్య, తదితరులు థీమ్స్ పార్కును సందర్శించారు. అటవీ అధికారులు పార్కు ప్రత్యేకతను వివరించారు. వర్చువల్ వైల్డ్ లైఫ్ సఫారీ పార్కులో భాగంగా గార్డియన్స్ ఆఫ్ ది వైల్డ్, జంగిల్ ఒడిస్సీ 9డి సినిమా, 360 డిగ్రీ థియేటర్, విఆర్ ఎక్స్ పీరియన్స్ జూలను వారు ప్రారంభించారు. థీమ్‌లను వారు ఉల్లాసంగా వీక్షించారు. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నూతన వాహనాలను మంత్రి కొండా సురేఖ జెండా ఊపి ప్రారంభించారు. స్వయంగా మంత్రే వాహనాన్ని నడిపారు.



రాష్ట్రంలో ప్రత్యేక ఎకో టూరిజం పాలసీ : మంత్రి కొండా సురేఖ

రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రత్యేక పాలసీని తీసుకొస్తున్నామని మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. బుధవారం బొటానికల్ గార్డెన్‌లో అటవీశాఖ వార్షిక పురోగతిని ఆమె విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..తొలుత 12 ప్రముఖ ప్రాంతాలను ఎకో టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. మెదక్ జిల్లా నర్సాపూర్ అర్బన్ ఫారెస్ట్ పార్కు, హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కుల్లో ఎకో-టూరిజం ప్రాజెక్టులను ప్రభుత్వ-ప్రయివేటు భాగస్వామ్య పద్ధతిలో నిర్వహిస్తామన్నారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్ జోన్ కోర్ ఏరియా నుంచి మైసంపేట్, రాంపూర్ గూడేలను తొలి విడతగా ఖాళీ చేయించామనీ, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కోర్ ఏరియా నుంచి నాలుగు గ్రామాల తరలింపును వేగవంతం చేశామని తెలిపారు. కవ్వాల్ టైగర్ రిజర్వ్‌ను మహారాష్ట్ర లోని తడోబా టైగర్ రిజర్వ్‌తో కలిపే 1442.26 చదరపు కిలోమీటర్ల అటవీ ప్రాంతాన్ని కన్జర్వేషన్ రిజర్వ్‌గా ప్రకటించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. వనమహోత్సవం కింద రూ.16.84 కోట్ల మొక్కలను నాటామని తెలిపారు. హరితనిధి కింద మంజూరైన రూ. 40.67 కోట్లతో 12 ప్రాజెక్టులు చేపట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వం 'నగర్ వన యోజన పథకం' ద్వారా తెలంగాణ రాష్ట్రానికి 14 నగర వనాలను కేటాయించిందనీ, అందులో భాగంగా రూ. 18.90 కోట్ల నిధులతో నగరాల్లో పచ్చదనం పెంపొందించే దిశగా కార్యాచరణను అమలుచేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్ ద్వారా 1,738 హెక్టార్ల అటవీ భూమి రిజిస్టర్ చేశామని చెప్పారు. వన్యప్రాణుల దాడులతో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబసభ్యులకు అందించే నష్టపరిహారాన్ని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలను ప్రభుత్వం పెంచి అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కాంట్రాక్టర్ల నుంచి ఇబ్బందులు తలెత్తకుండా తునికాకు సేకరణ కూలీల అకౌంట్లలో నేరుగా డబ్బులు వేస్తున్నామని తెలిపారు. నేషనల్ ట్రాన్సిట్ పాస్ సిస్టమ్ ద్వారా దాదాపు 22,954 అటవీ అనుమతులు ఆన్‌లైన్‌లో జారీ చేసి పారదర్శకతకు పెద్దపీట వేశామని వివరించారు. రాష్ట్రంలో ఆక్రమణకు గురైన 17,643.30 ఎకరాల అటవీ భూమిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అటవీశాఖ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సీఎం సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, అటవీశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, పీసీసీఎఫ్(హెచ్ఓఎఫ్ఎఫ్) ఆర్.ఎం. డోబ్రియాల్, పీసీసీఎఫ్(కంపా) సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, మీ సేవా కమిషనర్ రవికిరణ్ నాయక్(ఐఎఫ్ఎస్), టీజీఎఫ్‌డీసీ సీజీఎమ్ వెంకటేశ్వర్ రెడ్డి, జీఎం స్కైలాబ్, ఎకో టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రంజిత్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ తనూజ, జూ డైరెక్టర్ సునీల్ హెర్మత్ తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతోనే పలు హోదాలు

- హైదరాబాద్‌లో మాజీ సీఎం రోశయ్య విగ్రహం
- రాజకీయాల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం : సీఎం రేవంత్ రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య పార్టీ పట్ల ఉన్న నిబద్ధత కారణంగానే పలు హోదాలు ఆయన ఇంటికే వచ్చాయని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. రోశయ్య ఏనాడు ముఖ్యమంత్రి కావాలని తాపత్రయపడలేదని చెప్పారు. ఆయనకున్న నిబద్ధత కారణంగానే క్లిష్ట సమయంలో కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆయనను ముఖ్యమంత్రి చేయాలని నిర్ణయించారని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో రోశయ్య మూడో వర్థంతి కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఆయన కుటుంబం రాజకీయాల్లో లేకున్నా రోశయ్య సీఎంగా, గవర్నర్‌గా వివిధ హోదాల్లో 50 ఏళ్లకు పైగా రాజకీయాల్లో గొప్పగా రాణించారని గుర్తుచేశారు. తమిళనాడు గవర్నర్‌గా ఎవరు వెళ్లినా వివాదాల్లో కూరుకుపోతుంటే, రోశయ్య అక్కడ వివాదాలు లేకుండా రాణించారు తెలిపారు. నాటి ముఖ్యమంత్రులకు రోశయ్య కుడి భుజంలా వ్యవహరించడం వల్లనే వారు సమర్థంగా పని చేశారన్నారు. రోశయ్య లాంటి సహచరులు ప్రస్తుతం లేకపోవడం పెద్ద లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పక్షాల నుంచి వచ్చే ప్రశ్నల నుంచి ప్రభుత్వాన్ని రోశయ్య కంచె వేసి కాపాడేవారని తెలిపారు. నెంబర్ 2 స్థానంలో రోశయ్య ఉండాలని ఆ నాటి ముఖ్యమంత్రులు కోరుకున్నారని చెప్పారు. సభలో సమస్యలను వ్యూహాత్మకంగా ఎదుర్కోవాలంటే రోశయ్య ఉండాలనే ముద్ర ఆయన బలంగా వేశారన్నారు.

శాసనమండలి, శాసనసభలో పోటీ పడి స్పీచ్ ఇవ్వాలన్న స్ఫూర్తిని రోశయ్య తమకిచ్చారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రి గా రోశయ్య క్రమశిక్షణ పాటించడం వల్లనే రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ ఏర్పడిందని చెప్పారు. చుక్కా రామయ్య ప్రొఫెసర్ నాగేశ్వర్, రోశయ్య లాంటి వారి మధ్య శాసనమండలిలో ఎమ్మెల్సీగా మాట్లాడేందుకు తాను భయపడ్డానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నీటి పారుదల శాఖ పైన మండలిలో తాను మాట్లాడినప్పుడు రోశయ్య తన ఛాంబర్‌కు పిలిపించుకొని ప్రోత్సహించారని కొనియాడారు. ప్రతిపక్ష సభ్యుడినైనప్పటికి మండలి గౌరవం పెంచాలన్న ఉద్దేశంతో రోశయ్య తనను ప్రోత్సహించారని తెలిపారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ప్రశ్నించాలి. పాలక పక్షంలో ఉన్నప్పుడు పరిష్కరించాలని రోశయ్య సూచించారన్నారు. అయితే చట్టసభల్లో అనాటి స్ఫూర్తి కొరవడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయని చెప్పారు.

తాను హైదరాబాద్ వ్యక్తినని గతంలో రోశయ్య స్పష్టం చేశారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సమాజానికి మంచి స్ఫూర్తినిచ్చేందుకు హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వం తరపున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. రాష్ట్ర ఆర్థిక ఎదుగుదల ఆర్యవైశ్యుల చేతిలో ఉందని ప్రశంసించారు. వారు తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్లు కావాలని సూచించారు. ఆర్య వైశ్యుల వ్యాపారాలకు ఎలాంటి అనుమతులైనా ప్రభుత్వం సకాలంలో ఇస్తుందని చెప్పారు. రాజకీయాల్లో ఆర్య వైశ్యులకు సముచిత స్థానం ఇస్తామని హామీ ఇచ్చారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ విలువలు, ప్రశాంత జీవితానికి చిరునామా రోశయ్య అని తెలిపారు. రాజకీయ ఒడిదుడుకులు, ఉద్యమాలు ఎదుర్కొని ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకుని ప్రతిపక్షాల విమర్శలకు సహేతుక సమాధానాలు ఇస్తూ ప్రభుత్వాన్ని నిలబెట్టిన ఘనుడని కొనియాడారు. క్రమశిక్షణ, నిజాయితీ, రాజనీతి, సరళమైన భాష, ప్రతిపక్షాల విమర్శలకు సహేతుకమైన సమాధానాలతో ప్రభుత్వాన్ని నిలబెట్టిన విధానం అందరికీ ఆదర్శమన్నారు. వ్యక్తిగత దూషణలు లేకుండా సమాధానం చెప్పే విధానం రోశయ్య దగ్గర నేర్చుకోవాలని సూచించారు. ఆచార్య ఎన్.జీ.రంగా ప్రియశిష్యునిగా గుర్తింపు పొందారని తెలిపారు. అధికార ప్రతినిధిగా ఆయన ప్రతిరోజు పీసీసీ కార్యాలయానికి వచ్చి అధికార పక్షాన్ని ప్రశ్నించేవారనీ, తిరిగి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంలో ఆయన కృషి ఎంతో దాగి ఉందని అన్నారు. మహాత్మా గాంధీ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆలోచనలను ఆయన ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లారని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణపై విచారణకు ఏకసభ్య కమిషన్ చైర్మెన్ వినతుల స్వీకరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మెన్ జస్టిస్ డాక్టర్ సమీమ్ అక్తర్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఎస్సీ కుల సంఘాల నుంచి వినతులు స్వీకరించారు. ముందుగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వివిధ కుల సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ ఎస్సీ కుల సంఘాల నుంచి 212 వినతులు అందాయన్నారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి న్యాయపరమైన అంశాలు, సామాజిక పరిస్థితులు, చారిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేయడం కోసం కమిషన్ ఏర్పాటైందని తెలిపారు. సమాజంలోని అన్ని ఎస్సీ వర్గాల అభిప్రాయాలు పరిశీలించి, తగిన నివేదిక సిద్ధం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమైనవన్నారు. కాగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై కమిషన్‌కు వినతులు అందజేశారు. అనంతరం కంది మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీధర్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, సంబంధిత అధికారులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్ర గద్దెపై ఫడ్నవీస్



- నేడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం
- డిప్యూటీ సీఎంలుగా శిండే, అజిత్ పవార్
- ప్రధాని మోడీ సహా హాజరు కానున్న పలువురు నేతలు

ముంబయి : మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొద్ది రోజులుగా నెలకొన్న అనిశ్చితికి ఎట్టకేలకు తెర పడింది. తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ పేరును ఖరారు చేశారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా ఫడ్నవీస్ పేరును ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. గురువారం ఆయన నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని సంబంధిత వర్గాలు తెలిపాయి. డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ శిండే, అజిత్ పవార్‌లు బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రధాని మోడీ, పలువురు ముఖ్యమంత్రులు, బీజేపీ నేతలు ఆజాద్ మైదాన్‌లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరు కానున్నారు. గురువారం ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎవరెవరు మంత్రులుగా ప్రమాణం చేస్తారో ఇంకా వివరాలు తెలియరాలేదు.

ప్రభుత్వ ఏర్పాటుకు సుముఖతను వ్యక్తం చేస్తూ మహాయుతి కూటమి నేతలు కొంతమంది ఎమ్మెల్యేలతో కలిసి గవర్నర్ సి.పి.రాధాకృష్ణన్‌ను కలిశారు. అనంతరం ఫడ్నవీస్ రాజ్‌భవన్‌లో మాట్లాడారు. బీజేపీ, కూటమి ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన మద్దతు లేఖను గవర్నర్‌కు అందచేసినట్టు చెప్పారు. అనంతరం గురువారం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా మహారాష్ట్ర గవర్నర్ బీజేపీ నేతృత్వంలోని కూటమిని ఆహ్వానించారు.

మహారాష్ట్రలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి 230 స్థానాలతో ఘన విజయం సాధించింది. అయితే, ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో తీవ్ర ప్రతిష్టంభన నెలకొంది. ముఖ్యమంత్రి ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్సీపీలపై అంగీకారం కుదరలేదు. దాంతో తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే విషయమై అనిశ్చితి కొనసాగింది.

సీఎం, డిప్యూటీ సీఎం టైటిల్స్ కేవలం టెక్నికల్ పదాలే : ఫడ్నవీస్

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అన్న టైటిల్స్ కేవలం టెక్నికల్‌గా ఉపయోగించే పదాలే తప్ప వాటికి అంతకన్నా ప్రాధాన్యత లేదని ఫడ్నవీస్ వ్యాఖ్యానించారు. తాను, శిండే, అజిత్ పవార్ ముగ్గురం కలిసి పనిచేస్తాం, కలిసి నిర్ణయాలు తీసుకుంటామని ఆయన తెలిపారు. నిన్న తాను శిండేను కలుసుకుని, ప్రభుత్వంలో భాగస్వామి కావాల్సిందిగా కోరానని చెప్పారు.

అనాడు నాకు మద్దతిచ్చారు.. ఈనాడు నేనిస్తా : శిండే

రెండున్నరేండ్ల పాటు ఫడ్నవీస్.. ముఖ్యమంత్రిగా తన అభ్యర్థిత్వానికి మద్దతునిస్తూ గవర్నర్‌కి ఒక లేఖ ఇచ్చారనీ, ఈనాడు తాను ఆయనకు అలాగే మద్దతిస్తానని మహారాష్ట్ర ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే చెప్పారు. ఫడ్నవీస్‌కు తన వైపు నుంచి పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. సమిష్టి కృషి, నిర్ణయాలతో ముందుకు సాగుతామన్నారు. "నేనేం పొందానన్నది ఇక్కడ ముఖ్యం కాదు. మా చర్యలతో రాష్ట్ర ప్రజలు ఏం పొందుతారన్నది కీలకం" అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లు

గురువారం సాయంత్రం ఆజాద్ మైదాన్‌లో జరిగే ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నాలుగు వేల మందికి పైగా పోలీసులు రంగంలోకి దిగారు. రెండు వేల మందికి పైగా ప్రముఖులు, 40వేల మందికి పైగా అభిమానుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

వరద బాధిత ప్రాంతాల్లో నష్టం అంచనాపై

- కేంద్రానికి పూర్తి నివేదికందిస్తాం
- కేంద్ర విపత్తు నిర్వహణా బృందం
- తొగరాయి గ్రామంలో రోడ్లు, కూలిన ఇండ్లు పరిశీలన



నవతెలంగాణ-కోదాడరూరల్

వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాల్లో నష్టం అంచనాపై పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని కేంద్ర బృందం సభ్యులు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో వరదల వల్ల నష్టపోయిన ప్రాంతాలను బుధవారం కేంద్ర విపత్తు నిర్వహణ అంచనా నిపుణుల బృందం ఏ.ప్రదీప్ కుమార్ నేతృత్వంలో పరిశీలించింది. కోదాడ మండల పరిధిలోని తొగరాయి గ్రామంలో వరదల వల్ల కొట్టుకుపోయిన రోడ్లను, కూలిపోయిన ఇండ్లను పరిశీలించింది. ఈ సందర్భంగా వరదల వల్ల జరిగిన నష్టాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ వారికి వివరించారు. వరదలతో పంట నష్టం సంభవించిందని, వందల ఎకరాల్లో పంట కొట్టుకుపోయిందని అధికారులు తెలిపారు. సెప్టెంబర్‌లో వచ్చిన భారీ వర్షాల వల్ల జరిగిన పంట నష్టం గురించి రోడ్లు, ఇరిగేషన్ ట్యాంకులు, నీట మునిగిన గృహాలు, పశువుల మృత్యువాత, ప్రాణనష్టం, ఆస్తి నష్టం గురించి కలెక్టర్ వివరించారు. జిల్లాలో వరదల వల్ల ప్రజలకు ఎక్కువ నష్టం వాటిల్లిందని అలాగే రైతులకు అనుబంధ శాఖలైన ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, అగ్రికల్చర్, హార్టికల్చర్ల నుంచి సమాచారం సేకరించి.. నష్టంపై అంచనా వేశారు. పూర్తి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పిస్తామని జరిగిన నష్టానికి ఎంత పరిహారం అవసరమో నివేదిస్తామని బృంద సభ్యులు తెలిపారు. నిపుణుల బృందంలో మినిస్ట్రీ ఆఫ్ రోడ్స్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ పవన్ స్వరూప్, సీనియర్ సైంటిస్ట్ శివ చిదంబరం, చీఫ్ సైంటిస్ట్ అజయ్ చౌరస్య, ఈఎన్సీ ఇరిగేషన్ కె.విజయకుమార్, పంచాయతీరాజ్ షేక్ ఇమామ్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎస్ఎం సుభాని, అర్బన్ సెక్టార్ రచన, సభ్యులు శాఖల వారీగా కోదాడలో పర్యటించారు. ఈ పర్యటనలో ఆర్‌అండ్‌బీ ఈఈ సీతారామయ్య, ఆర్డీవో సూర్యనారాయణ, ఇరిగేషన్ డీఈ రామకిషోర్, ఆర్‌అండ్‌బీ డి.పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలి

రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు



నవతెలంగాణ-విలేకరులు

ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి, కనీస వేతనం ఇవ్వాలని, రెండేండ్ల లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆశా వర్కర్ల సంఘం (సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో కలెక్టరేట్ల ఎదుట బుధవారం ధర్నాలు నిర్వహించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఏఎన్‌సీ, బీపీ టెస్టు టార్గెట్ పెట్టకూడదని, స్పూటమ్ డబ్బాలు తేవాలని ఒత్తిడి చేయడం సరికాదని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని, పారితోషికాల్లో సగం పెన్షన్ నిర్ణయించాలని కోరారు.

మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎంఅండ్‌హెచ్ఓ హరీష్‌రాజ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఎంహెచ్ఓ సీతారాం నాయక్‌కు వినతిపత్రం అందించారు. సిద్దిపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఖమ్మంలో ఆశా కార్యకర్తలు ర్యాలీగా కలెక్టరేట్‌లోకి వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కలెక్టరేట్ గేట్ ఎదుట బైటాయించి సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ ధర్నా చేశారు. అనంతరం డీఎంహెచ్ఓ డాక్టర్ బాలాజీకి వినతిపత్రం అందజేశారు. ఆయన స్పందిస్తూ.. కొద్దిగా డబ్బులు వచ్చాయని, చెల్లిస్తామని అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా చేపట్టారు. అనంతరం కలెక్టర్ దివాకరకు వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ స్పందించి డీఎంహెచ్ఓకు ఫోన్ చేసి పెండింగ్ సర్వేల డబ్బులు వారం రోజుల్లో క్లియర్ చేయాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కాలేజీ ఆడిటోరియం నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకొని ధర్నా చేపట్టారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టి డీఎంహెచ్ఓ మురళీధర్‌కు వినతిపత్రం అందజేశారు. వరంగల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల జిల్లా కేంద్రాల్లోని కలెక్టరేట్ల ఎదుట ధర్నా చేశారు.

నాగమణిది కుల దురహంకార హత్యే

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు

- ఆమె భర్త శ్రీకాంత్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- మృతురాలి పేర ఉన్న ఎకరా భూమి శ్రీకాంత్‌కు విరాసత్ చేయాలి
- ఈ హత్యలపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపించాలి
- కులాంతర, మతాంతర వివాహాల రక్షణ చట్టం తేవాలి : కేవీపీఎస్ రాష్ట్ర వ్యాప్త నిరసనలు
- ఇబ్రహీంపట్నంలో రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

నాగమణిది ఆస్తి గొడవ కాదని, కుల దురహంకార హత్యని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. ఆస్తి గొడవగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. కులాంతర, మతాంతర వివాహాల రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో 108 కుల దురహంకార హత్యలు జరిగాయని ఆందోళన వెలిబుచ్చారు. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నాగమణి కుల దురహంకార హత్యను నిరసిస్తూ కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలోని పాషా, నరహరి స్మారక కేంద్రంలో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వివిధ కార్మిక సంఘాల నాయకులు హాజరయ్యారు. ముందుగా రాయపోల్ గ్రామంలో శ్రీకాంత్ కుటుంబాన్ని పరామర్శించారు. హత్య విషయమై ఇబ్రహీంపట్నం ఏసీపీ రాజును కలిసి వివరాలు సేకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. కుల నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా బలమైన పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వ ప్రోత్సాహం ఇవ్వడం లేదని అన్నారు. నాగమణి హత్య విషయంలో కేసును తప్పుదారి పట్టించేందుకు ఆర్ఎస్ఎస్, బీజేపీ భావజాల శక్తులు కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. భూస్వామ్య కుల దురహకార హత్యగా కాకుండా ఆస్తి తగాదాల హత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఆస్తి గొడవలయితే న్యాయస్థానాల ద్వారా సమస్యను పరిష్కరించుకునేందుకు అవకాశం ఉన్నా నాగమణిని ఎందుకు హత్య చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. కేవలం దళిత వ్యక్తిని వివాహం చేసుకోవడమే నాగమణి చేసిన తప్పా అని నిలదీశారు. నాగమణి హత్య జరిగి రెండు రోజులు కావస్తున్నా మతతత్వ పార్టీ ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఈ ఘటనపై బీసీ సంఘాలూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. మతం కంటే మానవత్వం, కులం కంటే గుణం ముఖ్యమనే ఆలోచనా విధానాన్ని ప్రజల్లో రేకెత్తించాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీకాంత్ తక్కువ కులంలో పుట్టడమే నేరమా అని ప్రశ్నించారు. త్వరలోనే రాయపోల్ గ్రామంలో నాగమణి సంతాప సభ ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. అందుకు అన్ని రాజకీయ పార్టీలతో పాటు కుల సంఘాలు, బీసీ సంఘాలు కలిసి రావాలన్నారు. పసుపు, కుంకుమల కింద నాగమణి మొదటి వివాహానికి ఇచ్చిన ఆస్తిని వెంటనే శ్రీకాంత్‌కు రిజిస్ట్రేషన్ చేయించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. కారుణ్య నియామకాల్లో భాగంగా నాగమణి ఉద్యోగాన్ని శ్రీకాంత్‌కు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం చేశారు. నాగమణి హత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి హత్యలు పునరావృతం కాకుండా కుల నిర్మూలన కోసం ఐక్య ప్రతిఘటన ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కుల నిర్మూలన సంఘం రాష్ట్ర అధ్యక్షులు వహీద్, సీఐటీయూ నాయకులు కిషన్, ఐద్వా నాయకులు సుమలత, విజయమ్మ, అరుణ, కేవీపీఎస్ నాయకులు ప్రకాష్ కరత్, మాల మహానాడు నాయకులు కృష్ణయ్య, మారయ్య, యాదగిరి, పూసల సంఘం నాయకులు పురుషోత్తం, రచయితల సంఘం నాయకులు బండి సత్తన్న, నూతనగంటి పురుషోత్తంతో పాటు పలువురు ప్రజా సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సమావేశంలో బీఎస్పీ నాయకులు రఘుపతి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శంకర్, నాయకులు చరన్, తరంగ్, శ్రీకాంత్, డీవైఎఫ్ఐ నాయకులు రాజు, సీఐటీయూ నాయకులు యాదగిరి, ప్రజాసంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు

- కమిషనర్‌కు నివేదిక అనంతరం చర్యలు
- చందన చెరువును పరిశీలించిన హైడ్రా అధికారులు



నవతెలంగాణ-మీర్‌పేట్

రంగారెడ్డి జిల్లా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలను గమనించామని, సర్వే రిపోర్ట్‌ను హైడ్రా కమిషనర్ కు అందజేసిన తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా అధికారులు తెలిపారు. బుధవారం చందన చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లోని కట్టడాలను, ఖాళీ స్థలాలను వారు పరిశీలించారు. చెరువు కబ్జాకు గురైందని గతంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు బీఆర్ఎస్ మీర్‌పేట్ కార్పొరేషన్ నాయకులు బండి నాగేష్, కాంగ్రెస్ నాయకులు బైగల్ల ఓం ప్రకాష్, స్థానికులు వేర్వేరుగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాలాపూర్ ఆర్ఐ ప్రశాంతి, ఇరిగేషన్ ఏఈ జనార్ధన్, టౌన్ ప్లానింగ్ సిబ్బందితో కలిసి హైడ్రా ఎమ్మార్వో విజయకుమార్, హైడ్రా సీఐ తిరుమలేష్ ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ హద్దులను పరిశీలించారు. స్థానిక అధికారుల నుంచి వివరాలు సేకరించారు. ఏఎంసీ టౌన్ ప్లానింగ్ మహికాంత్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు 'ఇందిరా మహిళా శక్తి ' బజార్ ప్రారంభం

ప్రారంభించనున్న గవర్నర్, సీఎం రేవంత్‌రెడ్డి

- శిల్పారామంలో ఏర్పాట్లను సీఎస్ శాంతి కుమారి పరిశీలన

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా శిల్పారామంలో సుమారు 106 షాపులతో 'ఇందిరా మహిళా శక్తి' బజార్‌ను గురువారం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ నేపథ్యంలో శిల్పారామంలో ఏర్పాటు చేయనున్న మహిళా శక్తి నైట్ బజార్‌ను బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్‌లతో కలిసి సందర్శించారు. ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్టాల్ నిర్వాహకులకు, సందర్శకులకు తాగునీరు, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాల ఏర్పాట్లపై ఆరా తీశారు. నైట్ బజార్‌లో లైటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ నైట్ బజార్‌లో స్వయం శక్తి మహిళా సంఘాలచే తయారు చేయబడిన పిండి వంటకాల స్టాల్స్, హస్తకళలకు చెందిన స్టాల్స్, మహిళలు స్వయంగా తయారు చేసిన పలు ఉత్పత్తులకు చెందిన స్టాల్స్, పలు శాఖలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక బృందాల ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడానికి శిల్పారామంలో ఇందిరా మహిళా శక్తి బజార్లను ఏర్పాటు చేయాలన్నది ముఖ్యమంత్రి సంకల్పం అని తెలిపారు. ఇందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రారంభోత్సవానికి గవర్నర్, ముఖ్యమంత్రితో పాటు పలువురు ప్రముఖులు, మహిళలు, సందర్శకులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎలాంటి లోపాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు.

కౌలు రైతుల సమస్యల్ని పట్టించుకోరా?

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా దర్బార్ నిర్వహించారు. రాష్ట్రంలోని ముఖ్య రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, కౌలు రైతు సంఘాల నేతలు పాల్గొన్నారు. కౌలు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ప్రముఖ జ్యూరీ సభ్యులు ప్రొఫెసర్ హరగోపాల్, సామాజిక కార్యకర్త డాక్టర్ వి.రుక్మిణీరావు, మాజీ ఎడిటర్ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాలకులు మారినా కౌలు రైతుల బతుకులు మారలేదన్నారు. రాష్ట్రప్రభుత్వం మాత్రం విజయోత్సవాలు చేసుకుంటున్నదని విమర్శించారు. ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి కౌలు రైతుల ఆవేదనను వ్యక్తం చేస్తూ భారీ బహిరంగ లేఖ రాశారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ సమస్యలను పట్టించుకోవడంలేదని విమర్శించారు. రాష్ట్రంలో 22 లక్షల మంది కౌలు రైతులున్నారనీ, సాగు భూమిలో 40శాతం వారే సాగు చేస్తున్నారని తెలిపారు. రైతు ఆత్మహత్యల్లో 80శాతం వారే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించాలని కోరారు. కౌలు రైతులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మహిళా కౌలు రైతుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. భర్తలు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాల్లో అనేక ఇబ్బందులున్నాయని చెప్పారు. సంసార భారమంతా మహిళా రైతుపై పడుతున్నదన్నారు. బంగారు తెలంగాణలో గ్రామీణ ప్రజల ఆర్థిక స్థితిగతులు మారలేదని తెలిపారు. అడవి జంతువులు పంటలను నాశనం చేయడంతో రైతులు ఆర్థికంగా చితికిపోతున్నారని చెప్పారు. దీనికి నష్టపరిహారమూ అందడంలేదని తెలిపారు.

కౌలు రైతులకు రుణార్హత కార్డులు ఇవ్వాలి :ఎస్‌కేఎం

కౌలు రైతులకు 2011 చట్టం ప్రకారం రుణార్హత కార్డులు ఇవ్వాలని ఎస్‌కేఎం రాష్ట్ర కన్వీనర్లు పశ్యపద్మ, టి.సాగర్, విస్సా కిరణ్, కొండల్, వి ప్రభాకర్, ఆర్. వెంకట్రాములు, పెద్దారపు రమేష్, గౌని ఐలయ్య, భూమయ్య, సోమిడి శ్రీనివాస్, గోనె కుమారస్వామి, కౌలు సంఘాల నాయకులు మాదినేని రమేష్, సూర్యానారాయణ డిమాండ్ చేశారు. రైతుగా గుర్తించడం ద్వారా రైతు బీమా, రైతు భరోసా, బ్యాంకుల ద్వారా రుణాలు, పంటలు నష్టపోయిన సందర్భంగా పంట నష్టపరిహారం కౌలు రైతులకు ఇవ్వాలని తెలిపారు. పండించిన పంటను ఐకేపీ కేంద్రాలు, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవటానికి వెళితే భూ యజమానుల ఖాతాలో డబ్బులు వేస్తున్నారనీ, దీనివల్ల కౌలు రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా కౌలు రైతులకు రైతు భరోసా కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం కూడా కౌలు రైతులను పూర్తిగా విస్మరించిందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకుంటున్నదని విమర్శించారు. ప్రభుత్వాలు తమ వైఖరిని మార్చుకోకపోతే మళ్లీ రైతాంగ ఉద్యమాలు తీవ్ర రూపం దాలుస్తాయని హెచ్చరించారు. రైతుల ఆత్మహత్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కౌలు రైతులు చనిపోతే రూపాయి కూడా రాదు : బాధితుల ఆవేదన

కౌలు రైతుల కుటుంబాల్లో సాధారణ మరణంగానీ, ఆత్మహత్యలుగానీ చోటుచేసుకుంటే ఒక్క రూపాయి కూడా రాదని బాధిత మహిళా రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తాము పండించిన పంట అమ్ముకోలేక, రుణాలు పొందలేక, బీమా అందక ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నామని తెలిపారు.

పట్టేదారులు కమిషన్ అడుగుతున్నారు : బండి మల్లేష్
కౌలు రైతు, ఆసిఫాబాద్ కోమురం భీమ్ జిల్లా

రెండు ఎకరాల్లో పత్తి పంట వేశాను. సీసీఐలో ఆ పంటను అమ్ముకోవాలంటే పాసుబుక్ కావాలి. పట్టేదారులు పాస్‌బుక్ కావాలంటే, తమను రూ. వంద నుంచి మూడు వందలవరకు కమీషన్ అడుగుతున్నారు. పెట్టుబడి సాయం కోసం ప్రయివేటు అప్పులు తీసుకోవాల్సి వస్తుంది. అధిక వడ్డీలకు అప్పులు తెస్తున్నం.

పత్తి పంట దెబ్బతిని భర్త ఆత్మహత్య చేసుకున్నరు : కర్రెల్లి యాదమ్మ
కౌలు రైతు, బీలాపురం గ్రామం

ఐదెకరాలు కౌలు తీసుకుని పత్తి వేశాం. అధిక వర్షాలు పడి పంట నష్టపోయింది. చేసిన అప్పులు తీరెదెట్లా? అనే ఆవేదనతో తట్టుకోలేక పురుగుల మందు తాగి చనిపోయారు. పట్టేదారుకు సగం కౌలు ముందుగానే ఇవ్వాలి. ఆ తర్వాత సగం ఇవ్వాలి. పండిన పంటలను మార్కెట్‌లలో అమ్ముకునేందుకు కూడా పట్టేదారు అవకాశం ఇవ్వరు.

మాకు సబ్సిడీలు ఇవ్వాలి : రాసం నర్సింహ్మా, ఆదిలాబాద్

కౌలుకు భూమి తీసుకుని పంటలు పండిస్తున్న మాకు సబ్సిడీ ఇవ్వాలి. గుర్తింపు కార్డులు ఇచ్చిన బ్యాంకుల ద్వారా రుణాలివ్వాలి. ఏడేండ్లుగా 15 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకున్నాను. పంటను ప్రయివేటుకు అమ్ముకోవడంతో ఎంతో నష్టపోతున్నాం.

సస్తే రూపాయి రాదు : సుమలత, కౌలు రైతు, రేగొండ

కౌలు రైతులు చనిపోతే రూపాయి కూడా రాదు. ఎవరూ పట్టించుకోరు. ఎకరన్నలో మిర్చి వేశాను. కూలీ డబ్బులు ఎక్కువ.. ధర తక్కువ. పెట్టుబడి కూడా రాదు. అప్పులు మాత్రం పెరుగుతున్నాయి. తట్టుకోలేక నా భర్త పురుగుల మందు తాగి చనిపోయిండు. ఈ కార్యక్రమంలో ఒర్సు కవిత, దొమ్మటి లావణ్య, బింగి తిరుపతి, ముండల రాజేందర్, అంబాల లక్ష్మీ, ముతి రాజేందర్, పాసుల నర్సింహులు, తొండల పోశెట్టి తదితరులు మాట్లాడారు.

డిమాండ్లు

- వెంటనే 2011 భూ అధీకృత సాగుదారుల చట్టాన్ని అమలు చేయాలి
- కౌలు సాగుదారుల నుంచి దరఖాస్తులు తీసుకుని వారికి ఎల్‌ఈసీ గుర్తింపు కార్డులు ఇవ్వాలి
- కౌలు రైతులకు పంట బీమా, పంట నష్ట పరిహారం, రైతు బీమా, పంట అమ్మకం, బ్యాంకు రుణాలు అందించాలి
- రైతు భరోసా సహాయాన్ని కౌలు రైతులకు కూడా అందించాలి
- ఆరు గ్యారంటీల్లో ఒకటైన కౌలు రైతులకిచ్చిన హామీని అమలు చేయాలి.

ఒకే రోజు ఆర్ఆర్‌బీ(జేఈ), గ్రూప్-2

- అభ్యర్థుల్లో ఆందోళన : ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించే ఆర్ఆర్‌బీ(జేఈ) పరీక్ష, గ్రూప్-2 పరీక్ష ఒకే రోజు ఉన్నాయని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కమిటీలు తెలిపాయి. ఈ మేరకు ఆ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కోట రమేష్, కార్యదర్శులు టి నాగరాజు, ఆనగంటి వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఒకే రోజు రెండు పరీక్షలు ఉండడం వల్ల అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఆర్ఆర్‌బీ (జేఈ) పరీక్షలు ఈనెల 16 నుంచి 18 వరకు ఉన్నాయని వివరించారు. ఈనెల 15,16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలున్నాయని పేర్కొన్నారు. నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయే అవకాశ ముందని తెలిపారు. గ్రూప్-2ను వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

పట్టువీడని ప్రతిపక్షాలు

అదానీ, ప్రధాని ఒక్కటే • పార్లమెంట్ ఆవరణలో విపక్షాల ఆందోళన • నిరసనలు చేయొద్దు : లోక్‌సభ సెక్రెటేరియట్ ఉత్తర్వులు
• మీది మొసలి కన్నీరు : ప్రతిపక్షాలపై రాజ్యసభ చైర్మెన్ వ్యాఖ్యలు • తీవ్రంగా స్పందించిన విపక్షాలు • వెల్‌లోకి దూసుకెళ్లి నిరసన



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ముడుపుల వ్యవహారంలో చార్జిషీట్ ఎదుర్కొంటున్న గౌతం అదానీ, ప్రధాని మోడీ ఒక్కటేనని ప్రతిపక్షాలు విమర్శించాయి. బుధవారం పార్లమెంట్ మకర ద్వారం వద్ద 'మోడీ, అదానీ ఒక్కటే' అని, పక్కనే అదానీతో మోడీ చేతులు కలుపుతున్న ఫోటోతో కూడిన బ్యానర్‌తో పాటు ప్లకార్డులు చేబూని ప్రతిపక్ష పార్టీలు ఆందోళన చేపట్టాయి. మోడీ సర్కార్, అదానీ బంధానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాల హెూరెత్తించాయి. అదానీ ముడుపుల వ్యవహారంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)తో విచారణ జరిపించాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, ఆప్, ఆర్‌జేడీ, శివసేన (యూబీటీ), డీఎంకే, ఎన్సీపీ, జేఎంఎం, కేరళ కాంగ్రెస్, ఐయూఎంఎల్ సహా వివిధ పార్టీల ఎంపీలు ఆందోళనలో భాగస్వామ్యమయ్యారు.

ముఖద్వారం వద్ద ధర్నా చేయొద్దు స్పీకర్

లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలు నిర్వహించారు. లోక్‌సభ ద్వారం వద్ద సభ్యులు గుమిగూడి ప్రదర్శనలు నిర్వహించవద్దని అన్నారు. వివిధ అంశాలపై ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వాయిదా తీర్మాన నోటీసులు స్పీకర్ తిరస్కరించారు. అదానీ నేరారోపణ అంశంపై బుధవారం పార్లమెంట్ ఆవరణలో పలు ఇండియా బ్లాక్ పార్టీల ఎంపీలు ఆందోళన చేశారు. పార్లమెంటు గేట్ల ముందు నిరసనలు చేయవద్దని లోక్‌సభ సెక్రెటేరియట్ ఉత్తర్వులు జారీ చేసింది. అలాంటి చర్యలు భద్రతపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నది.

ప్రతిపక్షాలు వాకౌట్

రాహుల్ గాంధీ సంభాల్ పర్యటనపై లోక్‌సభలో దుమారం రేగింది. హింసాత్మక జిల్లా సంభాల్‌లో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ పర్యటనపై తీవ్ర వాగ్వాదం తరువాత ప్రతిపక్ష సభ్యులు సభను వాకౌట్ చేశారు. రాహుల్ గాంధీ సంభాల్ పర్యటనపై కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్ లేవనెత్తారు. ఈ సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అధికార పార్టీ వైఖరిని నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపీలు వాకౌట్ చేశారు

రాజ్యసభలో బాయిలర్ బిల్లు ఆమోదం

రాజ్యసభలో బుధవారం బాయిలర్స్ బిల్లు ఆమోదం పొందింది. ఈ బిల్లును కేంద్ర వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ రాజ్యసభలో ప్రవేశపెట్టారు. బాయిలర్స్ బిల్లులో పస లేదని సీపీఐ(ఎం) ఎంపీ జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. ఈ బిల్లు 'కొత్త సీసాలో పాత వైన్' అని అన్నారు. ఈ బిల్లు రాష్ట్రాల అధికారాలను లాక్కోవడానికి ఉద్దేశించినదేనని విమర్శించారు. ఉదాహరణకు, బాయిలర్ ప్రమాదాలపై దర్యాప్తు చేయడానికి రాష్ట్రాలు తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని సవరించిన బిల్లు ఆదేశించిందనీ, శాంతి భద్రతలు రాష్ట్రానికి సంబంధించిన అంశమని ఆయన అన్నారు.

'రైల్వేను ప్రయివేటీకరించొద్దు'

లోక్‌సభలో కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రవేశపెట్టిన రైల్వే సవరణ బిల్లుపై చర్చ పూర్తి అయింది. బిల్లుపై జరిగిన చర్చలో రైల్వేలను ప్రయివేటీకరణకు దూరంగా ఉంచాలని ప్రతిపక్ష ఎంపీలు కోరారు. సమాజ్‌వాదీ పార్టీ(ఎస్‌పీ) ఎంపీ నీరజ్ మౌర్య రైల్వేలను ప్రయివేటీకరణ చేతుల నుంచి దూరంగా ఉంచాలన్న అభ్యర్ధనను పునరుద్ఘాటించారు. దేశానికి రైల్వే జీవనాధారమనీ, రైల్వే బోర్డు నిర్ణయాధి కారంలో స్వతంత్రంగా ఉండేందుకు అనుమతించాలన్నారు. చలికాలంలో పొగమంచు కారణంగా ప్రయాణంలో జాప్యానికి సంబంధించిన సమస్యలను లేవనెత్తారు. కోవిడ్ సమయంలో అనేక రైళ్లు రద్దు చేశారనీ, వాటిలో చాలా వరకు పున్రప్రారంభం కాలేదని తెలిపారు. రైల్వే బోర్డు నిర్ణయాలపై ప్రభుత్వం జోక్యం కొనసాగిస్తుందా?' అని శివసేన (యూబీటీ) ఎంపీ అరవింద్ సావంత్ ప్రశ్నించారు. రైల్వే ప్రాజెక్టులకు భూసేకరణలో నిర్వాసితులకు పునరావాసం ఇంకా అందించలేదని అన్నారు.

రైల్వేలో ఖాళీల భర్తీకి ప్రాధాన్యతనివ్వాలి : సీపీఐ(ఎం) ఎంపీ అమ్రారావ్

ప్రభుత్వం ఖాళీల భర్తీకి ప్రాధాన్యతనివ్వాలని సీపీఐ(ఎం) ఎంపీ అమ్రారామ్ కోరారు. ప్రస్తుతం జరుగుతున్నట్టుగానే రైల్వే ఉద్యోగులపై పని భారం పడకుండా ఉండేందుకు ఇది ఉపయోగపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. లోకో పైలట్‌లు, టికెట్ కలెక్టర్ (టీసీ), టిక్కెట్ ఎగ్జామినర్లు (టీఈ) సహా రైల్వేలోని ఉద్యోగులకు విశ్రాంతి, పని కోసం సరైన సమయం కల్పించటం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అనేక ప్రాజెక్టులు, మరమ్మతు పనులు పూర్తి కావడానికి నిర్దీత తేదీ లేకుండా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైల్వే బోర్డులో షెడ్యూల్డ్ కులాలు, తెగల సభ్యులను చేర్చాలని సేలంపూర్ ఎంపీ రామశంకర్ రాజ్‌భర్ కోరారు.

ప్రతిపక్షాలపై రాజ్యసభ చైర్మెన్ రాజకీయ విమర్శలు

రాజ్యసభలో ప్రతిపక్షాలు.. రైతుల సమస్య, ఫెంగల్ తుఫాను, అదానీ గ్రూప్‌పై ఆరోపణలు, సంభాల్ అంశంపై రూల్ 267 కింద వాయిదా తీర్మానం ఇచ్చారు. వాటిని రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ తిరస్కరించారు. దీంతో రైతుల సమస్యలపై చర్చ జరపాలనీ, తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. కొంత మంది ప్రతిపక్ష సభ్యులు ఆందోళనకు దిగారు. దీనిపై చైర్మెన్ జగదీప్ ధన్కర్ మాట్లాడుతూ.. ప్రతిపక్షాలపై రాజకీయ విమర్శలు చేశారు. గత వారం రైతుల సమస్యలపై నోటీసులు ఇవ్వలేదు కానీ ఇప్పుడు 'మొసలి కన్నీరు' అని కారుస్తున్నారని విమర్శించారు.ఆయన వ్యాఖ్యలపై విపక్షాలు తీవ్రంగా స్పందిస్తున్నాయి. ప్రతిపక్ష సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. "మీరు మీ సీట్లకు వెళ్లకపోతే, ఈ పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో నాకు తెలుసు" అని ధన్కర్ అన్నారు. 'మీరు దానిని రాజకీయం చేస్తున్నారు, మీకు పరిష్కారం అక్కర్లేదు' ధన్కర్ ప్రతిపక్షాలను ఒక రాజకీయ నేత లాగా విమర్శించారు. "మొసలి కన్నీరుతో రైతుల ప్రయోజనాలు నెరవేరవు. మీరు దానిని రాజకీయం చేస్తున్నారు. మీకు పరిష్కారాలు అక్కర్లేదు. కిసాన్ (రైతులు) మీ చివరి ప్రాధాన్యత" అని ఆయన అన్నారు. "నేను చాలా బలమైన వ్యాఖ్యలు చేస్తాను. మీరు డ్రామా సృష్టిస్తున్నారా? ఇది డ్రామా తప్ప మరొకటి కాదు" అని ధన్కర్ రెట్టింపు వ్యాఖ్యలు చేశారు. దీంతో సభలో నినాదాలు హెూరెత్తాయి. తీవ్ర గందరగోళం నెలకొన్నది.

హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్



- దేశంలోనే మొట్టమొదటి కేంద్రంగా రికార్డు
- సీఎంతో కంపెనీ ప్రతినిధుల భేటీ
- ఎంవోయూ కుదుర్చుకున్న రాష్ట్ర ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జీఎస్ఈసీ) హైదరాబాద్‌లో కొలువుదీరనుంది. బుధవారం జూబ్లీహిల్స్‌లో గల నివాసంలో గూగుల్ సీఐవో ప్రతినిధులు రాయల్ హన్సెన్, అరిజిత్ సర్కార్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ అయ్యారు. జీఎస్ఈసీ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో ఈ సందర్భంగా కంపెనీ కీలక ఒప్పందం చేసుకుంది. అనంతరం సీఎం మాట్లాడుతూ ఐటీ కంపెనీలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని అన్నారు. ప్రఖ్యాత ఐటీ కంపెనీలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మెటా సంస్థలు తమ ప్రధాన కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేశాయని గుర్తు చేశారు. గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటుతో ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సైబర్ సమస్యలకు హైదరాబాద్ కేంద్రంగా పరిష్కారాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటుతో తెలంగాణలో కొత్తగా వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు లభిస్తాయని సీఎం పేర్కొన్నారు. గ్లోబల్ హబ్‌గా మారేందుకు హైదరాబాద్‌కు అన్ని అవకాశాలున్నాయని గూగుల్ ప్రతినిధి రాయల్ హన్సెన్ ఈ సందర్భంగా కితాబునిచ్చారు. సైబర్, డిజిటల్ సెక్యూరిటీ, సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ అనుకూల ప్రాంతమని పేర్కొన్నారు. కాగా ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్‌క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలో నెలకొల్పడం ద్వారా గూగుల్ పెట్టుబడులను ఆకర్షించేందుకు వివిధ రాష్ట్రాలు పోటీ పడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. అప్పటి నుంచి హైదరాబాద్‌లో సెంటర్ ఏర్పాటు కు ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఆ చొరవతోనే కంపెనీ జీఎస్ఈసీని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిందని భావిస్తున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా మారనుంది. దేశంలో నైపుణ్యాభివృద్ధిని మెరుగుపర్చడం ద్వారా ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు మరింతగా అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ సెంటర్ పని చేయనుంది.



చెరకు టన్నుకు రూ. 4 వేలు, బోనస్ రూ.వెయ్యి ఇవ్వాలి

- యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలి
- పాత షుగర్ రికవరీ విధానం ఆధారంగా చెరకు ధర నిర్ణయించాలి : ధర్నాలో చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్నుకు ధర రూ.4,000, బోనస్ రూ.1000 అందించాలని తెలంగాణ చెరకు రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో షుగర్ కేన్ కమిషనర్ కార్యాలయం వద్ద బుధవారం చెరకు రైతులు ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చెరకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి 30వేల ఎకరాల విస్తీర్ణానికి తగ్గిపోయిందని చెప్పారు. 2014లో 11 షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్‌లో ఉంటే నేడు ఏడు షుగర్ ఫ్యాక్టరీలు రన్నింగ్‌లో ఉండి నెల రోజులు కూడా క్రషింగ్ చేసే పరిస్థితి లేదన్నారు. 2023-24 క్రషింగ్ సీజన్లో రాష్ట్రంలో 17,24,190 టన్నుల చెరకు ఏడు ఫ్యాక్టరీల్లో క్రషింగ్ అయిందని తెలిపారు. టన్నుకు రూ.1000 బోనస్ చొప్పున రాష్ట్ర ప్రభుత్వం రూ.200 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెరకు ఉప ఉత్పత్తులు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 1,000 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అందులో 20 శాతం చెరకు రైతులకు ప్రోత్సాహం కింద తిరిగి బోనస్ రూపంలో చెల్లించాలని కోరారు. చెరకు సాగుకు అవసరమైన యాంత్రీకరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెరకు ధరకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10.25 పెంచడం వల్ల దక్షిణాది రాష్ట్రాల చెరకు రైతులకు తీరని ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. 8.5 రికవరీ పద్ధతిలో ధర నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ చేసి దక్షిణాది రాష్ట్రాల ప్రభుత్వాల సహకారంతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో వ్యవసాయ ఆధారిత చెరకు పరిశ్రమలు మూతపడటంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల ఉపాధి అవకాశాలు మరింత దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీఎస్ గోపి, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్, మాదినేని రమేష్, డి. బాల్‌రెడ్డి, చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చా నరసింహారావు, తోటకూర రాజు, యనమద్ది లెనిన్, యనమద్ది రామకష్ణ, శీలం సత్యనారాయణ రెడ్డి, కళ్యాణపు కష్ణయ్య ఐనాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, మాడపాటి రాజేష్, బి. వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా ట్రాన్స్‌జెండర్లు

- ఈవెంట్స్ నిర్వహించిన పోలీస్ అధికారులు
- 58మందికి 44 మంది ఎంపిక
- రోల్‌మాడల్‌గా నిలవాలి : సీపీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

ట్రాన్స్‌జెండర్స్‌కు ప్రభుత్వం ట్రాఫిక్ విభాగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ఈవెంట్స్ నిర్వహించి 44 మందిని పోలీసు అధికారులు ఎంపిక చేశారు. సమాజానికి ట్రాన్స్‌జెండర్లు ఒక రోల్‌మాడల్‌గా నిలవాలని ఈ సందర్భంగా హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ అన్నారు. ట్రాన్స్‌జెండర్స్ కమ్యూనిటీకి సమాజంలో మంచి గుర్తింపు తీసుకురావడానికి ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండ్లను నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పోలీస్ శాఖను ఆదేశించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో దాదాపు మూడు వేల మందికిపైగా ట్రాన్స్‌జెండర్లుండగా, నగరంలో వెయ్యి మంది వరకు ఉన్నట్టు అంచనా. ఈ నేపథ్యంలో హెూంగార్డుల తరహాలో ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్స్‌గా నియమించనున్నారు. 18సంవత్సరాలు నిండి 40 ఏండ్లలోపు వారు అర్హులు. భారత పౌరులై, ఎస్ఎస్‌సీ ఉత్తీర్ణులై ఉండాలి. అలాగే, హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్థానికులై ఉండాలి. ఎత్తు 165 సెం.మీ.(ఎస్టీలకు 160 సెం.మీ) ఉండాలి. ఈ మేరకు బుధవారం గోషామహల్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో ట్రాన్స్‌జెండర్స్‌కు ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించారు. 800 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, షాట్-పుట్ పెట్టారు. ఈవెంట్స్‌లో 58 మంది ట్రాన్స్‌జెండర్లు పాల్గొనగా, 44 మంది ఎంపికయ్యారు. వీరిలో 29 మంది మహిళా ట్రాన్స్‌జెండర్లు కాగా, 15 మంది మగ ట్రాన్స్‌జెండర్లున్నారు. వీరిని ఉద్దేశించి సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. మీరు మీ కమ్యూనిటికీ, సమాజానికి ఒక రోల్ మాడల్ కావాలని సూచించారు. తెలంగాణ పోలీస్ శాఖలో మొదటి బ్యాచ్‌గా నిలుస్తారని, శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఎంపికైన వారికి ప్రత్యేక యూనిఫాంతోపాటు ప్రతి నెలా నిర్దేశించిన స్టైఫండ్ ఇవ్వనున్నారు. ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనల అమలుపై శిక్షణ ఇచ్చి విధుల్లోకి తీసుకోనున్నారు. ఇందులో భాగంగా పోలీస్ అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు సీపీ పీ.విశ్వప్రసాద్‌తోపాటు డీసీపీలు, ఏసీపీలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కవర్‌లో పసికందు తల

- సికింద్రాబాద్ కళాసీగూడలో కలకలం



నవతెలంగాణ-బేగంపేట్

ఓ ప్లాస్టిక్ కవర్‌లో అప్పుడే పుట్టిన చిన్నారి తల మాత్రమే పడి ఉండటం సికింద్రాబాద్ కళాసీగూడలో కలకలం సృష్టించింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం మహంకాళి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కళాసీగూడలోని చంద్ర ఆర్కేడ్ కాంప్లెక్స్ మెట్ల పక్కన ప్లాస్టిక్ కవర్‌లో ఓ శిశువు తల మాత్రమే కనిపించింది. దాంతో స్థానికులు వెంటనే మహంకాళి పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన పోలీసులు వచ్చి పరిశీలించగా అప్పుడే పుట్టిన శిశువు తలగా గుర్తించారు. పాప, బాబునా అనేది కూడా గుర్తించాల్సి ఉంది. అయితే ముఖంపై కుక్క గాట్లు ఉండటంతో పాటు సీసీ టీవీలో ఓ కుక్క ప్లాస్టిక్ కవర్‌ను పట్టుకుని వచ్చినట్టు దృశ్యాలు కనిపించాయి. ఆ చిన్నారి పుట్టక ముందే చనిపోయిందా, చనిపోయిన తర్వాత ఎవరైనా బయట పడేస్తే కుక్క ఎత్తుకుని వచ్చే క్రమంలో తల, మొండెం వేరైందా, లేదా ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఏదైనా దాచిపెట్టే యత్నం చేస్తున్నారా అనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం శిశువు తలను గాంధీ మార్చురీకి తరలించారు.

చేతల్లో చూపాం

(మొదటిపేజీ తరువాయి)

కొనేందుకు సర్కారు ఏమైనా బ్రోకరా? వరి వేస్తే ఉరే' అని మాట్లాడిన కేసీఆర్ గజ్వేల్‌లోని తన పొలంలో ఎకరాకు రూ.కోటి సంపాదించా? అని చెప్పారని గుర్తు చేశారు. ఏడాది సాగులోనే రూ.కోటి ఎలా సంపాదించారో తెలంగాణ రైతాంగానికి ఎందుకు చెప్పలేదన్నారు. ఆయన అసెంబ్లీకి వచ్చి విలువైన సూచనలు ఇవ్వాలన్నారు. ఇవ్వాళ వరి వేసుకున్న రైతులకు గిట్టుబాటు ధర ఇచ్చుంటే, తమ ప్రభుత్వంలాగా క్వింటాకు రూ.500బోనస్ ఇచ్చుంటే పదేండ్లలోనే తెలంగాణ సస్యశ్యామలం అయ్యేదని, బీఆర్ఎస్ ప్రభుత్వమే కొనసాగేదని అన్నారు. వాళ్లు రైతాంగాన్ని నిండా ముంచారు కాబట్టే ప్రజలు తమకు అధికారం అప్పగించారన్నారు. పదేండ్లలో స్వయం సహాయక సంఘాలను కేసీఆర్ నిర్వీర్యం చేశారని, ఆడబిడ్డ సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రజాప్రభుత్వం ఆ సంఘాలన్నింటినీ పునరుద్ధరించిందని తెలిపారు. రాష్ట్రంలోని 67లక్షల స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇచ్చి రాబోయే నాలుగేండ్లలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పారు. ఇప్పుడున్న ఐకేపీ కేంద్రాలే కాదు.. సోలార్ ఉత్పత్తి నుంచి ఆర్టీసీ బస్సులు అద్దెకు ఇచ్చేవరకూ వారికి ఉపాధి కల్పిస్తామన్నారు. మొన్నటి ఎన్నికల్లో మాకు వచ్చిన మొత్తం ఓట్లే 92 లక్షలని, వచ్చే ఎన్నికల్లో ఈ కోటి మంది ఆడబిడ్డలు ఆశీర్వదిస్తే వచ్చే ఓట్లు బోనస్‌గా మిగులుతాయన్నారు.

కాంగ్రెస్ ప్రాజెక్టుల కిందనే వరి దిగుబడి

నెహ్రూ నుంచి మొదలుకుని డాక్టర్ వైఎస్ఆర్ వరకు కాంగ్రెస్ పాలనలో కట్టిన ప్రాజెక్టులే ఇన్నేండ్లయినా బలంగా ఉన్నాయని, బీఆర్ఎస్ పదేండ్లలో కట్టిన ప్రాజెక్టులు కూలుతున్నాయని సీఎం అన్నారు. 'కాళేశ్వరం కట్టినం, కోటి ఎకరాలకు నీళ్లు ఇచ్చాం' అని చెప్పి రూ.లక్ష కోట్లు మింగారని, మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులు కూలిపోయే పరిస్థితులు కండ్ల ఎదుటే కనిపిస్తున్నాయని అన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీళ్లు లేకపోయినా కోటి 53లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి దేశంలోనే రికార్డు సృష్టించామని అన్నారు. ఈ పంటంతా కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టుల కిందనే పండిందని వివరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ తలపెట్టిన ఆదిలాబాద్‌లోని తుమ్మిడిహెట్టిని పూర్తి చేసి ఉత్తర తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని చెప్పారు.

విద్యారంగాన్నీ దెబ్బతీసిన కేసీఆర్

పదేండ్లలో ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్యారంగం వరకూ కేసీఆర్ సర్కారు దెబ్బతీసిందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా, బదిలీలు కల్పించకుండా యూనివర్సిటీలకు వీసీలు లేకుండా చేసి, ప్రొఫెసర్లనూ నియమించకుండా పేద విద్యార్థికి ఉన్నత విద్యను దూరం చేశారన్నారు. ప్రజాప్రభుత్వం వచ్చిన కొద్దికాలంలోనే యూనివర్సిటీలకు వీసీలను నియమించి, కింది పోస్టులన్నీ భర్తీ చేశామని తెలిపారు. రాష్ట్రంలో 12వేల ఉపాధ్యాయులను భర్తీ చేసి 31వేల మందికి బదిలీలు కల్పించి పాఠశాల విద్యనూ బలోపేతం చేశామన్నారు. పదేండ్లుగా డైట్ చార్జీలు పెంచకుండా కేసీఆర్ వేధిస్తే.. తమ ప్రభుత్వంలో డైట్ చార్జీలు పెంచడంతోపాటు కాస్మోటిక్ చార్జీలు సైతం 40శాతం పెంచామని గుర్తు చేశారు.

మేమిచ్చిన ఉద్యోగాలు మోడీ ఇవ్వలే..

పది నెలల కాలంలోనే 50వేల ఉద్యోగాలకుపైగా తమ ప్రభుత్వం కల్పించిందని, ఈ సభావేదిక నుంచే ఈ రోజు గ్రూప్-4 కింద 8085 ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. 14 ఏండ్లు గుజరాత్‌కు సీఎంగా ఉన్న మోడీ ఒక్క ఏడాది అయినా ఇన్ని ఉద్యోగాలు కల్పించారా? అని ప్రశ్నించారు. కనీసం దేశ ప్రధానిగా కూడా ఉద్యోగాలివ్వ లేకపోయారన్నారు. 'గత సర్కారు ఎగబెట్టిన రూ.7625కోట్ల రైతుబంధు డబ్బులు మేము ఇచ్చింది కనిపించలేదా? రూ.2లక్షల్లోపు రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో రూ.21వేల కోట్లు జమ చేసి బాకీలు మాఫీ చేసింది నిజం కాదా?.

గుజరాత్ సీఎంగా మోడీ ఏ ఒక్క రైతుకైనా రుణాలు మాఫీ చేశారా?' అంటూ ప్రశ్నించారు. దీనిపై కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ మాట్లాడగలుగుతారా? అని, ప్రత్యేక విమానం ఏర్పాటు చేసి మోడీని ఆహ్వానిస్తామని, తమ పాలనపై చర్చకు వస్తారా? అంటూ సవాల్ విసిరారు. ఈ కార్యక్రమాల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (ప్రజా సంబంధాలు, ప్రొటోకాల్) వేణుగోపాల్, ప్రభుత్వ విప్‌లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన కార్పొరేటర్

నవతెలంగాణ-హస్తినాపురం



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో వార్షికోత్సవం పూర్తి చేసుకున్న నేపథ్యంలో హస్తినాపురం డివిజన్ పరిధిలోని వార్డ్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సంవత్సర కాలంలో ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. రైతుల కోసం అనేక పథకాలను ప్రారంభించడంతో పాటు అవి అమలు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సిబ్బంది, కాంగ్రెస్ నాయకుడు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌ను కలిసిన ఎంఐఎం ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-మలక్‌పేట్



ఎంఐఎం ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నేతలు బుధవారం కమిషనర్ సీవీ ఆనంద్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలాల మాట్లాడుతూ మలక్‌పేట్ ఏరియాలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని కమిషనర్‌ను కోరారు. నగరంలో తోపుడు బండ్లు రహదారులపైకి రావడంతో సమస్య వస్తుందని వివరించారు. చిరు వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండా ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో వ్యాపారాలు చేసుకునేలా చూడాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రియదర్శిని పార్క్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -ఎల్బీనగర్

సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్క్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పార్కుల అభివృద్ధిలో ముందున్నామని చెప్పారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో పార్కుల యొక్క స్వరూపం మార్చడం జరిగింది అని తెలిపారు. దానిలో భాగంగా గత 17 సంవత్సరాల నుంచి ప్రియదర్శిని పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. ఈ అందమైన నెమలి ఆకారం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే పర్యాటకులు కూర్చోవడానికి కుర్చీలు, ఓపెన్ జిమ్స్, వాలీబాల్ అడుకోవడానికి అనువైన స్థలం, యోగ చేసుకోవడానికి యోగ సెంటర్, అత్యాధునిక మూత్రశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పార్క్‌లో మొక్కలు ఎండకుండా మరొక బోరు కూడా వేయించినట్టు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని పార్కుల్లో ఓపెన్ జిమ్స్ కూడా ఏర్పాటు చేసినట్టు చెప్పారు. పార్క్‌కు వచ్చే ప్రజలకు కంటికి ఇంపుగా ఉండే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. అలాగే



పార్క్‌కు ఎంతో మంది సందర్శకులు వచ్చి సేద తీరుతున్నారని పేర్కొన్నారు. వాకింగ్ కోసం పార్కుకు రావడం జరుగుతుందని తెలిపారు. దానికి తగ్గట్లుగా ప్రియదర్శిని పార్క్‌లో ప్రస్తుతం పూర్తి స్వరూపంను మార్చడం జరుగుతుందని గుర్తు చేశారు. పార్క్‌లో అనేక మార్పులు చేయడం జరుగుతుందని అన్నారు. పర్యాటకులు పార్కుకు రావడానికి పార్క్ ప్రవేశ ద్వారం నందు ఒక పార్కులో సందర్శకులు కూర్చోవడానికి పచ్చిక బయళ్లు కూడా నూతనంగా నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ పరిశీలనలో లింగోజిగూడ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, రాకేష్ ఠాగూర్, తోట రాజశేఖర్, భాస్కర్ గంగపుత్ర, తిలక్ రావు, జగన్నాథ్ రెడ్డి, మధుసాగర్, శ్రీకాంత్, ఆశిష్, టింకు, నరేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఇది ప్రజా ప్రభుత్వం



- కోహెడలో సమీకృత మార్కెట్ ఏర్పాటు ప్రకటన అభినందనీయం
- ప్రజాపాలనలో అభివృద్ధి మరింత వేగవంతం
- ఇందిరమ్మ రాజ్యంలో రైతన్న ఆనందం
- ఏయంసీ పాలక మండలి సమావేశంలో చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

నవతెలంగాణ అబ్దుల్లాపూర్‌మెట్

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, కోహెడ రెవెన్యూ పరిధిలో అంతర్జాతీయ మార్కెట్ ఏర్పాటుకు సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటన చేయడం అభినందనీయమని గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి అన్నారు. రైతులు, వర్తకులతో కలిసి వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం బుధవారం సమావేశం నిర్వహించారు. అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కోహెడ రెవెన్యూ పరిధిలో దాదాపు 250 ఎకరాల విస్తీర్ణంలో 2 వేల కోట్ల రూపాయలతో అంతర్జాతీయ సమీకృత మార్కెట్ (పండ్లు, కూరగాయలు, డెయిరీ ఉత్పత్తులు) ఏర్పాటు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించడం హర్షనీయమన్నారు. అంతర్జాతీయ సమీకృత మార్కెట్ ఏర్పాటుకు ఈ ప్రాంత ప్రజలు, రైతులు వర్తకులు సీఎంకు రుణపడి ఉంటామన్నారు. గత ప్రభుత్వం మార్కెట్ ఏర్పాటు చేస్తామని కాలయాపన చేసి మోసం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో అధునాతన మార్కెట్ నిర్మిస్తామన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. రైతులకు న్యాయం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. రైతు రుణమాఫీ చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికే దక్కిందన్నారు. బీఆర్ఎస్‌కు గడ్డు కాలం మొదలైందని, ఇక కేసీఆర్ ఫామ్ హౌస్ కే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. కేటీఆర్, హరీశ్ రావు డ్రామా కంపెనీ మొదలు పెట్టి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. వీరికి ప్రజలు పార్లమెంట్ ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టిన బుద్ధి రాలేదని అన్నారు. ప్రజాపాలన ప్రజా సంక్షేమం మరింత వేగవంతం చేస్తామని తెలిపారు. అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్న ఎనుముల రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావులకు పాలకవర్గం, వర్తకులు, రైతులు, ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో గడ్డి అన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ వైస్ చైర్మెన్ భాస్కర చారి, మార్కెట్ డైరక్టర్లు బండి మధుసూదన్



రావు, జైపాల్ రెడ్డి, అంజయ్య, రఘుపతి రెడ్డి, గణేష్ నాయక్, నరసింహ, నవరాజ్, గోవర్ధన్ రెడ్డి, వెంకట్ గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించండి

సీఐటీయూ మండల కన్వీనర్ శేఖర్ యాదవ్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని బాలాపూర్ మండల సీఐటీయూ కన్వీనర్ శేఖర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహేశ్వరం నియోజకవర్గం సీఐటీయూ ఆధ్వర్యంలో బాలాపూర్ మండల కేంద్రం నుంచి ఆశా వర్కర్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. ప్రజలకు మాయ మాటలు చెప్పి సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చారని అన్నారు.



ఆఫీసుకు బాలాపూర్ మండల కన్వీనర్ శేఖర్ యాదవ్, మండల ఆశా వర్కర్ ప్రధాన కార్యదర్శి భాగ్య ఆధ్వర్యంలో బుధవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఈ ర్యాలీలో ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ - మలక్‌పేట్



మలక్‌పేట్ నియోజకవర్గంలోని సైదాబాద్ డివిజన్ ఎస్బీహెచ్ కాలనీలో రూ.14.5లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే బలాల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి.. ఆ ప్రాంత వాసులకు ఇబ్బంది లేకుండా చూడాలని సూచించారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని తెలిపారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి చిన్నపాటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రానున్న కాలంలో నియోజకవర్గంలో అధ్వాన్నంగా ఉన్న రహదారులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ అధికారులు, శానిటైజేషన్ అధికారులు, డెవలప్మెంట్ ఆఫీసర్ ఏఈ వెంకన్న, డబల్ యు ఐ రాజ్ కుమార్, జీప 2 కాలనీవాసులు, ఎస్బీహెచ్ కాలనీ వాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ 7వ వార్డులో ఎనిమిది లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డిలు బుధ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ రాజు మాట్లాడుతూ నూతనంగా చేపట్టే సీసీ రోడ్డు ఎక్కువ కాలం ప్రజలకు సర్వీస్ ఇచ్చే విధంగా, ఎక్కడ క్వాలిటీ లోపించకుండా పనులు చేపట్టాలన్నారు. అందుకు ఇంజనీరింగ్ అధికారులు తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. దశల వారీగా మున్సిపల్ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మౌలిక వసతుల కల్పన కోసం మరిన్ని నిధులు వెచ్చించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ దండెం కృష్ణారెడ్డి, పసుల రాజేందర్, కో-ఆప్షన్ సభ్యులు కలీం, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో నేవీ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హయత్‌నగర్

డిగ్రీ కళాశాలలో నేవీ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి ఎన్‌సీసీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1971వ సంవత్సరంలో భారత్-పాక్ యుద్ధంలో భాగంగా కరాచీ నౌకాశ్రయంపై భారత నావికాదళం రాత్రి సమయంలో జరిపిన మెరుపు దాడిని ఆపరేషన్ ట్రైడెంట్ అంటారని అన్నారు. దీనికి స్మరణగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన నేవీ డేను నిర్వహిస్తారని గుర్తుచేశారు. కళాశాలలో మీరు పొందే ప్రాథమిక సైనిక శిక్షణ ద్వారా భారత నౌకా దళంలో ఉద్యోగ అవకాశాలను, ఉన్నత విద్యా అవకాశాలను సైతం పొందవచ్చని తెలియజేశారు. కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డా. బకరం నరసింహ మాట్లాడుతూ..ఎన్‌సీసీ క్రమశిక్షణకు మారుపేరు అని తెలియజేస్తూ భారత సమాజానికి మీ క్రమశిక్షణ ఒక దిక్సూచి లా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ ఎ.యాదయ్య, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



అసిత్ కుమార్ సాహుకు సన్మానం

నవతెలంగాణ- నాగోల్

నాగోలు డివిజన్ బండ్లగూడలోని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కార్యాలయాన్ని మొదటిసారిగా సౌత్ రీజియన్ డైరెక్టర్ జనరల్ అసిత్ కుమార్ సాహు బుధవారం పరిశీలించారు. ఈ మేరకు జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మెన్ ఆధార్ మహేష్, రీజినల్ కార్యదర్శి మధిర సత్యనారాయణలు అసిత్ కుమార్ సాహును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. తర్వాత జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియాలో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తెస్తూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జీఎస్ఐలోని



బండ్లగూడ ఉన్న ఆడిటోరియం శిథిలావస్థలో ఉందని, మరమ్మతులు చేపట్టాలని, అలాగే గత 20 సంవత్సరాలుగా ఒకే పోస్ట్, క్యాడర్‌లో ఉన్న హిందీ ఆఫీసియల్ లాంగ్వేజ్ పోస్టులను ఉద్యోగులకు, పదోన్నతి రావడం లేదని, క్యాడర్ రివ్యూ ద్వారా వారికి పదోన్నతిలను కల్పించాలను కోరారు. జీఎస్ఐలో స్టోర్స్ స్ట్రీమ్స్ యొక్క పోస్టు లను తగ్గించడం వల్ల, స్టోర్స్ స్ట్రీమ్ వారికి ప్రామోషన్స్ రావడం లేదని మెమోరాండంలో పేర్కొన్నారని తెలిపారు. వీరికి క్యాడర్ రివ్యూలో పోస్టులను పెంచి పదోన్నతులను కల్పించాలను కోరారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న ఎల్ఓ ఎస్‌సి, ఎస్‌టి మీట్‌ను త్వరలో నిర్వహించాలని వినతి పత్రంలో కోరారు. జీఎస్ఐ డైరెక్టర్ జనరల్ ఆసిత్ కుమార్ స్పందిస్తూ అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయస్ అసోసియేషన్ చైర్మెన్ ఆదర్ల మహేష్, రీజినల్ కార్యదర్శి మధిర సత్యనారాయణ, ఏడిజి అండ్ ఎచ్ ఓ డి ఘటభాజే, డైరెక్టర్ అండ్ హెడ్ అఫ్ ఆఫీస్ హర్మోహన్ మిషరా, వైస్ చైర్మెన్ బి. శ్రీనివాస రావు, బి. ఆనంద్ కుమార్, ఎ. మేఘరాజ్, బి. ప్రభాకర్, జి. ప్రకాష్ రావు, బి. కె అమర్నాథ్, దేవయ్య నాయుడు, అనిల్ కుమార్ బి.నరేష్ తదితరాలు పాల్గొన్నారు.

ఢిల్లీ బీసీ సదస్సును విజయవంతం చేయండి



బీసీ డాక్టర్స్ ఫోరం కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-హయత్‌నగర్

బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఆధ్వర్యంలో ఢిల్లీలో ఈ నెల 11,12న జరుగు బీసీల జాతీయ సెమినార్, ధర్నాను విజయవంతం చేయాలని బీసీ డాక్టర్స్ ఫోరం కన్వీనర్ డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల సమర శంఖారావం పేరిట ఢిల్లీలో జరుగు సదస్సు, ధర్నాకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఎల్బీనగర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద పలువురు బీసీ నేతలతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జరుగనున్న జనగణనలో కులగణన చేపట్టాలని, ఇతర సామాజిక సమస్యలపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న సదస్సును విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేపట్టిన విధంగానే కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేపట్టాలని కోరారు. అనంతరం సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఓబీసీల సమస్యల పరిష్కారం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేందుకు దేశ రాజధాని ఢిల్లీలో 11, 12వ తేదీల్లో జరిగే బీసీల సమర శంఖారావంను దేశంలోని బీసీ ఎంపీలు, అన్ని రాజకీయ పార్టీల బీసీ నేతలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ జస్టీస్ పార్టీ ఇంచార్జి కేవీ గౌడ్, జాతీయ స్పోక్స్ పర్సన్ కొండల్ గౌడ్, నేషనల్ ఓబీసీ జేఎస్ చైర్మెన్ వేణు, తెలంగాణ ఓటర్ల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు ఘోర శ్యాంసుందర్ గౌడ్, డీసీసీ స్పోక్స్ పర్సన్ బొంగు వెంకటేష్ గౌడ్, బీసీ విద్యార్థి నేతలు పూలే యువజన సంఘం అధ్యక్షులు మేడిగా శ్రీధర్, స్వామి కుమ్మరి, బీసీ యువజన నేతలు మాకం శ్రీను, నేత బద్రి తదితరులు పాల్గొన్నారు.

అన్నదానాలు చేసేందుకు ముందుకు రావాలి

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్



అనాథ ఆశ్రమాలల్లో అన్నదానాలు చేసేందుకు దాతలు మానవతా హృదయంతో ముందుకు రావాలని మేయర్ పారిజాత నర్సింహారెడ్డి కోరారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్‌గుల్‌లోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో ఉప్పల్‌కి చెందిన మేకల శేఖర్ రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ... మానవతా హృదయంతో మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలోని అనాథలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కుటుంబ సభ్యులు మేకల కళావతి, చిగిరింత రాంమోహన్ రెడ్డి, నాయకులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, సుభాన్ యాదవ్, అమృతనాయుడు, దిండు శ్రీనివాస్ గౌడ్, గిరి ముదిరాజ్, భాను తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ సుల్తాన్‌పూర్ టౌన్ షిప్ కాలనీ, 14వ డివిజన్ ఎఎంఆర్ టౌన్‌షిప్ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ బాలు నాయక్‌లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం ఎంతో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈలు జ్యోతి రెడ్డి, నర్సింహ రాజు, ఏఈ వినీల్ గౌడ్, నాయకులు మాజీ సర్పంచ్ బొర్ర జగన్ రెడ్డి, నాయకులు జెనిగే శ్రీనివాస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



నేడు చలో బస్సు భవన్

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆమనగంటి వెంకన్న



నవతెలంగాణ-హయత్‌నగర్

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ నేడు (గురువారం) మధ్యాహ్నం 2:00 గంటలకు జేఏసీ ఆధ్వర్యంలో చలో బస్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఆమనగంటి వెంకన్న తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు సవరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు పది సంవత్సరాల పాటు పే స్కేల్ చేయకుండా పనిభారాలు విపరీతంగా పెంచి నరకయాతనకు గురిచేసిందని, ఆర్టీసీ కార్మికులు వారి కుటుంబ సభ్యులు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిలబడి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీవ్రంగా కృషి చేసిన విషయం ముఖ్యమంత్రికి తెలుసు అని గుర్తుచేశారు. కార్మిక వర్గం మొత్తం వారి ప్రభుత్వం (కాంగ్రెస్)పై కోటి ఆశలతో ఎదురుచూస్తుందన్నారు. డిసెంబర్ 9న సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కార్మికులంతా కోరుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకాన్ని కూడా విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వానికి మంచి పేరు తేవడంలో ఆర్టీసీ కార్మికుల కృషి ఎంతో ఉన్నదని గుర్తుచేశారు. ఇప్పటికైనా ఆర్టీసీని వెంటనే ప్రభుత్వంలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నామన్నారు.

బాలాపూర్ మండల యూటీఎఫ్ అధ్యక్ష, కార్యదర్శులుగా జోయల్, మాల్యా నాయక్

నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులుగా జోయల్, ప్రధాన కార్యదర్శిగా మాల్యా నాయక్‌లు ఎన్నికయ్యారు. బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కిషన్ చౌహాన్, శంకర్ నాయక్‌లు ఎన్నికల అధికారులుగా వ్యవహరించగా.. ఎన్నికల పరిశీలకులుగా కే.గోపాల్ నాయక్ వ్యవహరించారు. ఈ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన మండల మహాసభకు రంగారెడ్డి జిల్లా టీఎస్‌యూటీఎఫ్ కే.గోపాల్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టపర్చాలన్నారు. విద్యార్థుల సమగ్రాభివృద్ధితో పాటు ఉపాధ్యాయ శ్రేయస్సు కోసం యూటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచటానికి ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. అనంతరం బాలాపూర్ మండల యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జోయల్, ఉపా అధ్యక్షులుగా జంగయ్య, మహిళా ఉపాధ్యక్షురాలుగా జ్యోతి, ప్రధాన కార్యదర్శిగా అర్.మాల్యా నాయక్, కోశాధికారిగా స్వామి, బాలాపూర్ కాంప్లెక్స్ కన్వీనర్‌గా శ్రీరాం, నాదర్‌గుల్ కాంప్లెక్స్ కన్వీనర్‌గా లక్ష్మయ్య, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా శ్రావణ్ కుమార్, సోషల్ మీడియా కన్వీనర్‌గా శివ జ్యోతి, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





అంగన్వాడి కేంద్రంలో యూనిఫామ్స్ పంపిణీ

- ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి సీడీపీఓ స్వాతి



నవతెలంగాణ-జవహర్‌నగర్

తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా జవహర్ నగర్ బీజేఆర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలకి నూతనంగా తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన యూనిఫామ్స్ మహిళా శిశు సంక్షేమ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి స్వాతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ దనలక్ష్మి, సీనియర్ రిటైర్డ్ ఉద్యోగి కమలాకర్, టీచర్ వనజాక్షి, మహిళలు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి డివిజన్ శ్రీకృష్ణ నగర్‌లో దాదాపు రూ.8.3 లక్షల వ్యయంతో జరగబోతున్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా దాదాపు రెండు ఏండ్లుగా పెండింగ్‌లో ఉన్న పని జరుగుతునందుకు కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారని, నాణ్యతతో పనులు పూర్తి చెయ్యాలని అధికారులకు శ్రవణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవీన్, సూపెర్వైజర్ నాగార్జున, దుర్గాప్రసాద్, సంజీవ్, మధు, లక్ష్మినాయరాయణ, రాము యాదవ్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.641



'ఎన్.బాల మల్లేష్ ఆశయాలను కొనసాగించాలి'

నవతెలంగాణ-అల్వాల్

కామ్రేడ్ ఎన్.బాల మల్లేష్ ఆశయాలను కొనసాగిస్తామని ఏఐటియూసీ అల్వాల్ పట్టణ సమితి, మున్సిపల్ అల్వాల్ పట్టణ సమితి ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు అల్వాల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట కామ్రేడ్ బాల మల్లేష్ గారి సంతాప సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.రవిచంద్రన్ మాట్లాడుతూ.. కామ్రేడ్ బాల మల్లేష్ విద్యార్థి దశ నుండి పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి వరకు ఎదిగి, పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేశారని తెలిపారు. ఆయన అకాల మృతి కార్మిక ఉద్యమానికి తీరని లోటని వ్యాఖ్యానించారు. అనగారిన వర్గాల హక్కుల పోరాట సమితి నాయకుడు సీఎల్. యాదగిరి మాట్లాడుతూ.. బాల మల్లేష్ విద్యార్థి దశ నుండి అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర పార్టీ స్థాయికి ఎదగడం ఈ ప్రాంత ప్రజలకు గర్వకారణమన్నారు. ఈ సంతాప సభలో ఐసీడీఎసి మేడ్చల్ జిల్లా సమితి నాయకుడు జి.మహేందర్, డీఎన్ శేఖర్, సయ్యద్ కౌసర్, జల్లి తిరుపతి, కే శ్రీనివాస్, బి ఐ శ్రీనివాస్, డి నాగేష్, పి పద్మారావు, జి రాజుతో పాటు కార్మికులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



ఘనంగా మున్సిపల్ చైర్‌పర్సన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి దీపికా నర్సింహ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నాగిరెడ్డి, కౌన్సిలర్లు ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి, తుడుం గణేష్, కౌడే మహేష్‌లు పూలగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ యువ నాయకులు లవంగు రాకేష్ వంజరి, బట్టు మధు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవతెలంగాణ-జవహర్‌నగర్



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన జవహర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం వికలాంగుల కాలనీలోని ఓపెన్ గ్రౌండ్ వద్ద సుమారు 30 నుంచి 35 ఏండ్లు గల ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడు. ఈ సమాచారం అందగానే వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతుని అనవాలు నలుపు రంగు టీ షర్టు, బ్లూ కలర్ నైట్ ప్యాంటు వేసుకొని, రెండు కాళ్ళ మీద పాత కమిలిన గాయాలు, కుడి చేయి మీద లక్ష్మీ అనే పేరు తెలుగులో ఎంఆర్ అనే పేరు ఉన్నట్టు గుర్తించారు. అతని తల వెనుక భాగంలో గాయం ఉన్నదని, గ్రౌండ్లో నిద్రపోతున్నప్పుడు ఏదైనా వాహనము తల మీద నుండి పోవడం వల్ల చనిపోయి ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఇట్టి వ్యక్తిని గుర్తుపట్టిన వారు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగించుకోవాలి

- మాజీ సర్పంచ్ కమరం కృష్ణారెడ్డి
- అలియాబాద్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-శామీర్‌పేట

ఉచిత వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని అలియాబాద్ మాజీ సర్పంచ్ కమరం కృష్ణారెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం శామీర్ పేట మండలంలోని అలియాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మెడిసిటీ హాస్పిటల్ వారు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు వినయ్, షాకీర్, సుచరిత, నిఖిత, నవ్య మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సత్యనారాయణ, శేఖర్ బాబు, రాకేష్ సాయి సుకేష్, మానస తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్‌లో అర్యన్ అత్యుత్తమ ప్రదర్శన

నవతెలంగాణ-బోడుప్పల్

బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి హిమగిరి కాలనీకి చెందిన అర్యన్ బోడుప్పల్ కార్పొరేషన్ వేదికగా జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. ఈ మేరకు బోడుప్పల్ ఎస్కేఎన్ క్రికెట్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించిన మ్యాచ్‌లో విజయానంద్ టీంతో జరిగిన మ్యాచ్‌లో సత్యం కోల్ట్స్ తరుపున బౌలింగ్‌లో ఆరు వికెట్లు, బ్యాటింగ్‌లో 47 పరుగులు రాణించాడు. ఈ సందర్భంగా అర్యన్ కోచ్, అతను చదువుతున్న మేడిపల్లి సేజ్ స్కూల్ యాజమాన్యం, అర్యన్ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అర్యన్ మరింతగా రాణించాలని ఆకాంక్షించారు.



ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూసేకరణ..





- పారంభమైన ప్రక్రియ
- ఐటీఐ ఎమ్ఆర్ కృష్ణ గ్రౌండ్‌లో గ్రామసభ

నవతెలంగాణ-అల్వాల్

రాజీవ్ రహదారిపై ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ మేరకు సిద్దార్థ వినయ్ విద్య నికేతన్ ఐటీఐ ఎమ్ఆర్ కృష్ణ గ్రౌండ్‌లో గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుమార్, అల్వాల్ ఎమ్మార్వో రాములుతో కలిసి పాల్గొన్నారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుమార్ అల్వాల్ వాసులతో మాట్లాడుతూ.. ప్రాథమిక సర్వే ప్రకారం అల్వాల్లో 108, లోతుకుంటలో 28 ప్రభావిత భవనాలను గుర్తించినట్టు తెలిపారు. కాగా ప్రభుత్వం నిర్దేశించిన భూసేకరణ చట్టాల ప్రకారం ప్రభావిత మందికి సరైన పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు లేదా సమస్యలు ఉంటే, జనవరి 17 తేదీ వరకు తనకి వినతిపత్రాలు సమర్పించాలని కోరారు.

భూ నిర్వాసితులు ఆందోళన: ప్రభుత్వం 200 ఫీట్ల భూమిని సేకరించాలని నిర్ణయించినప్పటికీ, భూ నిర్వాసితులు 100 ఫీట్లకు మాత్రమే ఒప్పుకుంటున్నారు. ముఖ్యంగా సత్య కాంప్లెక్స్ అల్వాల్‌లో 126 ప్లాట్లు ఉన్నాయి. ఈ పరిస్థితి కొనసాగితే రోడ్డును పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా ఎంకరోచ్మెంట్ లను తొలగించి, అవసరమైతే భూసేకరణ చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో సుధాకర్ సాయిబాబా, జేఏసీ కన్వీనర్ సతీష్ గుప్తా, రమా పతి రావు, రాఘవేంద్ర, స్థానిక నివాసులు పాల్గొన్నారు.

అంజమ్మ మృతి సీపీఐ(ఎం)కు తీరనిలోటు

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డీజీ నర్సింహారావు

నవతెలంగాణ-జవహర్‌నగర్



అంజమ్మ మృతి సీపీఐ(ఎం)కి జ్యోతి కాలనీ వాసులకు తీరనిలోటని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజీ నర్సింహారావు అన్నారు. బుధవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దావత్ నాగేష్ సతీమణి అంజమ్మ మృతికి పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నేతలతో కలిసి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలతో నివాళులు అర్పించారు. విప్లవ జోహార్లు తెలియజేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాలాజీనగర్, జ్యోతి కాలనీ లోని తన నివాసంలో గత ఆరు ఏండ్లుగా తీవ్ర అనారోగ్యంతో బాదపడుతూ అంజమ్మ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. సీపీఐ(ఎం) రాజకీయ విశ్వాసాలకు, ఆచరణకు అండగా భర్త నాగేష్‌తో పాటు కలిసి అంజమ్మ అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని తెలిపారు. మద్యపానంకు వ్యతిరేకంగా పోరాడి కాలనీలో వెలసిన ప్రభుత్వ సారా, కల్లు దుకాణాలను ఎత్తివేయించారన్నారు. కార్మికులు, చిరు ఉద్యోగులు విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను చూసి ఆర్టీసీ బస్సు సౌకర్యం కొరకు కాలనీ వాసులను సంఘటిత పరిచి, ఐద్వా నాయకత్వన పోరాటం కొనసాగించి, బస్సును కాలనీకి రప్పించిన ఘనత అంజమ్మకే దక్కుతుందని కొనియాడారు. సీపీఐ(ఎం) ఏర్పాటు చేసే రాజకీయ శిక్షణా తరగతులలో వాలంటరీ సభ్యురాలిగా చురుకుగా పాల్గొనేవారని గుర్తుచేస్తు అంజమ్మ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోమటి రవి, జి.శ్రీనివాస్, టి.రాంచందర్, సీహెచ్ యాదయ్య, సరిత, ప్రజా నాట్యమండలి రాంచందర్, ఐద్వా మాదవి, విజయక్క, సీఐటీయు శివన్నారాయణ, సీపీఐ(ఎం) దశరథ, దర్శనం యాదగిరి, బీఎస్పీ బిర్రు యాకస్వామి, టీడీపీ చెన్నాపురం యాదగిరి తధితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) మూడో మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కాప్రా

డిసెంబర్ 7,8 తేదీలలో ప్రగతి నగర్‌లో నిర్వహించే సీపీఐ(ఎం) మేడ్చల్ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రికను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ కార్యదర్శి జి.శ్రీనివాసులు మాట్లాడుతూ..సీపీఐ(ఎం) మూడు ఏండ్ల కాలంలో నిర్వహించిన పోరాట కార్యకలాపాలను సమీక్షించుకొని రాబోయే మూడు ఏండ్లకు పార్టీ విస్తరణ, పునాది కొరకు ప్రజా పోరాటాలను రూపొందిస్తారన్నారు. అదేవిధంగా జిల్లా అభివృద్ధికి ప్రభావితం చేసే దాదాపు 15 అంశాల పైన తీర్మానాలను రూపొందించి వాటి అమలు కొరకు రాబోయే మూడు ఏండ్ల కాలంలో ఒక ప్రణాళికను తయారు చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా డిసెంబర్ 7వ తేదీన ఉదయం 9 గంటలకు ప్రగతి నగర్‌లో భారీ ర్యాలీతో సభ ప్రారంభమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ ర్యాలీలో పార్టీ సభ్యులు సానుభూతిపరులు శ్రేయోభిలాషులు ప్రజలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.శ్రీనివాస్, ఆఫీస్ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, కాప్రా సర్కిల్ కమిటీ సభ్యులు సిహెచ్. ప్రసాద్, పార్టీ నాయకులు సీహెచ్. దేవి రెడ్డి, జివి రావు తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నగర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం
- మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ శ్రీనివాస్
- ప్రతి డివిజన్‌కూ రూ. 10 లక్షలు కేటాయింపు



నవతెలంగాణ-జవహర్‌నగర్

నగర అభివృద్యే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మేయర్ శాంతి కోటేష్ గౌడ్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నగర అభివృద్ధికై 2.80 కోట్లతో ప్రతి డివిజన్ 10 లక్షలు చొప్పున కేటాయించారు. బోర్ మోటర్స్ రిపేర్లకు 6 లక్షలు నగర పాలక సంస్థ నుండి, శానిటేషన్ సిబ్బందికి సామాగ్రి, యూనిఫామ్స్ కొనుగోలుకు15 లక్షలు 15వ ఫైనాన్స్ నిధులు చెల్లించాలని తీర్మాణం చేశారు. ప్రత్యేక నిధులు తీసుకువచ్చి నగరం లో మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు మేకల కావ్య, బింగి లావణ్య సతీష్ గౌడ్, బల్లి రోజా శ్రీనివాస్, శారద మనోహర్ రెడ్డి, చింతల ప్రేమల శ్రీనివాస్, లక్ష్మీ కృష్ణ గౌడ్, మేక లలిత యాదవ్, ఆలూరి సంగీత రాజశేఖర్, జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, కారింగుల నిహారిక గౌడ్, మున్సిపల్ సిబ్బంది, రెవెన్యూ అధికారులు, వాటర్ బోర్డు, ఎలక్ట్రిక్ డిపార్టెంట్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో వనభోజనాలు

నవతెలంగాణ-బోడుప్పల్



చెంగిచెర్ల ఆర్టీసీ డిపోలో కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాలు డిపో మేనేజర్ కే.కవిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్టీసీ ఉద్యోగస్తులందరూ ఈ కార్యక్రమానికి వారి భాగస్వాములతో కలిసి హాజరయ్యారు. ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాల మేరకు రుచికరమైన వంటకాలు తయారు చేయించి ఉద్యోగులతో కలిసి డిపో మేనేజర్ సహా పక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా డీఎం కే. కవిత మాట్లాడుతూ.. ఉద్యోగుల సమిష్టి సహకారము, సమన్వయం, అంకితభావంతో ఆర్టీసీ సంస్థ ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఆర్టీసీ సంస్థను లాభాల్లోకి తీసుకురావడానికి సంస్థలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి కష్టపడి సమన్వయంతో పని చేయడమే కారణమన్నారు. మరింత పట్టుదలతో, సమన్వయంతో పని చేస్తేనే సంస్థ మనుగడ సాధిస్తుందని చెప్పారు. ఆర్టీసీ సిబ్బంది ఉద్యోగులతో పాటు వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న వారి భాగస్వాముల సహకారాన్ని గుర్తించి ఆహ్వానం మేరకు కార్తీకమాస వనభోజన వేడుకలకు భార్యాభర్తలిద్దరూ కలిసి హాజరు కావటంతో వారిని అభినందించారు. సహా పక్తి బోజనాలతో ఆయా కుటుంబాల మధ్య స్నేహపూర్వక బంధం ఏర్పడుతుందని ఆమె పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు వారి భర్తలు అందించే సహకారం, పురుష ఉద్యోగులు అయితే వారి భార్యలు సమయానుకూలంగా సకాలంలో విధులకు వెళ్లే విధంగా ఉద్యోగులకు కావలసిన సౌకర్యాలు కల్పించడం వల్లనే సకాలంలో విధులకు హాజరై ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకురావడానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఉద్యోగులు ఆట పాటల మధ్య ఆనందోత్సవాలతో సంబురాలు జరుపుకున్నారు. ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. క్రీడలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉన్నంతలో కొంత సహాయం చేయాలి

- కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాప్రా డివిజన్ సాయి బాబా నగర్‌లో నివాసం ఉంటున్న రూపాదేవికి సహాయం చేసిన ప్రదీప్‌ని అభినందించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్టల నాగరాజు. మల్కాజిగిరి మైనంపల్లి హనుమంతరావు అడుగు జాడలలో నడుస్తూ, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ బాబు చేస్తున్న సేవా కార్యక్రమాల స్ఫూర్తితో మానవతా దృక్పథంతో ఉండాలన్నారు. రూపాదేవి కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతుందని, స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకొని ప్రదీప్, రూపాదేవి కుటుంబానికి ఒక నెలకు సరిపోయే నిత్యావసర సరుకులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో, పేద ప్రజలకు, నిరుపేద విద్యార్థులకు తమకు తోచిన సహాయం చేస్తూ, వారికి మనం ఒక భరోసాను కల్పించి, అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఎస్ఆర్ గ్రూపు సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఆంకుశ్

నవతెలంగాణ-నేరేడ్‌మెట్



హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నేషనల్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ ఆంకుశ్ నియమించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆల్ ఇండియా నేషనల్ అధ్యక్షులు ఫౌండర్ అడ్వకేట్ అయ్యప్ప, తెలంగాణ స్టేట్ అధ్యక్షులు మోమిన్ బాషా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఆంకుశ్ మాట్లాడుతూ.. నన్ను నమ్మి బాధ్యతను అప్పగించిన నేషనల్ అధ్యక్షులు అయ్యప్పకి, తెలంగాణ స్టేట్ అధ్యక్షులు భాషాకి కృతజ్ఞతలు తెలియజేశారు. సంస్థ అభివృద్ధి కొరకు ప్రజాసేవకు కృషి చేస్తానని తెలిపారు.

గొర్రెలకు పీపీఆర్ టీకాలు వేయించాలి

- మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్

నవతెలంగాణ-మేడ్చల్



గొర్రెల పెంపకందార్లు పారుడు రోగానికి నివారణగా పీపీఆర్ టీకాలు వేయించాలని మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోసాయిగూడ గ్రామంలో గొర్రెలకు పీపీఆర్ టీకాలు వేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గొర్రెల పెంపకందార్లు గొర్రెలకు పారుడు రోగం రాకుండా ఉండడానికి తప్పనిసరిగా పీపీఆర్ టీకాలు వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పశు వైద్యుడు కురుమూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రేగు రాజు, మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామిడి శశిధర్ రెడ్డి, నాయకులు యూసుఫ్, సాయికిరణ్, గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.

సైనిక్‌పురి పెట్రోల్ స్టేషన్‌లో బీ-కేఫ్ ఔట్ లెట్ ప్రారంభం



నవతెలంగాణ-కాప్రా

భారత్ పెట్రోలియం కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సైనిక్ పురిలోని భారత్ పెట్రోల్ బంక్‌లో నూతనంగా బి-కేఫ్ ఔట్ లేట్‌ను ప్రారంభించారు. సౌత్ వింగ్ రిటైల్ హెడ్ రవి సహాయ్, తెలంగాణ స్టేట్ హెడ్ నితిన్ సెల్యూకర్, టీం మేనేజర్ గురురాజ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ.. వినియోగదారుల సౌకర్యార్థం తెలుగు రాష్ట్రాల్లోనే మొదటి సారిగా ఇక్కడ బీ-కేఫ్ ఔట్ లెట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఇది ఇండియాలో మూడవ కేఫ్ అన్నారు. నాణ్యతకు మారు పేరు బీపీసీఎల్ అన్నారు. నగరంలో మరిన్ని బీ-కేఫ్ ఔట్ లెట్‌లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

బండి పద్మ జ్ఞాపకార్థం మున్సిపల్ సిబ్బందికి స్టీల్ ప్లేట్లు పంపిణీ



నవతెలంగాణ-శామీర్‌పేట్

తూంకుంట మున్సిపల్ కేంద్రానికి చెందిన సివిల్ ఇంజినీర్ బండి పద్మ జ్ఞాపకార్థంకి అమె కుమారుడు మోహిత్ కుమార్ యాదవ్ బుధవారం మున్సిపల్ సిబ్బందికి స్టీల్ ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన తల్లి గత సంవత్సరం డిసెంబర్ 4న ఆకస్మికంగా మరణించారని అమె 15 ఏండ్లకు పైగా సివిల్ ఇంజినీర్‌గా తన సేవలను శామీర్‌పేట్ మండలంలో నిర్వహించారని తెలిపారు. తన తల్లి మృతి చెంది ఏడాది అయ్యిందని మొదటి వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం సుమారు 60వేల రూపాయల స్టీల్ ప్లేట్లు తూంకుంట మున్సిపల్ సిబ్బందికి అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి తూంకుంట మున్సిపల్ కమీషనర్ వెంకట గోపాల్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ బొల్లబోయిన చంద్రశేఖర్ యాదవ్, నాయకులు రాజ్ పుత్ భరత్ సింగ్, తూంకుంట రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజాపాలన సంబరాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 132 జీడిమెట్ల డివిజన్ 126 జగద్గిరి గుట్ట డివిజన్‌లో ప్రజాపాలన సంబరాల్లో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు. ప్రజాపాలన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నేత కొలన్ హన్మంతరెడ్డి, నర్సారెడ్డి భూపతి రెడ్డిలతో కలిసి జెండా ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గంలోని పలువురు మున్సిపల్ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం పూర్తయిన సంద ర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకెళ్లనుందన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకత్వం సంక్షేమ పథ కాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రశ్నిస్తే అక్రమ కేసులా..?



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గండి మైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్ రావు పై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంవత్సర కాలంలో 420 అబద్ధపు హామీలు, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి, ప్రజలను మోసం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమని ప్రశ్నిస్తే.. రేవంత్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెడుతున్నారు. ఎలాంటి ఆధారాలు లేకుండా మాజీ మంత్రి హరీశ్‌రావు కేసులు నమోదు చేయడం సరి కాదు. ఎఫ్ఐఆర్ నమోదు చేసే ముందు అవతలి వ్యక్తి ఎవరూ వారి చరిత్ర ఏంటి, విశ్వసనీయత ఏంటీ అని పోలీసులు ఆలోచించాలి. చక్రదర్‌గౌడ్ అనే చీటర్ వెళ్లి కేసు పెడితే.. ఎలాంటి ఆధారాలు లేకున్నా హరీశ్ రావు లాంటి వ్యక్తిపై కేసు నమోదు చేస్తారా..! మేము కూడా కేసులు పెడతాం.. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా అని ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గం లోని కొండారెడ్డిపల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తన చావుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన సోదరులే కారణం అని నోట్ రాసిపెట్టి ఆత్మహత్య చేసుకున్నాడు. కానీ పోలీసులు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. లగచర్లలో గిరిజనులను ఇబ్బందులకు గురిచేసిన ముఖ్య మంత్రి సోదరుడు తిరుపతిరెడ్డిపై పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను బుల్డోజర్లు ఎక్కిస్తాం అని అంటున్నా పోలీసులు కేసులు నమోదు చేయడం లేదు. 100 రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే కాదా... రైతు రుణమాఫీ, రైతుబంధు, వృద్ధులకు, వికలాంగులు పింఛన్, మహిళలు 2500, నిరుద్యోగులకు భృతి, 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. అవన్నీ ఎందుకు ఇవ్వడం లేదని.. మాజీ మంత్రి హరీశ్ ప్రశ్నిస్తే.. వాటికి సమాధానం చెప్పలేక, తప్పుడు కేసులు పెడుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే.. సమాధానం చెప్పలేకనే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. తక్షణమే మాజీ మంత్రి హరీశ్ రావుపై పెట్టిన బూటకపు కేసును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. అనంతరం డిసెంబర్ 9న గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టాపనకు జరుగుతున్న పనులను సందర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

7న బంద్‌ను జయప్రదం చేయాలి



- ఆటో టాక్సీ, డ్రైవర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం
- సీఐటీయూ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

డిసెంబర్ 7వ తేదిన ఆటో, క్యాబ్, వ్యాన్ రాష్ట్రవ్యాప్తంగా బంద్ సందర్భంగా.. సీఐటీయూ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..ఈఎస్ఐ చౌరస్తాలో బుధవారం బంద్ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ఆటో, ట్యాక్సీ, క్యాబ్ డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుచేయలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆటో, క్యాబ్, డ్రైవర్లు బంద్‌ను విజయవంతం చేయాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చలో హైదరాబాద్‌కు వేలాదిగా తరలి రావాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆటో క్యాబ్ డ్రైవర్లకు అధికారంలోకి రాగానే సంవత్సరానికి రూ.12000 ఇస్తామని ప్రకటించడం జరిగింది. అదేవిధంగా ఆటో మోటారు రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. నష్టపోయిన డ్రైవర్లను ఆదుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి, రవాణాశాఖ మాత్యులు పలు సందర్భాలలో చెప్పడం జరిగింది. అయినా గత 12 నెలలు గడుస్తున్న ఆదుకున్న దాఖలాలు లేవు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఆటో డ్రైవర్ల జీవనోపాధి దెబ్బ తినడం వలన చాలామంది డ్రైవర్లు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. నష్టపోయిన డ్రైవర్లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో మీటర్ చార్జీలు పెంచాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ నగరంలో కొత్త ఆటో పర్మిట్లు ఇవ్వాలి. ఓలా , ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడిపిస్తున్న టూవీలర్లను నిషేధించాలి. ఆటోలకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలన్నారు. యాక్సిడెంట్ బీమాను రూ.10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు వర్తింప చేయాలి.50 సంవత్సరాలు నిండిన ఆటో డ్రైవర్లకు వృద్ధాప్య పెన్షన్లు కనీసం రూ .5000 ఇవ్వాలి. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం టాక్సీ వాహనాలకు యూనిఫామ్ నిర్ధారణ చేయాలని ఈనెల ఏడో తారీఖున తలపెట్టిన ఆటో బందును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ ఆటో యూనియన్ కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఎస్కే ఖలీల్, శ్రీనివాస్, యూనిస్, సయ్యద్ మహారాజ్ కాజా పాల్గొన్నారు.

కొలన్ చొరవతో రోడ్డు మంజూరు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని జైరామ్ నగర్‌లో సీసీ రోడ్డు పూర్తిగా పాడవటంతో.. బస్తీ వాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. బస్తీ వాసులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్ర దించగా.. వారి సమస్యపై స్పందించారు. కొలన్, మంత్రి వర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు మంజూరు చేయించారు. అనంతరం బస్తీ వాసులు, ఆయనను శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగయ్య, మధుసూదన్ రెడ్డి, నర్సింగ్‌రావు, సతీష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బేకు.పవని పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా 132 డివిజన్ జీడిమెట్లలో కొలన్..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలలో భాగంగా... బుధవారం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలో నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో .. తెలంగాణ ప్రజాపాలన విజయోత్సవాల సంబరాలు. కో -ఆర్డినేటర్ ఇన్‌చార్జి డా.పన్యాల శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఆవిష్కరించారు. అనంతరం శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతు.. గడిచిన సం. కాలంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపట్టిన ఆరు గ్యారెంటీలలోని రైతుభరోసా, మహిళ ఉచిత బస్సు, గృహజ్యోతి వంటివి ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న కాలంలో మహాలక్ష్మి వంటి మిగితా గ్యారెంటిలాలను కుడా రేవంత్ సర్కార్ అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగయ్య, మధుసూదన్ రెడ్డి, నర్సింగ్ రావు, సతీష్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు బేకు.పవని, సుజాత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలివ్వాలి





- ఉద్యోగ భద్రత కల్పించాలి
- పీఆర్సీ, ఏరియల్ ట్రైనింగ్, ఇతర ఇతర సర్వే బకాయిలు చెల్లించాలి
- ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి
- సామాజిక భద్రత కల్పిస్తూ నెలకు రూ.10వేల పెన్షన్ చెల్లించాలి
- ఆశాలను కార్మికులుగా గుర్తించి కార్మిక చట్టం పరిధిలోకి తేవాలి
- ఆశాల పై ప్రభుత్వ, అధికారుల వేధింపులు అరికట్టాలి
- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు చెల్లించాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కల్యాణి డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రేవతి కళ్యాణి మాట్లాడుతూ మూడేండ్లుగా ఆశా వర్కర్లు పని చేసిన సర్వే డబ్బులు ఇవ్వలేదనీ, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా కార్మికులకు రూ.18 వేలు ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటి వరకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. ఆశాలకు ఈఎస్ఐ, పీఎఫ్ యూనిఫామ్‌లు, ప్రమాద బీమా పథకం, రక్షణ ఇవ్వడంలో ప్రభుత్వం చిత్తశుద్ధి చూపించడం లేదన్నారు. వెంటనే తమ డిమాండ్స్‌ని పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎ.అశోక్ మాట్లాడుతూ అధికారులు ఆశా వర్కర్లపై చేస్తున్న బెదిరింపులు, వేధింపులను ఆపకపోతే పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. పీహెచ్‌సీల ఎదుట ధర్నా చేస్తుంటే అధికారులకు మింగుడు పడటం లేదన్నారు. ఆశా వర్కర్ల సమస్యను పరిష్కరించి, పెండింగ్ బిల్లులు చెల్లిస్తే ధర్నా ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. ఆశా వర్కర్లు బిల్లులు రాసినప్పుడు అధికారులు ఎందుకు డబ్బులు వసూలు చేస్తున్నారనీ, వాళ్లకు వచ్చే జీతాలు చాలడం లేదా అనీ, మళ్లీ ఆశా వర్కర్ల జీతాల్లోనూ వాటా అడగడం సిగ్గు చేటు అన్నారు. ఆశా మాన్యువల్ లేని పనులు ఎందుకు పని చేపిస్తున్నారని ప్రశ్నించారు. బాత్‌రూంలో నీరు పెట్టాలీ, పీఎస్‌సీ సబ్ సెంటర్ ఊడ్చాలీ, బ్యాక్లెట్లు ఇవ్వాలి లాంటి పనులు ఆశాలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. ఆశాల పై అధికారులు చేసే పనులను వారితో చేయిస్తే అధికారులు ఎందుకు ఊరుకుంటున్నారని ప్రశ్నించారు. ఆశాలు వాళ్ళ గ్రామంలో సర్వే చేయాలి కానీ పీఎస్సీ వద్ద ఉదయం 9 గంటలకు నుంచి 4 గంటల వరకు కూర్చోబెడితే సర్వేలు ఎలా చేస్తారని ప్రశ్నించారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణ మాట్లాడుతూ ఫిబ్రవరిలో కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష, సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎ.హేమలత మాట్లాడుతూ ఆశా వర్కర్లు ఐక్యంగా ఉండాలని కోరారు. ఈ ధర్నాలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకు రాలు జయప్రద, రాధా, యాదమ్మ, వాసంతి, అనిత, కోమలత, సబియ, కవిత, శంకరమ్మ, సరిత, రాణి, రాజలక్ష్మితో పాటు ఆశా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ పాలేరు మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జేఎన్‌టీయూ పాలేరు మౌలిక సదుపాయాల కోసం రూ.108.60 కోట్ల నిధుల మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ రెక్టార్ విజయ్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వర్ రావు, చీఫ్ ఇంజనీర్ డా.వి.వెంకటేశ్వర రెడ్డి, పాలేరు నోడల్ ఆఫీసర్ డా.బి.రవిందర్ రెడ్డిలు బుధవారం రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జేఎన్‌టీయూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, పాలేరులో భవన నిర్మాణం, ప్రయోగశాలల నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.108.60 కోట్ల నిధులు మంజూరు చేయడంపై తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిధులతో కాలేజీ మౌలిక సదుపాయాలను మెరుగుపరచి విద్యార్థుల అభ్యాసానికి మరింత అనుకూలమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

యువజన వికాసానికి తరలిన గ్రూప్-4 అభ్యర్థులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు-2024, ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లాలో సీఎం నిర్వహించే యువవికాసం కార్యక్రమానికి బుధవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా నుంచి గ్రూప్-4లో ఉత్తీర్ణులైన 511 మంది అభ్యర్థులు తరలి వెళ్లారు. కలెక్టరేట్ నుంచి డీఆర్డీఓ సాంబశివరావు జెండా ఊపి 11 ప్రత్యేక బస్సుల్లో అభ్యర్థులను పంపిం చారు. అభ్యర్థుల భద్రత దష్ట్యా ప్రతి బస్సుకు ఒక కానిస్టేబుల్, ఒక లైజన్ అధికారిని కేటాయించడంతోపాటు బస్సులన్నింటికీ ఒక సమన్వయ అధికారిని నియమించారు. వీరికి కొత్తపల్లి దగ్గర మధ్యాహ్న, రాత్రి భోజనాల వసతి కూడా కల్పించారు. అభ్యర్థులు బాధ్యతయుతంగా, అంకితభావంతో పని చేయాలనీ, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డీఆర్డీఓ సాంబశివ రావు ఆశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకౌంట్స్ అధికారి రామ్మోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసిస్, డీటీఓ వెంకటేశ్వర్లు, మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



డ్రయినేజీ పనులు త్వరగా పూర్తి చేయాలి



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

డ్రయినేజీ పైప్ లైన్ పనులలో జాప్యం వహించకుండా వేగవంతంగా పూర్తి చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కె.పి.హెచ్.బి నుంచి గోపాల్ నగర్ మార్గంలో పెండింగ్‌లో ఉన్న డ్రయినేజీ పనులను, బాలాజీ నగర్‌లో డివిజన్ ఖైతాలపూర్ పార్క్ వద్ద డ్రయినేజీ లేక రోడ్ల పైన నీరు చేరడంతో..ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, శిరీష బాబురావుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన డ్రయినేజీ పైప్ లైన్ పనులు జాప్యం జరుగుతుందన్నారు. అధికారులు ఆలస్యం చేయకుండా త్వరలో వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బాలాజీ నగర్ డివిజన్ కైతలాపూర్ పార్కు వద్ద డ్రయినేజీకి కావలసిన నిధుల అంచనా వేయాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, మాజీ కార్పొరేటర్ బాబురావు, రాజేష్ రాయ్, తదితరులు పాల్గొన్నారు.



డ్రయినేజీ పైప్ లైన్ మళ్లింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి..

డ్రయినేజీ పైప్ లైన్ మళ్లింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. అల్లాపూర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ సబిహా గౌసుద్దిన్‌తో కలిసి ఎమ్మెల్యే రాజీవ్ గాంధీ నగర్‌లో పర్యటించారు. కాలనీవాసులను డ్రయినేజీ నీళ్లు మైసమ్మ చెరువులోకి రావడం వల్ల దుర్వాసన దోమల వల్ల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజీవ్ గాంధీ నగర్ ప్రజలకు ఇబ్బందులు లేకుండా. మైసమ్మ చెరువులోకి వస్తున్న డ్రయినేజీ మళ్లింపు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. అపార్ట్‌మెంట్ల నుంచి వస్తున్న డ్రయినేజీ నీళ్ల పైపులైను నేరుగా చెరువులోకి వదలడం వల్ల చెరువు అంత కలషితమవుతుందన్నారు. తద్వారా దోమలు, గుర్రపు డెక్క, దుర్వాసనాలాంటివి రావడం ద్వారా ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. అధికారులు వీటిపై దృష్టి సారించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు డిఈ శంకర్, ఏఈ రంజిత్, జలమండలి, సివరేజ్ బోర్డు జనరల్ మేనేజర్ ప్రభాకర్, మేనేజర్ విలియం ప్రకాష్, డివిజన్ కో ఆర్డినేటర్ వీరారెడ్డి, సయ్యద్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.



స్వయం కృషితో ప్రతి ఒక్కరూ ఎదగాలి..

స్వయం కృషితో ప్రతి ఒక్కరూ ఎదగాలనీ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా..బుధవారం కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్‌లోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ చైర్మెన్ కుమారస్వామి సహకారంతో సెల్ వెల్ ఫౌండేషన్ సీఎండీ సుబ్బారావు ఆధ్వర్యంలో..మహిళలకు ఉచితంగా టైలరిం గ్ ఇచ్చి, తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ మం దడి శ్రీనివాసరావులు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టైలారింగ్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో మహిళలే అగ్రగామిగా నిలుస్తున్నారన్నారు. టైలరింగ్ లో శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్న వారికి సెల్ వెల్ ఫౌండేషన్ వారు 125 మిషన్లు మంది మహిళలకు ఉచితంగా మిషన్లు అందిస్తామన్నారు. తమ వంతుగా 25 మందికి మిషన్లు అందిస్తామన్నారు. గత సంవత్సరం శిక్షణ తరగతులు ఇప్పించి, 5వేల మంది మహిళలకు టైలరింగ్ మిషన్లు అందించామని గుర్తు చేశారు. కుమారస్వామి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబురావు, రాజేష్ రాయి, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ చైర్మెన్ కుమారస్వామి, సెల్వెల్ ఫౌండేషన్ చైర్మెన్ సుబ్బారావు, ఉప్పల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సహకరిస్తాం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఫెర్నాండెజ్ ఫౌండేషన్ పరిశోధనా విభాగానికి చెందిన ఫెర్నాండెజ్ హాస్పిటల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఫౌండేషన్ మాతా, నవజాత శిశువుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహకరించడానికి పబ్లిక్ ఛారిటబుల్ ట్రస్ట్ అయిన శ్రీ సత్యసాయి హెల్త్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ (ఎస్ఎస్ఎస్హెచ్, ఈటీ)తో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకున్నట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్, ఎండీ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్, శ్రీ సత్యసాయి హెల్త్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఛైర్మన్ డాక్టర్ సి.శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ఒప్పందం ద్వారా మధుమేహం, ముందస్తు జననాలతో సహా తల్లుల అనుభవాలు, మాతా, శిశు ఆరోగ్య విషయాలపై శిక్షణ ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి ఈ రెండు సంస్థలు పరిశోధనలో సహకరించుకుంటాయని తెలిపారు.సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక స్థితితో సంబంధం లేకుండా ప్రతీ తల్లికి ఉత్తమమైన సంరక్షణను అందించడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కింగ్ కోఠిలోని జిల్లా ఆస్పత్రి ఆవరణలో గల ఎఆర్ టి సెంటర్ లో హెచ్ఐవీ రోగులకు ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డీసీస్, షుగర్, బీపీ, క్యాన్సర్)లకు మందులు అందించే కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టి శాక్స్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ హైమావతి, జాయింట్ డైరెక్టర్ కరుణశ్రీ, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్, జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటి, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ సాధన, ఎంఆర్టీ సెంటర్ వైద్యులు, ప్రోగ్రాం ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్ గోల్ మాల్..

అక్రమ నిర్మాణాలు.. అడిగేదేలే..

- అధికారుల ఫెర్ఫార్మెన్స్ అదుర్స్..
- అవినీతిని సమర్థించుకోవటంలో వారే సాటి..
- ఆరోపణలు సహజం.. ఐ డోంట్ కేర్..
- ఇది మన సర్కిల్ 14 ప్లానింగ్ అధికారుల తీరు..

నవతెలంగాణ-ధూల్‌పేట్

గోషామహల్ అంటేనే అక్రమ నిర్మాణాలు.. అంతా గోల్ మాల్. అడిగేదేలే..! ముందు ముందే ఫెర్ఫార్మెన్స్ .. అవినీతిని సమర్థించుకోవటంలో వారే సాటి అని వినిపిస్తున్న ఆ దిశగా చర్యలు తీసుకుంటామని కాక ఆరోపణలు సహజం.. ఐ డోంట్ కేర్.. ఇది మన సర్కిల్ 14 ప్లానింగ్ అధికారుల వ్యవహార శైలి..



టౌన్ ప్లానింగ్ అధికారి అంటే బాధ్యత గా మెలగాలి. రోడ్ సైడ్ రోజు కూలి మాదిరి వ్యవహారం చేస్తే చులకన కాక తప్పదు. అలాంటి పదవిలో వున్న వారు విధులు నిర్వహించటంలో నిజాయితీగా వ్యవహరించాలి. కాని గోషామహల్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో అధికారి మాత్రం ఓ అధికారి అన్న విషయం మరిచి ప్రవర్తి స్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఓ అధికారి హోదాలో ఉండి చిన్న పిల్లాడిగా అమయాకంగా ఏమి తెలియదన్నట్టు నటించటంలో ఇతని ఫెర్ఫార్మెన్స్ అదుర్స్.. అంటున్నారు పలువురు.. అక్రమ నిర్మాణాల విషయంలో వసూళ్ల పర్వానికి తనదైన మార్క్‌ని ప్రదర్శిస్తూ ఏమి తెలియని అమయాకత్వంగా నటించటం ఇతనికే చెల్లింది. వచ్చి రెండు నెలలైనా కాలేదు..అప్పుడే నా మీద కావాలనే ఆరోపణలు చేస్తున్నారు... నాకే పాపం తెలియదు.. నిజం చెప్పాలంటే తనకు ఇప్పటివరకు ఇంకా ఏరియా పైనే అవగాహన రాలేదు. ఎక్కడెక్కడ అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయో తెలియదు. అప్పుడే నాపై ఆరోపణలా.. అంటూ మైండ్ గేమ్ మొదలెట్టారని విమర్శలు వస్తున్నాయి.

ఉన్నతాధికారుల వద్ద కూడా తన టాలెంట్ కు పదును పెడుతూ మార్కులు కొట్టేయాలని చూస్తున్నారని తెలిసింది. వచ్చిన వెంటనే సర్వే పనులు వచ్చి పడ్డాయని ఇంకా నేనెలా వసూ ళ్లు చేశాను... నాకంత టైమెక్కడిదంటూ పై అధికారులకే ఎదురు ప్రశ్నలు వేస్తున్నారని ఆరోపణలు వినిపించడం విశేషం. ఇదంతా కొంతమంది తనపై కక్ష కట్టి బద్నాం చేయాలని చూస్తున్నారంటున్నారు. ఆయన నిప్పు లేనిదే పొగ రాదన్నదెంత నిజమో.. తప్పు చేయకుంటే ఆరోపణలు రావు అనేది అంతే నిజం.. ఆరోపణలు వచ్చాయంటే తప్పు జరిగి వుంటేనే కదా.. అని పలువురు అధికారులు చెవ్వులు కోర్కుకుంటు న్నారు. మరి ఈ అధికారి తనకేమి తెలియదంటూ ఉన్నతా ధికారులను నమ్మించటానికి చూడటమేంటీ.. నిజంగా ఇతను ఏ తప్పు చేయకపోతే... అవినీతికి... అక్రమ వసూళ్లకు పాల్పడకపోతే ఎందుకింతలా ఆరోపణ లోస్తున్నాయి. వచ్చి రెండు నెలలు కాలేదంటూ అతగాడే చెప్పుకుంటున్నారు. మరి రెండు నెలల కాలంలోనే ఆ అధికారిపై ఆరోపణలు చేయటానికి అంత అవసరం ఎవ రికుంది. ఇంతకు ముందు కూడా ఇక్కడ ఎందరో అధికా రులు విధులు నిర్వహించారు. వారందరిపై ఇంతలా ఆరో పణలు ఎవరు చేయలేరే..అని ప్రశ్నలు వెలువెత్తుతున్నాయి.

ఐ డోంట్ కేర్..

అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ఎవరైనా ప్రశ్నిస్తే.. అధికారులమన్నాక ఆరోపణలు వస్తుంటాయి.. అంతా మాత్రాన భయపడితే డ్యూటీ చేయగలమా..! ఇలాంటి వాటిని నేను లెక్కే చేయను.. ఇది మా టౌన్ ప్లానింగ్‌లో మామూలే. ఇక్కడ అందరు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారే. అయితే కొందరిపై ఎక్కువ మరి కొందరిపై తక్కువ.. అంతే తేడా.. ఆరోపణలు మాత్రం కామన్ అంటూ బరితెగింపు మాటలు... తానొచ్చిన తర్వాత నిర్మాణాలు జరిగినవేవి లేవు. అలాంటప్పుడు ఆయా అక్రమ నిర్మాణాలకు నేనేలా బాధ్యుడనవుతాను.. నాకేంటి సంబం ధం.. ఇదే విషయాలను ఇప్పటికే అధికారులకు వివరిం చాను.. అంతే నన్నెవరేం చేయగలరు అంటూ ...తాను ఏ తప్పు చేయలేదంటూ తనకుతానే సర్టిఫికెట్ ఇచ్చుకోవటం పలువురిని ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. దీనిపై ఉన్నతాధికారులను సంప్రదించగా సరైన స్పందన రాలేదు.



'పెండింగ్‌లో ఉన జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించండి'

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి వినతి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్ టీయూసీ జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి నేతృత్వంలో హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ అధ్యక్షులు, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగుళ్ళ రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆర్.డి.చంద్రశేఖర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి సి.హెచ్.సురేష్ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ బి.భూమయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్, కె.రామరాజు తదితరులు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను కలిసి వినతి పత్రం అందజేశారు. వేతనాలు పెంచడం, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్దీకరణ, హెల్త్ కార్డులు, ప్రమోషన్ చానల్ లేనటు వంటి (క్యూఏటీ) జెటీఓ అప్గ్రేడేషన్ ఏటీఓ ప్రమోషన్లు వంటి ప్రధాన సమస్యలను జి.సంజీవరెడ్డి, మొగుళ్ళ రాజిరెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లారు. ఐఎన్‌టీయూసీ అనేక పోరాటాల ఫలితంగా గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసినట్టు గుర్తు చేశారు. త్వరలో జరగబోయే జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్ టీయూసీ అనుబంధ హైదరాబాద్ వాటర్ వర్క్స్, సీవరేజ్ కంగారు యూనియన్ పోటీ చేస్తుందని, ఐఎన్ టీయూసీ విజయ బావుటా ఎగరవేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జలమండలి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వారు కోరారు. డిప్యూటీ సీఎం భట్టి స్పందిస్తూ జలమండలి కార్మికుల సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరలో సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

వికలాంగుల చట్టం 2016ను అమలు చేయాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

వికలాంగుల చట్టం 2016 వెంటనే అమలు చేయాలని వికలాంగుల సంక్షేమ సం ఘం వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ గురువారం పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విక లాంగులకు ప్రత్యేక శాఖ ఆఫీసులో వికలాం గుల నియమించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల జనాభా 20 లక్షలకు పైగా ఉన్నారని వారి హక్కుల సాధనకు వికలాంగులకు సకలాంగులకు సమాన స్థాయి 2016 చట్టం అమలు చేయకపోవడం అన్యాయమని తెలిపారు. వెంటనే చట్టాన్ని అమలు చేయాలని 33 జిల్లాలలో వికలాంగుల సంక్షేమానికి సూపరిడెంట్ అధికారులుగా నియమించాలని డిమాండ్ చేశారు.

రానున్న వేసవిలో అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు కృషి

- డివిజనల్ ఎలక్ట్రిక్ ఇంజనీర్ సుధీర్



నవతెలంగాణ మెహిదీపట్నం

రానున్న వేసవిలో డివిజన్ పరిధిలోని వినియోగదారులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు తగు ఏర్పాట్ల చేస్తు న్నట్లు మెహిదీపట్నం డివిజనల్ ఎలక్ట్రిక్ ఇంజనీర్ సుధీర్ తెలిపారు. రానున్న వేసవిలో వినియోగదారులకు అంతరాయం లేని విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఏర్పా టు చేసిన 'సమ్మర్ యాక్షన్ ప్లాన్' సమావేశాన్ని మెహిదీపట్నం లోని తన కార్యాలయంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవిలో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సర ఫరాకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మత్తు, విద్యుత్ లైన్‌లు బాగు చేయడం, లోడ్ ఎక్కువ ఉన్న ప్రాంతాలలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం లాంటి చర్యలను సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేపట్ట నున్నట్లు ఆయన వివరించారు. వినియోగదారులు తమ విద్యుత్ బిల్లులను సరియైన సమయానికి చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డివిజన్ ఏడీలు, ఏఈలు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఎన్‌ఎం పోస్టుల సంఖ్యను పెంచాలి

- రెండో ఏఎన్‌ఎంల సమస్యల పరిష్కారానికి ఏర్పడ్డ కమిటీకి ఏఐటీయూసీ విజ్ఞప్తి..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రెండవ ఏఎన్ఎంలను సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ అధ్వ ర్యంలో గత సంవత్సరం ఆగస్టు 16వ తేదీ నుండి సెప్టెంబర్ 1వ తేదీ వరకు చేసిన నిరవధిక సమ్మెకు సెప్టెంబర్ 1వ తేదీ నాడు ప్రభుత్వం జరిపిన చర్చ ల్లో భాగంగా ది. 2-09-2023న అప్పటి వైద్యశాఖ ప్రిన్సి పల్ సెక్రెటరీ రిజ్వీ పేరుతో మెమో నెం. 7716/జి /2023 ను విడుదల చేస్తూ ఒక ఐఏఎస్ ఆఫీసర్‌తో కమిటీని నియమించిందని ఆ కమిటీ బుధవారం సమావేశం నిర్వ హించగా ఈ సమావేశంలో రెండవ సమస్యలపై ఏఐటీ యూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, రెండ వ ఏఎన్‌ఎంల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జే.పద్మ, రాష్ట్ర కోశాధికారిఎస్ రాజేశ్వరి, స్వర్ణలతలో చర్చలలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు కమిటీ చై ర్మెన్ కే.హైమావతి, కమిటీ మెంబర్ రవీందర్ నాయకులతో మాట్లాడుతూ.. గత 18 సంవత్సరాలుగా రెండవ విధులు నిర్వహిస్తున్నారని, నోటిఫికేషన్ నెంబర్ 2/2023లో పోస్టు ల సంఖ్యను అదనంగా పెంచాలన్నారు. రెండవ ఏఎన్ఎం లకు న్యాయం జరగాలంటే ఖాళీ పోస్టులన్నింటినీ ఫిలప్ చేయాలని, పోస్టుల సంఖ్యలను పెంచాలని వారు విన్నవించారు. రాష్ట్రంలో పేద ప్రజలకు వైద్య ఆరోగ్య సేవలు అందించడంలో రెండవ పాత్ర కీలకంగా ఉన్నదని వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం వారికి న్యాయం చేయాలని వారు కమిటీకి తెలియజేయడం జరిగింది. యూనియన్ ప్రతినిధులు తెలియజేసిన సమస్యలను సానుకూలంగా స్పందించిన కమిటీ సభ్యులు తప్పకుండా పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

అసంఘటిత రంగ కార్మికులపై ప్రభుత్వం దృష్టి సారించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్



నవతెలంగాణ-ధూల్‌పేట్

అసంఘటిత రంగ కార్మికులపై ప్రభుత్వం దృష్టి సారించాలని సీఐటీయూ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.శ్రావణ్ కుమార్ డిమాండ్ చేశారు. సీఐటీయూ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో 2024 సభ్యత్వ క్యాంపియన్ చాంద్రాయణ గుట్టజోన్ బాబా నగర్ లేబర్ అడ్డాలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కార్మికుల పక్షాన సీఐ టీయూ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అసంఘటిత రంగంలో విస్తరించి ఉన్న కార్మికులకు పకడ్బందీగా కార్మిక చట్టాలు అమలు చేయాలన్నారు. ఇప్పటికే బిల్డింగ్ కన్స్ట్రాక్షన్ బోర్డులో ఉన్న డబ్బులన్నీ పక్కదారి పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన వారికి లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు చేయించి వారికి సంక్షేమ పథకాలు అమలు అయ్యే విధంగా ప్రభుత్వ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అసంఘటిత రంగ కార్మికులపై ప్రభుత్వం దృష్టి సారించి వారికి న్యాయం చేయాలన్నారు. కార్మికుల అడ్డాల పై కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షురాలు ఎం.మీనా, చంద్రాయణ గుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్, రామ్ కుమారు, జిల్లా ఉపాధ్య క్షుడు సహాయ కార్యదర్శి జంగయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'యువత రాజకీయాల్లోకి రావాలి'

- తెలంగాణ యువ శక్తి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

నేటి పరిస్థితుల్లో భావితరాలు బాగుపడాలంటే యువత రాజకీయాల్లోకి వచ్చి రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో పాలు పంచుకోవాలని తెలంగాణ యువ శక్తి పార్టీ కోరింది. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ ఏజెండాను ప్రకటించింది. ఈ సందర్భంగా యువ శక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి. రామ్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు బి.రాజమల్లయ్య, సెక్రటరీ జనరల్ టి.నరేందర్, సంయుక్త కార్యదర్శి డి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ తమ యువ శక్తి పార్టీ రాబోయే జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల నుంచి పోటీ చేస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో తమ పార్టీ తరపున పోటీ చేయడానికి యువత ముందుకు రావాలని సూచించారు. యువతకు రాజ్యాధికారం దక్కే దిశగా తమ పార్టీ ముందుకెళ్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయాల్లో రాజకీయ నాయకులు, అధికారులు దోపిడి, అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. నేటి ప్రభుత్వాలు, పాలకులు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, దేశంలో విపరీతంగా ఆహార పదార్థాల్లో విచ్చలవిడిగా కల్తీ జరుగుతుందని, ఈ కల్తీని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ యువతకు ఉద్యోగాలు, అన్ని రకాల అవినీతి అంతం, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, వాతావరణ పరిరక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం, విద్యాభివృద్ధి, తెలంగాణ సంస్కృతి సర్వతోభివృద్ధి తదితర హామీలను తమ పార్టీ నెరవేర్చుతుందని వారు హామీ ఇచ్చారు. రానున్న జీహెచ్ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులు అన్ని నియోజకవర్గ స్థానాల నుంచి పోటీ చేస్తారని, తమ అభ్యర్థులను ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడిలో పాకిస్తాన్ హస్తం



- ఎమ్మెల్యే రాజాసింగ్

నవతెలంగాణ-ముషీరాబాద్

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడిలో పాకిస్తాన్ హస్తం ఉందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దారుణ రాక్షసత్వానికి నిరసనగా బుధవారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, గణేష్ ఉత్సవ సమితి, బీజేపీ, స్వామీజీల ఇతర ఇందు సంఘాల ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. ఈ సభలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయ నేత భాగ్యయ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడిని ప్రజలు తీవ్రంగా ఖండించాలన్నారు. హిందువులపై జరుగుతున్న దాడిలో పాకిస్తాన్ హస్తం ఉందని తేల్చి చెప్పారు. పాకిస్తాన్‌లోని మాజీ సైనికులతో ఊచకోతకు ప్రయత్నిస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వం అని విమర్శించారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హిందువులపై దాడిని ఖండించే శక్తి కేవలం కేంద్రంలోని నరేంద్ర మోడీకి తప్ప ఎవరికీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం తలుచుకుంటే బంగ్లాదేశ్ లోని ముస్లింలు ఏ ఒక్కరూ మిగలరన్నారు. మతోన్మాద దాడులు పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లోనే జరుగుతున్నాయని భారత దేశ ప్రజలు రాజకీయాలు, పార్టీలతో సరిపడితే బంగ్లాదేశ్ రోహింగ్యాలతో దాడులను చేస్తుంది. ఒక్కసారి హిందువులు తెగిస్తే ముస్లింలు బ్రతకలేరని హెచ్చరించారు. ఈ మహా సభలో పలువురు హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణుల విద్యను ప్రోత్సహించడంలో జూ ప్రాధాన్యత

- క్యూరేటర్ జే.వసంత
- నెహ్రూ జూలో ఘనంగా వన్యప్రాణి సంరక్షణ, ప్రజాపాలన విజయోత్సవాలు..





నవతెలంగాణ-ధూల్ పేట్

వన్యప్రాణుల విద్యను ప్రోత్సహించడంలో జూ ప్రాధాన్యతను సంతరించుకుందని జూ క్యూరేటర్ జే.వసంత అన్నారు. ప్రపంచ వన్యప్రాణి సంరక్షణ దినోత్సవం, ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకుని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో పలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వన్యప్రాణి సంరక్షణ అనే అంశంపై నిర్వహించిన డ్రాయింగ్, పెయింటింగ్ పోటీలలో వివిధ పాఠశాలల నుండి సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బ్లాక్ బక్ ఎన్‌క్లోజర్స్‌లో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ కార్యక్రమంలో క్యూరేటర్ జే.వసంత, డిప్యూటీ క్యూరేటర్ బర్నోబా, సిబ్బంది పాల్గొని జూ ఆవరణలో జువ్వి, మర్రి, నరేప, అగేస తదితర మొక్కలు నాటారు. గ్రీన్ బ్యానర్ ఎడ్యుకేషన్ కింద విద్యార్థులు, సాధారణ సందర్శకులకే కుండల వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో పాఠశాల విద్యార్థులతో సహా దాదాపు 900 మంది సందర్శకులు పాల్గొన్నారు. ప్రకృతి, వన్యప్రాణుల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు జూ యాజమాన్యం ఇటువంటి విద్యా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సెషన్‌ను ముగించడానికి, రెఫ్టైల్ హౌస్‌లోని యాంఫీ థియేటర్‌లో పాముల అవగాహన ప్రద ర్శన నిర్వహించి అవగాహన కల్పించారు. వివిధ పాఠశాలల నుండి సుమారు 1000 మంది విద్యార్థులు, సందర్శకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జూ క్యూరేటర్ జె. వసంత మాట్లాడుతూ.. నెహ్రూ జూలాజికల్ పార్క్ వన్యప్రాణుల విద్యను ప్రోత్సహించడంలో దేశంలోనే అత్యుత్తమ జూలో ఒకటన్నారు. వన్య ప్రాణుల సంరక్షణ పై సందర్శకులు, పౌరులకు అవగాహన కల్పించేందుకు అన్ని పర్యావరణ దినోత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. ఈ పోటీల్లో విజేతలందరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూ వెటర్నరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎం.ఎ.హకీం, అసిస్టెంట్ క్యురేటర్ 1 విష్ణు వర్ధన్, 2 అమృత, 3 లక్ష్మణ్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ దేవేందర్, 2 మాధవీలత, పీఆర్ఓ హెచ్ఎం హనీఫుల్లా, ఈఓ దీపక్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ జిల్లా వాసి సయ్యద్ అతీఫ్‌కు డాక్టరేట్



నవతెలంగాణ-ముషీరాబాద్

వికారాబాద్ జిల్లా పెద్దమోల్ మండలా నికి చెందిన సయ్యద్ అతీఫ్‌కు డాక్టరేట్ లభించింది. షాదన్ ఉమెన్స్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న సయ్యద్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ అండ్ మైక్రో ఫైనాన్స్ పరిశోధనకు డాక్టరేట్ లభించిందని ఉత్తర ప్రదేశ్ లోని ఫెరోజ్‌బాద్ జిల్లా జేఎఎస్ యూని వర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. సయ్యద్ అతీఫ్ డాక్టర్ లభించడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలి

- బీసీ బంధు పథకం పెట్టాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బుధవారం బీసీ భవన్‌లో రాష్ట్ర బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.అంజి అధ్యక్షతన యువజన సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం తెలంగాణ బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సతీశ్ కుమార్‌ని నియమించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి రూ.10 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఉన్న 12 కుల పెడరేషన్లను కార్పొరేషన్లగా మార్చాలని దాదాపు 30 కులాలకు కార్పొరేషన్లు లేవని వీటికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కార్పొరేషన్‌కు ఛైర్మెన్ ఇతర పాలకమండలు ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీ పోస్టులు గతంలో రద్దు చేశారు. బీసీలకు ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ఎలాంటి స్కీంలు ప్రవేశపెట్టలేదు. అనేక వర్గాల కులాలు అధికంగా అభివృద్ధి చెందాయి. కానీ 52 శాతం జనాభా గల బీసీల అభివృద్ధికి ఎలాంటి పథకాలు పెట్టలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీలు బీసీ బంధు పథకం పెట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కాబట్టి బీసీల మనోభావాలు -ఆశలు గుర్తించి 'బీసీ బంధు' పథకం వెంటనే ప్రవేశపెట్టి దశల వారీగా మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశానికి జిల్లాపల్లి అంజి, నీల వెంకటేష్, వేముల రామకృష్ణ, సుధాకర్, నందా గోపాల్, రాజేందర్, రఘుపతి, నిఖిల్, ప్రభాకర్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ సూపరింటెండెంట్

- అడిగినంత ముట్టజెప్పకపోతే పదోన్నతులు వెనక్కి
- అక్రమాలపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం
- బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారి ఉద్యోగులు, అధికారులను తీవ్ర వేధింపులకు గురి చేస్తున్న ఎక్సైజ్ ఆఫీస్ సూపరింటెండెంట్ సయ్యద్ ఒమర్ అలీ అక్రమాలపై విచారణ జరిపి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ ఛైర్మెన్ రాచాల యుగంధర్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాంపల్లిలోని ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఒమర్ అలీ అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేశారు. అనంతరం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్సైజ్ శాఖలో కమీషనర్లు, అధికారులు వస్తుంటారు, పోతుంటారు కానీ అతడు మాత్రం ఆ కుర్చీ వదలకుండా ఏడాది కాదు 20 ఏండ్లకు పైగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్నాడన్నారు. అబ్కారీ శాఖ సీఐలు, ఎస్ఐలు ఆయన పేరు చెబితేనే వణికిపోతున్నారని, అడిగినంత డబ్బు ముట్టజెప్పనందుకు పదోన్నతులు పొందిన దాదాపు 50 మంది ఎస్ఐలను రివర్స్ చేసిన ఘనాపాటి అని మండిపడ్డారు. సీనియారిటీ లిస్టులో భారీగా అవకతవకలు జరిగాయని, డబ్బులిస్తే ఎవరూ వేలు పెట్టలేని సర్వీస్ బుక్కులో వేలు పెట్టడం ఈయన నైజమని, వనపర్తి ఎక్సైజ్ అధికారిగా పని చేసిన ప్రభు వినయ్ పుట్టిన తేదీని 1964కు బదులు 1969గా మార్చిన ఘనుడని, ఇందుకుగాను దాదాపు రూ.20 లక్షలు తీసుకున్నట్లు ఒమర్ అలీపై ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ విషయంపై తాము ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తే ప్రభు వినయ్‌ను ఈ మధ్యనే సస్పెండ్ చేశారని, కారకుడైన ఒమర్ అలీపై మాత్రం ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని ఆయన ప్రశ్నించారు. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ల విషయానికొస్తే 2015 వరకు పదోన్నతుల ద్వారా భర్తీ చేసి, 2015 తరువాత డీఆర్ కోటాలో మాత్రమే నింపుతున్నారన్నారు. ఒమర్ అలీ తనకున్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులను, ఉద్యోగులను బ్లాక్ మెయిల్ చేసి దాదాపు వందల కోట్లు సంపాదించినట్లు అతడిపై ఆరోపణలున్నాయని, చోటేమియా బడా చోర్ అన్న చందంగా ఆయన తీరు ఉందని, ఆయన అక్రమ ఆస్తులపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామన్నారు.ఇంత జరుగుతున్న ప్రజా ప్రతినిధులు, కమీషనర్లు, అధికారులు చోద్యం చూస్తున్నారని, ఇకనైనా స్పందించి ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేసి నిజాయితీ గల ఉద్యోగులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ సలహాదారులు బడేసాబ్, బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి గౌడ్, నాయకులు గాలిగల్ల సాయిబాబా, రఘురాం గౌడ్, వెంకట్, వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒకే రోజు ఆర్ఆర్‌బీ, గ్రూప్-2 పరీక్షలతో నిరుద్యోగులకు నష్టం

- **గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలి: డీవైఎఫ్ఐ**

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఒకే రోజు ఆర్ఆర్‌బీ(జేఈ), గ్రూప్-2 పరీక్షలతో నిరుద్యోగులకు నష్టం జరగనుందని, తక్షణమే గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండీ జావీద్ ఒక ప్రకటన విడుదల చేశారు. రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు నిర్వహించే ఆర్ఆర్‌బీ(జేఈ) పరీక్షల నోటిఫికేషన్ ఎనిమిదేండ్ల తర్వాత విడుదల చేశారనీ, కొన్నేండ్ల తర్వాత రాష్ట్రంలో గ్రూప్-2 నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తున్నారనీ గుర్తుచేశారు. రెండు పరీక్షలు ఒకేరోజు ఉండటం వల్ల అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. ఆర్ఆర్‌బీ(జేఈ) పరీక్షలు ఈ నెల 16 నుంచి 18 వరకు ఉన్నాయనీ, గ్రూప్- 2 పరీక్ష 15,16 తేదీల్లో ఉన్నాయని జావీద్ వివరించారు. అంతేగాకుండా గ్రూప్-2 పరీక్ష 16వ తేదీన ఉదయం, సాయంత్రం రెండు సెషన్స్‌లో ఉంటుందనీ, ఈ పరీక్షకు దాదాపు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఆర్ఆర్‌బీ(జేఈ) పరీక్ష రాసే అభ్యర్థులు 6వేల మందికి పైగా ఉన్నారని తెలిపారు. ఆర్ఆర్‌బీ పరీక్షలు ఉన్నాయనీ తెలిసినప్పటికీ.. టీజీపీఎస్సీ అవే తేదీల్లో గ్రూప్-2 పరీక్ష ప్రకటించడంతో నిరుద్యోగ అభ్యర్థులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. గ్రూప్-2 పరీక్ష వాయిదా వేసి నిరుద్యోగ అభ్యర్థులకు నష్టం జరగకుండా చూడాలనీ, గ్రూప్-2 పరీక్షలు వాయిదా వేయాలని డీవైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున జావీద్ కోరారు.

సీఎం కప్ చాంపియన్స్ ట్రోఫీ హైదరాబాద్‌కే రావాలి

- **10 నుంచి వచ్చేనెల 2వరకు జరిగే క్రీడల పోటీలను విజయవంతం చేయాలి: అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి**




నవతెలంగాణ-సిటీబ్యూరో

సీఎం కప్-2024 హైదరాబాద్ జిల్లాకే దక్కాలని ఆ దిశగా మండల, జిల్లా స్థాయిలో క్రీడాకారులకు వివిధ క్రీడా రంగాల్లో పోటీలను విజయవంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ముకుంద రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో సీఎంకప్-2024 క్రీడల నిర్వహణపై సంబంధిత అధికారులు, క్రీడా అసోసియేషన్లతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం క్రీడాభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. హైదరాబాద్ జిల్లాలో మండల, జిల్లా స్థాయి క్రీడల నిర్వహణ పట్ల సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి రాష్ట్ర స్థాయి సీఎం కప్ ఛాంపియన్స్ ట్రోఫీ హైదరాబాద్ జిల్లా సాధించేలా చూడాలన్నారు. జిల్లాలోని 16 మండలాల్లో క్రీడాల్లో పాల్గొనే విద్యార్థుల రిజిస్ట్రేషన్లు చేపట్టాలన్నారు. అన్ని ఆట స్థలాల్లో క్రీడా సామాగ్రి తో పాటు మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. జిల్లాలోని ప్రతి మండలానికి ఒక కమిటీ ఏర్పాటు చేశామన్నారు. తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారులు చైర్మెనులుగా వ్యవహరిస్తారన్నారు. విద్యాశాఖ, జీహెచ్ఎంసీ.. ఓలంపిక్ క్రీడల విభాగం షెడ్యూల్ ప్రకారం క్రీడల నిర్వహణలో సమన్వయంతో కలసి పనిచేయాలని సూచించారు. మండల స్థాయిలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, యోగా, వాలిబల్, ఫుడ్ బాల్ క్రీడలు అలాగే జిల్లా స్థాయిలో కబడ్డీ, ఖోఖో, అథ్లెటిక్స్, బాడ్మింటన్ బాస్కెట్ బాల్, ఫుట్ బాల్, చెస్, బాక్సింగ్, స్విమ్మింగ్ లతో పాటు మరికొన్ని రకాల క్రీడలు ఉంటాయని తెలిపారు. క్రీడా ప్రాంగణంలో మెడికల్ శిబిరం ఏర్పాటుతో పాటు క్రీడాల నిర్వహణలో ఫిజికల్ డైరెక్టర్ల పాత్ర కీలకమన్నారు. మండల స్థాయిలో ఈనెల 10 నుంచి 12 వరకు, జిల్లా స్థాయిలో 16 నుంచి 21 వరకు అలాగే రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 27 నుంచి వచ్చే జనవరి 2వ తేదీ వరకు క్రీడలు ఉంటాయని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి సుధాకర్, అసిస్టెంట్ కమిషనర్ యాదగిరి రావు, డీఈవో ఆర్.రోహిణీ, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటి, తహశీ ల్దార్లు, ఎంపీడీవోలు, క్రీడాది కారులు, పోలీస్ అధికారులు, వివిధ అసోసి యేషన్‌లు

అర్హులైన లబ్దిదారులకు 'డబుల్' ఇండ్ల పట్టాల పంపిణీ



- **జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి**
- **నేడు కలెక్టరేట్‌లో మంత్రుల చేతుల మీదుగా అందజేత**

నవతెలంగాణ-సిటీబ్యూరో

జూబ్లీహిల్స్, ముషీరాబాద్ నియోజకవర్గాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు గురువారం ఉదయం రాష్ట్ర మంత్రుల చేతుల మీదుగా డబుల్ బెడ్ రూమ్ పట్టాలను పంపిణీ చేయడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి ఈ.వెంకటాచారి తెలిపారు. బుధవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలానగర్‌కు చెందిన 37మంది లబ్దిదారులకు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కమలానగర్‌కు చెందిన 44 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ ఉంటుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ పట్టాలను ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లో పంపిణీ చేయడం జరుగుతుందని దానికి సంబంధించిన ఏర్పాట్లు పడక్బందీగా చేయాలని అధికారులకు ఆదేశించారు. డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు గురువారం ఉదయం 8.00 గంటలకు తమ ఆధార్‌కార్డు, 3 ఫోటోలతో లక్డికాపూల్, హైదరాబాద్ కలెక్టరేట్‌కు చేరుకోవాలని డీఆర్వో తెలిపారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరామ్, కలెక్టరేట్ ఏవో సదానందం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ అనంతం, డీపీఆర్వో అబ్దుల్ కలీం, గృహ నిర్మాణ శాఖ డీఈలు, తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి పీహెచ్‌సీలో ప్రపంచ ఎయిడ్స్ డే




నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి నేతత్వంలో వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమాన్ని మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్ "టేక్ ద రైట్స్ పాత్: మై హెల్త్, మై రైట్"గా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి టీజీఎస్ఏసీఎస్ రాష్ట్ర సంయుక్త డైరెక్టర్ డాక్టర్ పి.ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రతినిధులు, వైద్య సిబ్బందితో ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రముఖులతో దీప ప్రజ్వలన కార్యక్రమం చేశారు. హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి.ప్రసాద్ మాట్లాడుతూ హెచ్ఐవీ రోగులను ఎప్పుడూ కరుణతో చూడాలనీ, మానసిక ప్రోత్సాహం అందించాలన్నారు. గడిచిన 14 ఏండ్లలో తెలంగాణలో హెచ్ఐవీ ప్రబలత్వం 0.84శాతం (2010) నుంచి 0.44శాతం (2024) కు తగ్గడం ముఖ్యమైన విజయమని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 30 ఆర్టీ (ఆంటీ రిట్రోవైరల్ థెరపీ) కేంద్రాలు హెచ్ఐవీ బాధితులకు సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. అనంతరం డీఎంఅండ్‌హెచ్ఓ రఘునాథ్ స్వామి నేతత్వంలో హెచ్ఐవీ/ఎయిడ్స్ సంబంధించి ప్రతిజ్ఞ చేయించారు. వివిధ విద్యాసంస్థల విద్యార్థుల నుంచి ఉత్సాహభరితమైన స్పందనతో నిర్వహించిన పోస్టర్-మేకింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఉత్తమ సేవలందిస్తున్న ఎన్జీఓలు, వాలంటీర్లకు అవార్డు ఇచ్చారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమాలు ముఖ్యమని తెలిపారు. ప్రజలు సత్ఫలితాలను పొందేందుకు ఆరోగ్య కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలనీ, హెచ్ఐవీపై శాస్త్రీయ అవగాహన కలిగిన, సానుభూతితో కూడిన సమాజాన్ని నిర్మించడంలో తమ పాత్ర పోషించాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో కీసర, మల్కాజిగిరి డివిజన్ల ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ శోభారాణి, డాక్టర్ సత్యవతి జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్, ఎన్‌యూహెచ్ఎమ్ అండ్ సీఈఏ డాక్టర్ గీతా ప్రసాద్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి) డాక్టర్ సరస్వతి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్, టీడీ మినీ హబ్‌లు డాక్టర్ పద్మావతి, సహాయ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్, ఎన్సీడీ డాక్టర్ కౌశిక్, వైద్య అధికారి డాక్టర్ విజయ నిర్మల, డాక్టర్ వెంకట్ నరేష్, సహాయ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎన్‌వీబీడీసీపీ, తదితరులు పాల్గొన్నారు.

శాంతియుత నిరసనను అక్రమ అరెస్టులతో అణచివేయలేరు

నవతెలంగాణ-బంజారాహిల్స్

అక్రమ అరెస్టులతో శాంతియుత నిరసనను అణచివేయలేరని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు నిరసనలతోనే జరిగిందనే విషయం మరిచిపోవద్దని పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్ ప్రదీప్, పి.ఓ.డబ్ల్యూ కార్యదర్శులు డి. స్వరూప అన్నారు. నిమ్స్ హాస్పటల్లో చికిత్స కోసం వచ్చే వారి సమస్యలను పరిశీలించాలని పి.వై.ఎల్, పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో బుధవారం నిమ్స్ ఆస్పత్రి ఆవరణలో నిరసనకు పిలుపునిచ్చారు. అయితే వారిని ముందుస్తు అరెస్టు చేశారు. అయినా కొంతమంది నిమ్స్ హాస్పిటల్ ముందు నిరసన వ్యక్తం చేశారు. వారిని పోలీసులు అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శాంతియుతంగా నిరసనలు చేయడానికి వస్తే గేటు ముందు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ముందస్తు అరెస్టులు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రతిష్టాత్మకమైన హాస్పటల్ నిమ్స్. అలాంటి హాస్పిటల్‌కి వెళ్లిన పేషెంట్స్ అనేక ఇబ్బందులకి గురికావాల్సి వస్తున్నదన్నారు హాస్పటల్ వెళ్లిన దగ్గర నుంచి తిరిగి వచ్చేవరకు అన్ని డబ్బులు చెల్లించాల్సి వస్తోందన్నారు. ఓపి దగ్గర నుంచి డాక్టర్ టెస్టుల డబ్బులు చెల్లించే ప్రతి దగ్గర భారీ లైన్లతో పేషెంట్లు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. అలాగే ఒక్కటి కూడా ప్రభుత్వ మెడికల్ షాపులు లేవని, ప్రయివేటు మెడికల్ షాపులు ఎందుకున్నాయో తెలపాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉన్న మూడు ప్రయివేటు మెడికల్ షాపుల్లో అధిక ధరలకు అమ్ముతున్నారని ఆరోపించారు.మెడికల్ మాఫియాని అరికట్టే దిశలో నిమ్స్ యాజమాన్యం విఫలమైందని, అతి తక్కువ ధరలకు దొరికే జనరిక్ మందుల షాపులు ఎందుకు లేవని వారు ప్రశ్నించారు. ఉచిత పార్కింగ్ లేదు, చివరికి టాయిలెట్స్ కి డబ్బులు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. క్యాంటీన్‌లో ధరలు కూడా



పేదలకు అందుబాటులో లేవనీ పేషెంట్ సహాయకులు ఆరు బయట చలిలో నిద్రించాల్సి వస్తున్నదని, వారికి కనీస వసతులు కల్పించడం లేదన్నారు. ప్రజా పాలనలో కూడా ఇంతటి దుర్భరం ఏమిటని ప్రశ్నించారు.

పేషంట్ల సంఖ్యకనుగుణంగా ఓపీ కౌంటర్లు పెంచాలని, నిమ్స్ లో ఉన్న మూడు ప్రయివేటు మెడికల్ షాపులు రద్దు చేసి ప్రభుత్వమే మందులు సరఫరా చేయాలని, జనరిక్ మెడికల్ షాపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, క్యాంటిన్‌లో ధరలు తగ్గించాలని, పేషంట్ల సహాయకులకు కనీస వసతులు కల్పించాలని, ఆర్థోపెడిక్ వద్ద పేషెంట్లకు స్ట్రెచర్ ల సంఖ్య పెంచాలని కోరారు. సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం కొనసాగుతుందని లేనిపోక్షంలో తమ ఆందోళనలు నిరసనలు రాస్తారోకోలు ఉధృతంగా జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి .వై.ఎల్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. రవి కుమార్, బి. ఎస్ కృష్ణ, పిఒడబ్ల్యు అధ్యక్షురాలు లక్ష్మీబాయి, పుష్ప, కొల్లూరు భీమేష్, మల్లేష్, రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రేట్ హైదరాబాద్ కార్యదర్శి నల్లన్న, ఆటో యూనియన్ నాయకుడు నారాయణ, బి. నరేష్, బి. భీమేశ్, నరసింహ, అశోక్, అంజీ, రాజు, ఆశప్ప, నరేష్, రంగప్ప, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE AT: MAHABUBNAGAR
I.A.NO. 189 OF 2024 IN O.S.NO. 26 OF 2024 AND O.S. NO. 26 OF 2024

Between:
Bashamoini Manjula @ Padma & Others ....Plaintiffs/Petitioners
Mademoini Pedda Jangamma & Others ....Defendants/Respondents

To,
D9 B. Jagadeshwar Reddy, S/o. Malla Reddy, Age: 60 yrs, Occ: Business, R/o. H.No. 16-11-511/23/17, Shalivahana Colonyh, Dilsuknagar, Hyderabad.

Take notice that my Clients Bashamoini Manjula @ Padma & Others has filed Suit for Partition and Separate Possession of suit schedule Properties and consequentially to cancel sale deeds as not binding on Plaintiffs against Defendants No. 1 to 37 in the above said Court. The case has been posted on 09-12-2024 at 10.30 AM for for your appearance. Otherwise the matter will be called and decided ex-parte in your absence.

//BY THE ORDER OF THE COURT //
Y. Vijay Kumar Reddy,
N. Narender Goud
Advocates & Associates
Office: at: H.No.8-3-17/3D, Mettugatta, Mahabubnagar-509001,
Phone: 9347213379

IN THE COURT OF THE HON'BLE XII ADDITIONAL METROPOLITAN MAGISTRATE, MEDCHAL MALKAJGIRI DIST AT: KUKATPALLY
O.S.No.642 of 2024

Between:
1) Mr. Kothalachinta Srinivas Reddy, S/o Late. Kothalachinta Purushotham Reddy, aged 27 yrs, Occ: Student,
2) Ms.Kothalachinta Haritha D/o.Late. Kothalachinta Purushotham Reddy. aged 30 yrs, Occ: Student, (Both are R/o H.No. 5-3-326/5/4, Venkat Rao Nagar Colony. Kukatpally, Medchal - Malkajgiri District, Hyderabad-72, Telangana State.) ...Plaintiffs

AND

1)The Tahasildar, Kukatpally Mandal, Medchal-Malkajgiri District.
2)All concerned ...Defendants

PUBLIC NOTICE

To,
All Concerned
Whereas you are hereby informed that the above-named Plaintiff filed the above O.S.against you for SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS LEGAL HEIRS OF LATE. KOTHALACHINTA PURUSHOTHAM REDDY AND LATE. KOTHALACHINTA JANAKI. In the above suit, the matter is coming for your appearance. The matter stands posted to 23-12-2024 for your appearance and if you have any objections. You have to appear in person or through an Advocate on that day in the above court at 10.30 A.M. otherwise the matter will be decided in your absence, as per law.

(By order of the court)
SHAIK ZAKIR HUSSAIN
Advocate,
Above IQRA Bakery, 2nd Floor, Moosapet "X" Roads, Moosapet, Hyderabad-18, T.S.
PH: 09246536715

BEFORE THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL CUM DISTRICT JUDGE: SANGAREDDY DISTRICT, AT: SANGAREDDY
M.V.O.P.No.181 of 2023

Between:
Telugu Pandu ...Petitioner
AND
Care Health Insurance ...Respondent

To.
Care Health Insurance C' Block, on the 24 Floor, BRIJ TRANAG Commercial complex, H.No.6-3-1 1191/1 to 6-3-1196/20, Besides Green Land Guest House, Near Metro Pillar No. 1413, Begumpet, Hyderabad-500016

The respondent may please take notice that the above MVOP for death of his son against the respondent and the above OP is posted on 06/12/2024 at 10:30 A.M. for your appearance. You may appear in person or through pleader duly instructed, failing which, the proceedings shall proceed ex- parte.

//By order of the Hon'ble Court//
M/s. R.KIRAN NAIK,
Advocate,
#Sukh Vihar, Sri Sai Baba Nagar colony, Amberpet, Hyd- 500013

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-cum-XI JUDUCIAL MAGISTRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: RAJENDRANAGAR.
O.S.NO.674 OF 2024

BETWEEN:
Kurma Thayamma & 4 others ...PLAINTIFFS
And
THE THASILDAR Rajendranagar Mandal & ALL CONCERNED ...DEFENDANTS

NOTICE

The Plaintiffs no.1 to 5 have filed the above suit seeking the Hon'ble court to declare them as the legal heirs of Sri Late Kurma.Hanumanthu who expired on 10/09/2023, and the Hon'ble Court was pleased to order for publication of this notice to all the concerned who are interested or having any objections in this suit to appear before the Hon'ble court and the suit is posted to 20/12/2024 at 10.30 a.m. and therefore the suit related interested persons may appear before the Hon'ble Court either personally or through counsel otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
K.AYYAPPA REDDY
ADVOCATE
Flat no. 302, Mailika's Mukunda Apartment, Pragathi colony, Mailardevpally, Rajendranagar (M),R.R(Dist), Telangana.500005.
Ph.no. 8686582758

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.NO. 301 OF 2020

Between:
Smt. Bhanuri Kamsamma and others ... Plaintiffs
AND
Smt. Bhanuri Balamma & others ... Defendants

NOTICE

To,
1. Sri. Mandava Naveen Babu S/o. Late M. Laxman Rao, Aged about 60 years, OCC: Business, R/o. Laxmi Vihar Phase-1, Plot No.98, Nallagandla Village, Serilingampally Mandal, R.R. District.
2. Sri Kakatiya Shelters Pvt. Ltd., Regd. Office at 8-2-595/3, Plot No. 12, Road No. 10, Banjara Hills, Hyderabad 500 034, Rep. by its General Manager Sri.Jayasurya Kotla S/o. Late Gopala Krisha,
3. Smt.Nutakki Karuna W/o. N.Bhargava, Aged about 49 years, Occ: House hold, R/o.H.No.8-3-405, Rajeev Nagar, Hyderabad

Take Notice that the above named plaintiffs Bhanuri Kamsamma and others have filed the suit for partition and separate possession in respect of the suit schedule property on the file of the Hon'ble Prl Junior Civil Judge at Sangareddy against you. That the above case is posted to 27/01/2025 for your appearance and you make it convenient and appear before the Hon'ble Prl Junior Civil Judge, at Sangareddy on 27/01/2025 at 10.30 AM by in person or through Advocate to represent the case or else you will be set ex-parte and the case will be decided in your absence.

//by court order//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD
O.S.No.2802 of 2023

Between:
Canara Bank, Tolichowki Branch, Hyderabad ...Petitioner/Plaintiff
And
Sri Patlolla Vittal Reddy and another ...Respondents/Defendants

To
1.Sri Patlolla Vittal Reddy S/o Narayan Reddy, aged about 69 years, Occ: Agriculture, R/o Flat No.203, Bhuvi Enclave, Spring Fields Colohy, Jedimetla Village, R.R.Dist., PH NO: 7702108602.
2.Sri Kondareddy Dilip Reddy S/o Vittal Reddy, aged about 38 yrs, Occ: Self Employee, R/o Flat No.203, Bhuvi Enclave, Spring Fields Colony, Jedimetla Village, R.R.Dist., PH NO: 9000887778.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.4,93,846/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the 23rd December, 2024, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N. VENUGOPALARAO
ADVOCATE
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4, SRL COLONY, KOTHAPET, HYDERABAD
Cell:98492 64568

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, MEDAK DISTRICT, AT SANGAREDDY .
I.A. NO. 1665 OF 2023
In
O.S. NO. 18 OF 2016

Between:
ADIVIKOLANU PADMA. ... PETITIONER/ PLAINTIFF
AND
JAGAPATI INFRA LLP AND ANOTHER. ... RESPONDENTS/ DEFENDANTS

To,
PRASAD, Son of Not Know to the Plaintiff, aged Major, Occ: Supervisor, Jagapati Infra LLP, Office at Plot No. 122, Madhapur Road, Kavuri Hills Phase 1, Kavuri Hills, Jubilee Hills, Hyderabad, TELANGANA – 500 003.

WHEREAS the above-named Petitioner/Plaintiff have made an Application to this Under section 05 of Limitation Act. YOU are hereby warned to appear in this Court in person or by an Advocate duly instructed on this the 10th day of DECEMBER, 2024 at 10.30 A.M. in the forenoon, to SHOW CAUSE against the Application, failing wherein, the said Application will be heard and determined ex-parte.

(BY ORDER OF THE COURT DATED 27-10-2024)
M/s N. Kama Raju
Sriram Nanduri
Advocates
Office at "Shanthi", H.No. 405, Street No. 8, Lane No. 1, East Marredpally, Secunderabad – 500 026.

IN THE COURT OF THE HON'BLE II Addl. JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI .DIST. AT: MEDCHAL
O.S.No.917of 2024

Between:
1.Gunturu Venkata Lakshmi & 2 others ...Petitioners
AND
1)The Tahasildar, Qutubullapur Mandal, Medchal - Malkajgiri District & others ...Respondents
All concerned

NOTICE

That the above named Petitioners filed the above suit for Declaration to declare them as legal heirs of deceased Late Gunturu L Y Aditya Subramanyam @ Late Gunturu Lakshmi Yagneswara Aditya Subramanyam who was died intestate on 25-03-2022, due to ill-health by leaving behind the petitioners as his legal heirs the above O.S. is pending before the HON'BLE II Addl.JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DIST.AT MEDCHAL and the above suit is posted on dt.21-01-2025 for any objections. If any person/s is/are having any objections he/she may appear before the Hon'ble court on dt.21-01-2025 at 10-30 A.M. either in person or through an advocate failing which the matter will be decided as per Law in your absence.

// BY ORDER OF THE COURT//
Smt.J.JAYASRI,
Advocate,
Flat No. 203, Plot No. 186 & 187, MSR RESIDENCY, Road No.2/1, Mathrusri Nagar Miyapur-500049
Cell No : 9246774266
// Advocate for Petitioners//

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE-CUM-I ADDITIONAL FAMILY COURT, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.NO.514 OF 2022

BETWEEN:
SMT USHA CHANDRIKA PENUMATCHA And others Rep by their GPA Holder M.H.Varaprasada Raju ...PLAINTIFFS
A N D
SRI CHAKALI SATHAIAH And others ...DEFENDANTS

To
D-1 CHAKALI SATHAIAH, S/o Chakali Laxmaiah, Aged about 52yrs, Occ:Agriculture, R/o H.No.4-43, Bowrampet Village, Dundigal Gandimaisamma Mandal, Medchal-Malkajgiri Dist

NOTICE

The Plaintiffs had filed the above suit for Declaration to declare them as absolute owners of the suit Schedule Property and declare the Registered Sale Deeds are null and void and consequently grant Perpetual Injunction against the Defendants which includes you in respect of Agricultural Land admeasuring Ac.0.28 Gts in Sy.No.260/E, situated at Bowrampet Village, previously Quthbullaper Mandal and now Dundigal Gandimaisamma Mandal, previously Ranga Reddy District and now Medchal-Malkajgiri District and bounded on North: Land of Chintha Yadaiah, South: Ring Road, East: Land belongs to P.Santosh Kumar and K.V.K.P.Ranga Raju and West: Cart Track. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above suit and the matter is posted to 31.12.2024 at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
CHEEDELLA VENKAT RAMAN,
M.YUVA SHIVA SWAMY,
B.SRINIVAS, Advocates
H.No.2-2-647/182/A/32, 1 ST Floor, Azam Complex, Shivam Road, Baghamberpet, Hyd-500 013.Cell: 98480 21938

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE C.C.C.At: DEVARAKONDA
O.S.No.405 of 2024

Between:
Challa Prashanth Reddy & Another ...Plaintiffs
And
1.Tahsildar Kondamallepally Mandal & All Concern ...Defendants
2.To
All concern

NOTICE TO ALL CONCERN

please take summon/notice to all concern and to general public hear by notice that, the above plaintiffs are filed suit for declaration of Legal Heirs to declare them as Legal Heirs of Late Challa Jyothi Reddy was died on 21-10-2023, and She have property in her name i.e. Suit schedule property of Plot No:128, Block No. 1, Admeasuring 220 Sq.Yards Situated at Konda Mallepally Village, Konda Mallepally Rev Mandal, Nalgonda District, Boundaries: North: Plot No: 30, South: Plot No: 24, East: Road West: Narra Edamma Land. Related with any objections from all concerned. Who are having any objections, therefore it is to inform to the general public that. If anybody having any objection related to said facts and persons, may be appear before this Hon'ble court on 02-01-2025 at 10.30 AM, either in person are through on Advocate duly instructed by you, with all relevant documents, failing which the matter will be decided on merits in ex-parte.

// By Order of the Hon'ble Court //
P.VITTAL
Advocate
H-NO.9-3-79, Champapet Hyderabad-500079
Ph. No: 9246578782

IN THE COURT OF THE Ist ADDL SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.No. 767 OF 2016

Between:
Sri.B.Prashanth ...Petitioner / Plaintiff
AND
Smt.B.Hemalatha and others ...Respondents / Defendants

To,
Smt.Bhagya Rekha D/o Late Sri.B.Laxminarayana, R/o H.No. 2-813, Balaji Nagar, Jawahar Nagar, Sri. Ram Nagar Colony, Shameerpet Mandal, R.R. District. ...Defendant No.2

Whereas the plaintiff herein has filed the above mentioned suit against the defendants for Partition and Separate Possession of Suit Schedule Properties. The above mentioned suit i.e., O.S. No.767/2016 is posted to 9-12-2024, for appearance of defendant No.2 in person or through her counsel at 10.30 A.M on the above said date before the above mentioned Hon'ble court, failing which the above suit will be heard and determined ex- parte.

(BY THE ORDER OF THE COURT)
V. Rajendran
ADVOCATE
H.No. 30-1607/1, Surya Nagar Enclave, R.K.Puram, P.O., Secunderabad-56
Cell No.9246334516

IN THE COURT OF THE HON'BLE VII JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT:, AT: HAYATHNAGAR
O.S.No.817 of 2024

Between :
Madaraboina Leela Prasad & others ...Plaintiffs
And
The Tahsildar & another ..Defendants

NOTICE

Take notice that the plaintiffs have filed the above suit for SuitFor Declaration to Declare the Plaintiffs as the Legal Heirs of Late M.S.Bikshapathy S/o.Sarvaiah. The Hon'ble Court was pleasedto-order publication against D-2 and the said suit is posted to 26-11-2024 for your appearance, hence you are hereby directed to be presenton16/12/2024 at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

//BY ORDER OF THIS COURT//
B.NARESH& G.VENKATESH
Advocates
#off: 11-1-30/1,Seethafalmandi Advocates Secundrabad -500061.
Mobile No.9951139522

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGEAT SANGAREDDY
IA.NO.749 OF 2020
IN
O.S.NO.301 OF 2020

Between:
Smt. Bhanuri Kamsamma and others ...Petitioners/Plaintiffs
AND
Smt. Bhanuri Balamma & others ...Respondents/Defendants

NOTICE

To,
1. Sri.Mandava Naveen Babu S/o. Late M. Laxman Rao, Aged about 60 years, OCC: Business, R/o. Laxmi Vihar Phase-1, Plot No.98, Nallagandla Village, Serilingampally Mandal, R.R. District.
2. Sri Kakatiya Shelters Pvt. Ltd., Regd. Office at 8-2-595/3, Plot No. 12, Road No. 10, Banjara Hills, Hyderabad 500 034, Rep. by its General Manager Sri.Jayasurya Kotla S/o. Late Gopala Krisha,
3. Smt.Nutakki Karuna W/o. N.Bhargava, Aged about 49 years, Occ: House hold, R/o.H.No.8-3-405, Rajeev Nagar, Hyderabad

Take Notice that the above named plaintiffs Bhanuri Kamsamma and others have filed the suit for partition and separate possession in respect of the suit schedule property on the file of the Hon'ble Prl Junior Civil Judge at Sangareddy against you. That the above case is posted to 27/01/2025 for your appearance and you make it convenient and appear before the Hon'ble Prl Junior Civil Judge, at Sangareddy on 27/01/2025 at 10.30 AM by in person or through Advocate to represent the case or else you will be set ex-parte and the case will be decided in your absence.

//by court order//
G.Hanumantha Reddy
Advocate, Sangareddy

2కే రన్ విజయవంతం చేయండి



- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజాపాలనా విజయోత్సవాల్లో భాగంగా గురువారం సికింద్రాబాద్ జింఖానా గ్రౌండ్స్‌లో ఉదయం 7గంటలకు 2కె రన్ నిర్వహిస్తున్నామని, ఈ 2కే రన్‌లో ప్రతిఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ డిపార్టుమెంట్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ వారి ఆదేశానుశారం ప్రజా పాలనా ప్రజా విజయోత్సవాల వేడుకల్లో భాగంగా ఉదయం 7.00 గంటలకు జిల్లా యువజన క్రీడా అధికారి కార్యాలయం దగ్గర ఉన్న జింఖానా గ్రౌండ్స్‌లో 2కే రన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అన్ని డిపార్టుమెంట్లకు సంబంధించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని 2కే రన్‌ను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

గిన్నిస్ రికార్డ్ లక్ష్యంగా 3 వేల కిలోల తేనె కేక్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అనేక రకాల వరల్డ్ రికార్డ్స్‌ను బ్రేక్ చేసిన నగరం మరో అరుదైన ఫీట్‌కు సిద్ధమైంది. నగరానికి చెందిన హార్లీస్ ఇండియా గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ లక్ష్యంగా ఓ అపురూప దశ్యాన్ని డిసెంబర్ 6న ఆవిష్కరించనుంది. ఇందు కోసం ఏకంగా 3 వేల కిలోల రష్యన్ మెడోవిక్ హనీ కేక్‌ను తయారు చేస్తున్నట్టు హార్లీస్ ఇండియా ఫైన్ బేకింగ్ సీఈఓ సురేష్ నాయక్ తెలిపారు. హార్లీస్ నైపుణ్యాన్ని, సృజనాత్మకతను, అత్యుత్తమమైన బేకింగ్ ఆవిష్కరణలను ప్రపంచానికి చాటి చెప్పేలా స్వచ్ఛమైన తేనెతో తయారయ్యే దీని బరువు సుమారు 3 వేల కిలోలు కాగా 7 అడుగుల వెడల్పు, 70 అడుగుల ఎత్తు ఉండే భారీ కేక్ తయారుచేసి గతంలో స్పిన్నీస్ దుబాయ్ సష్టించిన మునుపటి రికార్డును 10 రెట్లు మిన్నగా బద్దలు కొట్టేందుకు గొప్ప ప్రయత్నంగా ఆయన వివరించారు. ఈ అరుదైన అపురూప కార్యక్ర మం 6న హైదరాబాద్ మాయా కన్వెన్షన్ సెంటర్‌లో మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని, దీనితో పాటు వినోద కార్యక్రమాలు,బేకింగ్ ప్రదర్శనలు ఉంటాయని ప్రకటించారు.

24 మహిళా గ్రూపులకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ





నవతెలంగాణ-కంటోన్మెంట్

తెలంగాణ ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవ సంబరాలలో భాగంగా బుధవారంకంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ మహిళకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు. కంటోన్మెంట్ మారేడ్‌పల్లి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 24 గ్రూపులకు చెందిన 240 మంది మహిళలకు మొత్తం రూ. 2 కోట్ల 36 లక్షల అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అందజేస్తూ మహిళలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యులను చేస్తున్నదని తెలిపారు. అలాగే తెలంగాణలో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారి కాళ్ల మీద వారు నిలబడేలా చేయాలని, మహిళలను కోటీశ్వరులను చేయాలనే ఉద్దేశంతో సర్కారు పనిచేస్తున్నదన్నారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈవో విజయ్ పల్లవి, మెప్మా అధికారి ప్రకాష్ , బ్యాంకు అధికారులతో పాటు మహిళలు పాల్గొన్నారు.

బోర్వెల్ ఏర్పాటుకు శంకుస్థాపన

కంటోన్మెంట్ 7 వార్డ్ తిరుమలగిరి ఎల్ఐసీ ఏఎన్ఆర్ బిల్డింగ్ వాసుల నీటి సమస్య తీర్చడంకోసం ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన పవర్ బోర్‌వెల్ ను ఎమ్మెల్యే శ్రీగణేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య ఉందని స్థానికులు గతంలో విన్నవించగా సమస్యను పరిష్కరిస్తానని హామీనిచ్చి.. నేడు బోర్‌వెల్‌ను ప్రారంభించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు

హాజరైన ఎమ్మెల్యే శ్రీ గణేష్

నవతెలంగాణ-కంటోన్మెంట్

చిన్న తోకటలోని గడి మైసమ్మ, రేణుక ఎల్లమ్మ దేవాలయంలో బుధవారం వారం వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్, మార్కెట్ మాజీ చైర్మెన్ శ్రీనివాస్, ఆలయ ప్రతినిధులు, స్థానిక ప్రతినిధులు పాల్గొన్నారు



రోజుల కొద్దీ రోడ్ల నిర్మాణాలు



- కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్న వైనం
- ఇష్టానుసారంగా తవ్వడంతో డ్రయినేజీ పైప్ లైన్లు ధ్వంసం
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు

నవతెలంగాణ-ఓయూ

రోజుల కొద్దీ రోడ్ల నిర్మాణాలు, ఇంజినీరింగ్ అధికారుల పట్టింపులు లేకపోవడం, కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా వ్యహరిస్తున్న దుస్థితి నెలకొనడం, ఆపై రోడ్లు తవ్వుతున్న సమయంలో ప్రొక్లెన్ డ్రైవర్స్ నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో స్థానికుల పాలిట ఇబ్బందిగా మారిందని విమర్శలు వెలువెత్తుతున్నాయి.

హైదరాబాద్‌తార్నాక డివిజన్ పరిధిలోని లాలాపేటలో వివేకానంద చౌక్ రోడ్డులో మున్సిపల్ అధికారులు ఇటీవల సీసీ రోడ్డు నిర్మాణం కోసం రోడ్డంతా తవ్వారు. అధికారులు వర్క్ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లేని కారణంగా సదరు కాంట్రాక్టర్ రోడ్డును ఇష్టానుసారంగా తవ్వి వేయడంతో కింద ఉన్న డ్రయినేజీ పైప్ లైన్లు, నల్లా పైపులు ధ్వంసమయ్యాయి. దీంతో గత వారం రోజులుగా తవ్విన రోడ్డులో డ్రయినేజీ పొంగిపొర్లడంతో రోడ్డు అంతా బురదగా మారింది. అసలే వర్షాలు పడుతుండడం, దుర్వాసన వస్తుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులు గత కొన్ని రోజుల నుంచి ఈ మురుగును భరించలేకపోతున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి ధ్వంసమైన డ్రయినేజీ పైపులైన్లు, నల్లా పైపులను బాగు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. వీలైనంత తొందరగా సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నారు. అధికారుల పట్టింపు లేని ధోరణి, కాంట్రాక్టు ఇష్టానుసారంగా వ్యహరిస్తున్న తీరుతో స్థానికుల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి. పలు వైపు లైన్స్ పగిలి పోయి వాటి మరమ్మతులకు వేలాది రూపాయలు వెచ్చించాల్సి వస్తున్నదని వారు అసంతప్తి వ్యక్తం చేస్తున్నారు. వీరి నిర్లక్ష్యం కారణంగా తాము ఆర్థికంగా నష్టపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇక రోడ్డు నిర్మాణం కూడా సకాలంలో పూర్తి చేయకపోవడంతో స్థానికుల, వాహన దారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నట్టు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల డ్రయినేజీ నిర్మాణం, మరమ్మతులకు తవ్వకాలు చేపట్టి నెలల తరబడి గుంతలు, పూడ్చడం లేదని డివిజన్ వాసుల నుంచి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక లాలాపేట్‌లో నిర్మాణం చేస్తున్న రోడ్డు పనులపై స్థానిక ఎమ్మెల్యేకు సహితం సమాచారం లేదని సమాచారం. అధికార పార్టీ వారే ఈ రోడ్డు నిర్మాణం కోసం నిధులు తెప్పించుకుని నిర్మాణం చేస్తున్నారని తెలిసింది.



తక్షణమే మరమ్మతులు చేపట్టాలి



అధికారుల పట్టింపులు కరువై,కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా తవ్వడంతో సంవత్సరం క్రితమే ఏర్పాటు చేసిన వాటర్ పైపు లైన్ , డ్రయినేజీ లైన్ పగిలి పోయాయి. పలువురు స్థానికులకు పైపు లైన్స్ మరమ్మతులు చేపట్టడానికి రూ. 12 వేల నుంచి 20 వేల వరకు ఖర్చులవుతాయి. వారు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తాము మూల్యం చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. పగిలిన డ్రైన్, వాటర్ పైపు లైన్‌లను అధికారులు లేదా కాంట్రాక్టర్ యే మరమ్మతులు చేయించాలి, ఇక డ్రయినేజీ పొంగి దుర్వాసన సమస్యతో ఇక్కడి పాఠశాల విద్యార్థులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తక్షణమే మరమ్మతులు చేపట్టి రోడ్డు నిర్మాణ పనులు కూడా సాధ్యమైనంత త్వరగ పూర్తి చేయాలి, ఇంజినీరింగ్ విభాగం అధికారులు బాధ్యతలు విస్మరించి ఫోన్స్ లిఫ్ట్ చేయక పోవడం సమంజసం కాదు.

- కురెళ్లి. నాగరాజు గౌడ్ ,స్థానికుడు

నగరంలో 50 పార్లర్‌ల ఏర్పాటుకు సన్నాహాలు



- విజయ డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

రానున్న రోజుల్లో హైదరాబాద్‌లో నూతనంగా 50 పార్లర్ లను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు విజయ డెయిరీ చైర్మెన్ గుత్తా అమిత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ పాడి పరిశ్రమాభివద్ధి సహకార సమాఖ్య (విజయ తెలంగాణ డెయిరీ) రాష్ట్రంలో పాల ఉత్పత్తుల అమ్మకాలు పెంచడానికి నూతనంగా పార్లర్స్‌ను ఏర్పాటు చేస్తున్నదని చెప్పారు. పార్లర్స్ ద్వారా నాణ్యమైన విజయ తెలంగాణ పాలు, పాల ఉత్పత్తులు ప్రజలకు మరింత చేరువవుతాయన్నారు. అంతేకాకుండా నిరుద్యోగులకు ఉపాధి కలుగుతుందన్నారు. బుధవారం రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మెన్ మనాల మోహన్ రెడ్డి సౌజన్యంతో అబిడ్స్ రోడ్, బషీర్ బాగ్ కార్యాలయం ప్రాంగణంలో కోపరేటివ్ యూనియన్ ఆఫీస్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన విజయ తెలంగాణ డెయిరీ పార్లర్‌ను మేనేజింగ్ డైరెక్టర్, ఐఏఎస్ కె. చంద్రశేఖర్ రెడ్డి, కోపరేటివ్ యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.వి. అన్నపూర్ణలతో కలిసి విజయ డెయిరీ చైర్మెన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ అధికారులు, కోపరేటివ్ యూనియన్ అధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో మరిన్ని పార్లర్‌లను ఏర్పాటు చేయడానికి పేపర్ నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిపారు. మరో వైపు సీఎం రేవంత్ రెడ్డి సహకారాన్ని తీసుకొని విజయ డైయిరీని విజయపథంలో నిడిపించటానికి చైర్మెన్ ప్రత్యేక దృష్టి తో ముందుకు సాగుతున్నారు.

అరుణోదయ 50 వసంతాల కరపత్రాల విడుదల



నవతెలంగాణ-ఓయూ

అరుణోదయ పురుడుబోసుకున్న ఉస్మానియా ఇంజినీరింగ్ కాలేజీలో బుధవారం ఆహ్వాన సంఘం కరపత్రం ఆవిష్కరణ నిర్వహించారు .అరుణోదయ సాంస్కతిక సమాఖ్య 50 వసంతాల (1974-2025) ప్రస్థానానికి జేజేలు పలుకుతూ, డిసెంబర్ 14, 15 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే సభలకు స్వాగతం పలుకుతూ 200 మందికి పైగా సభ్యులతో ప్రొ. జయధీర్ తిరుమలరావు అధ్యక్షతన గత నెల 24న ఆహ్వాన సంఘం ఏర్పడింది. "ఆధిపత్య మత చాందసవాదం - సాంస్కతిక సామ్రాజ్యవాదం" లను ఓడిరచే లక్ష్యంతో జరుగుతున్న అరుణోదయ 50 ఏళ్ల సభలను ఎత్తిపడుతూ, ఆహ్వాన సంఘం రూపొందించిన కరపత్రాన్ని నేతలు ఆవిష్కరించారు. రెండు తరాలుగా పయనిస్తూ ఒక తరం వెళ్ళిపోతున్నది, నూతన తరానికి వారధి పెడుతూ మిగిలిన వాళ్ళం చేయాల్సిన కషిని ప్రజా సాంస్కతిక ఉద్యమం ఎదుర్కొంటున్న సవాళ్లను చర్చించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో ఉంది. అందుకే ఈ కార్యక్రమానికి మరోసారి ప్రగతిశీల ఆలోచన పరులందరిని ఆహ్వానిస్తూ ఈ కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయధీర్ తిరుమల రావు, విమలక్క, ఆచార్య కట్టా భగవంత రెడ్డి, మల్లూస్వర్, రమేష్ పోతుల, అల్లూరు విజయ్, ప్రభాకర్, నాగిరెడ్డి, యలవర్తి ధనలక్ష్మి, మోత్కూరి శ్రీనివాస్, రాము, పల్స గిరి , విద్యార్థులు పాల్గొన్నారు.

బోరబండ లో వికలాంగులకు వీల్ చైర్లు పంపిణీ

- ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ బాబా ఫసివుద్దీన్



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

బోరబండ డివిజన్‌లోని ఎస్ఆర్ఆర్ పురం సైట్ -2 లొగల సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కమ్యూనిటి హల్‌లో జీహెచ్ఎంసీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల సాధికారత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ బోరబండ కార్పొరేటర్ మొహమ్మద్ బాబా ఫసివుద్దీన్ పాల్గొని వికలాంగులకు వీల్ చైర్లు, స్టీల్ హ్యాండ్ స్టిక్స్, ట్రై - సైకిల్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట్ కిషన్ రావు, యూసీడీ కమ్యూనిటీ ఆర్గనైజర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు కేటీఆర్‌కు ఆహ్వానం



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

రహమత్ నగర్ డివిజన్ ఎస్పీఆర్ హిల్స్ గ్రౌండ్‌లో డిసెంబర్ 14న జరగబోయే జూబ్లీహిల్స్ క్రిస్టియన్ ఫోరమ్ వారి గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా రావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను స్థానిక క్రైస్తవ మత పెద్దలు కోరారు. బుధవారం తెలంగాణభవన్‌లో ఆయనను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌తో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. స్పందించిన కేటీఆర్ తప్పకుండా గ్రాండ్ క్రిస్మస్ వేడుకలకు హాజరవుతానని ఎమ్మెల్యేకు, క్రైస్తవ మత పెద్దలకు హామీనిచ్చారు

వికలాంగులు అన్ని రంగాల్లో సత్తా చాటాలి



- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

నవతెలంగాణ-బంజారాహిల్స్

వికలాంగులు అన్ని రంగాల్లో తమ సత్తాచాటాలని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. వికలాంగులు పట్టుదలతో అన్ని విధాల మరింత ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం ఖైరతాబాద్ జోన్ జూబ్లీహిల్స్ సీ.ఎం.టీ.ఐ ట్రెనింగ్ సెంటర్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలిసి మేయర్ పాల్గొని వికలాంగులకు ఉపకరణాలు, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు తదితరాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. వారు అన్ని రంగాల్లో ముందుండి తమ కాళ్ళ మీద తాము జీవించే విధంగా నిర్దిష్ట ప్రణాళిక రూపొందించుకొని అందుకు అనుగుణంగా పట్టుదల, మనోధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ వికలాంగులు ఏ విషయంలోను నిరుత్సాహ పడవద్దని, ఎక్కడా వెనకంజ వేయకుండా స్ఫూర్తి, పోటీతత్వంతో తమ వైకల్యాన్ని అధిగమించి అనుకున్నది సాధించాలన్నారు. ప్రభుత్వపరంగా వికలాంగులకు అందించాల్సిన సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ప్రభుత్వం వికలాంగులకు అన్ని విధాల సహకరిస్తుందని తెలిపారు. యూసీడీ అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ సభ్య సమాజంలో వికలాంగులు ఎవరికి తీసిపోరని, వారిలో నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, మనోనిబ్బరంతో, ధైర్యంగా ముందుకు వెళ్లి తమ లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించడంతో పాటు జీహెచ్ఎంసీలోని 30 సర్కిల్లో గుర్తించిన 3,619 మంది వికలాంగులకు రూ.3.15 కోట్ల విలువగల 7,576 సహాయ పరికరాలు, ఉపకరణాలు పంపిణీ చేస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా బుధవారం 81 మంది లబ్దిదారులకు 99 సహాయ పరికరాలు, ఉపకరణాలు పంపిణీ చేశారు. 16 వీల్ చైర్లు, వీల్ చైర్ విత్ కమోడి ఒకటి, నడవడానికి ఉపయోగించే కర్రలు మీడియం 4, పెద్దవి 8, అడ్జస్టబుల్ ఎల్బో కర్రలు 8, సుగమ్య కేన్ లు 5, హెూల్డబుల్ వాకర్ ఒకటి, నీ బ్రేస్ 18, డిజిటల్ వినికిడి పరికరాలు 16, ట్రై సైకిళ్లు 21, బ్రెయిలీ కిట్ ఒకటి పంపిణీ చేశారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని మేయర్ సందర్శించారు. వైద్య శిబిరంలో చేస్తున్న పరీక్షలు, ఇస్తున్న మందులు తదితరాలను పరిశీలించారు. డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి, ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, లబ్దిదారులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

జనాభా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలి



- ఏకసభ్య కమిషన్‌కు జనసేన సీనియర్ నాయకుడు సాంబశివుడు వినతి

నవతెలంగాణ-కంటోన్మెంట్

ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ ద్వారా 59 కులాలకు జనాభా దమాష ప్రకారం రిజర్వేషన్ లను తక్షణమే కల్పించాలని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు బైరపోగు సాంబశివుడు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తార్‌ను మంగళవారం హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపైన సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును జనసేన అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వాగతించారని గుర్తు చేశారు. జనసేన రాష్ట్ర ఇన్‌చార్జి వేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తూనే ఎస్సీ కులాలలో ఐక్యతను చాటుతూ అందరికి సమాన అవకాశాలు కల్పించాలని, సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే జనసేనలో ఉండే మాదిగ నాయకులందరు కలిసి ఏకసభ్య కమిషన్‌ను కలిసి తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతిపత్రం ఇచ్చినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ముక్కురాల కష్ణ, రమేష్, స్వామి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టుకు ప్రసిద్ధ విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారి కామధేను అవార్డు



నవతెలంగాణ-బేగంపేట్

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ తర్వాత మూడో స్థానంలో ఉన్న విశ్వగురు వరల్డ్ రికార్డు సంస్థ రాష్ట్ర స్థాయి కామధేను అవార్డును సీనియర్ జర్నలిస్టును ఎంపిక చేసింది. 25 సంవత్సరాల నుంచి మీడియా రంగంలో ఉన్న లక్ష్మీనివాస్ గద్దె దీనికి ఎంపికయ్యారు. వాస్‌గా గుర్తింపు పొందిన ఆయన హైదరాబాద్ కేంద్రంగా ఏడు సంవత్సరాలు ప్రముఖ దిన పత్రికలలో పనిచేశారు. 2005 నుంచి హైదరాబాద్ కేంద్రంగా స్థానిక సంస్థలపై ప్రజా పరిషత్, 2017 నుండీ అమరావతి కేంద్రంగా రైతు పరివార్, రెవెన్యూ టుడే అనే శాఖా సంబంధిత జర్నల్స్ కు ఎడిటర్ గా పనిచేస్తున్నారు.దీనితో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలో ఉన్న 'మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగుకు కేంద్ర కమిటీ అధ్యక్షులుగా ఉన్నారు. అంతే కాకుండా యశోద ఫౌండేషన్ అధ్యక్షులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక సేవా, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జర్నలిస్టు గానే కాకుండా అనేక సేవా కార్యక్రమాలతో ముందుకెళ్తున్న లక్ష్మీనివాస్ గద్దెను ఈ అవార్డు వరించింది..



చేనేతకు ప్రోత్సాహం అందించాలి

- ఛాయాదేవి రుద్రరాజు

నవతెలంగాణ - బంజారాహిల్స్

చేనేతకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని మిసెస్ ఇండియా తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్ 2023 విజేత ఛాయాదేవి రుద్రరాజు అన్నారు. బుధవారం సాయంత్రం బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12లోని కళింగ కల్చరల్ హాలులో ఏర్పాటైన జాతీయ చేనేత పట్టు వస్త్ర ప్రదర్శనను ఆమె ప్రారంభించారు. అనంతరం అక్కడ హాల్‌లో కొలువుదీరిన చేనేతకారుల వస్త్రోత్పత్తులు తిలకిస్తూ, చేనేత కారులతో వాటి తయారీ విధానం, ప్రత్యేకత తెలుసుకుంటూ కలవడిగా తిరుగుతూ మాట్లాడారు. భారతీయ సంస్కతిలో పట్టు, హ్యాండ్ లూమ్ వస్త్రో ఉత్పత్తులకు ఎంతో ప్రత్యేకత ఉందని తెలిపారు. ఈ ఉత్పత్తులకు నేటికీ వన్నె తగ్గలెదన్నారు. నేటి తరం యువతలో కూడా హ్యాండ్ లూమ్ ఉత్పత్తులను ఎంతో ఆదరిస్తున్నారని, ప్రతి ఒక్కరూ చేనేతకారులను మరింత ప్రోత్సహించాలన్నారు. నిర్వాహకులు జయేష్ గుప్తా మాట్లాడుతూ ఈ నెల 8వ తేదీ వరకు కొనసాగనున్న ప్రదర్శనలో దేశంలోని 14 రాష్ట్రాల నుంచి చేనేతకారులు, చేతి పని బందాలు తమ సిల్క్ హ్యాండ్ లూమ్ చీరలు, డ్రెస్ మెటిరియల్ వంటి 75 వేల రకాల వస్త్రో ఉత్పత్తులను అందుబాటులో ఉంచారని వివరించారు.

పాఠశాలను కార్పొరేటర్ ఆకస్మిక తనిఖీ





నవతెలంగాణ-ఓయూ

సీతఫలమండిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీతాఫల్‌మండి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ప్లేట్‌లో ఉన్న భోజనాన్ని ఆమె రుచి చూశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో మాట్లాడుతూ. పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించేలా చూడాలని సూచించారు కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల మాటలు విని అనుకున్న లక్ష్యం వైపు అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. ఎలాంటి సమస్య ఉన్నా తమ దష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ జయలక్ష్మికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్

మధుర నగర్‌లోని కమ్యూనిటీ హాల్ మూడవ అంతస్తు పనులను సీతాఫల్ మండి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ బుధవారం పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులను రూ. 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నట్టు తెలిపారు.శుభకార్యాలకు ఫంక్షన్ హాల్ బుక్ చేసుకున్నవారికి సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు శైలందర్ పాల్గొన్నారు.

జుట్టు పొడిబారకుండా..

శీతాకాలం ఉష్ణోగ్రతలు పడిపోవడం చలిగాలుల కారణంగా జుట్టు పొడిబారడం, నిర్జీవంగా మారడం, చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి. ఈ సీజన్‌లో హెయిర్ కేర్ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఈ సీజన్‌లో జుట్టు పొడిబారకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఒకసారి చూద్దాం...

సరిపడా నీళ్లు తాగండి..

శీతాకాలంలో చాలామంది నీళ్ళ సరిగా తాగరు. ఈ కాలంలో తగినంత నీరు తాగడం చాలా ముఖ్యం. శరీరం హైడ్రేట్‌గా ఉండాటనికి, కణాలు, కణజాలాలలో ఆక్సిజన్ ప్రవాహాన్ని ప్రోత్సహించడానికి, జుట్టు హెల్తీగా ఉండాటానికి, హెయిర్ గ్రోత్‌ను



ప్రోత్సహించడానికి సరిపడా నీళ్ల తాగటం చాలా అవసరం. ఈ సీజన్‌లో జుట్టు పొడిబారకుండా రక్షించుకోవడానికి.. రోజుకు కనీసం రెండు నుంచి మూడు లీటర్ల నీళ్ల తాగాలి.

సీజనల్ ఫుడ్స్ తినండి..

సీజనల్‌గా దొరికే కూరగాయలు, పండ్లు మన రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి. మన శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఇవి జుట్టుకు కూడా పోషణ అందించి, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ సీజన్‌లో దొరికే పండ్లు, కూరగాయలు కచ్చితంగా తీసుకోవాలి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ మెండుగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి.

వేయించిన ఆహారానికి దూరంగా...

చలికాలం జుట్టును ఆరోగ్యంగా ఉంచుకోవడానికి.. వేయించిన ఫుడ్స్‌కు దూరంగా ఉండాలి. శీతాకాలం రుచికరమైన వంటకాలను ఆస్వాదించవచ్చు. మితంగా తీసుకుంటేనే ఆరోగ్యానికి మంచిది. ఏదైనా అధికంగా తీసుకోవడం వల్ల శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి పెరుగుతుంది. చర్మం, జుట్టు కణాలకు రక్తం ఆక్సిజన్ సరఫరాకు ఆటంకం కలుగుతుంది.

నూనె అప్లై చేయడం మర్చిపోవద్దు..

చలికాలంలో జుట్టుకు ఎంత తరచుగా నూనె పెడితే అంత మంచిది. ఇది జుట్టులోని తేమ శాతం ఎక్కువ సమయం నిలిచి ఉండటానికి సహాయపడుతుంది. ఇది జుట్టు పొడిబారకుండా రక్షిస్తుంది.

స్నానం ఇలా వద్దు..

ఈ కాలంలో వాతావరణం చల్లగా ఉండి, వేడినీటితో స్నానం, తలస్నానం చేస్తూ ఉంటారు. అయితే స్నానానికి బాగా వేడిగా ఉన్న నీళ్లను ఉపయోగించకూడదు. గోరు వెచ్చని నీటిని ఉపయోగించాలి. ఎక్కువ వేడిగా ఉన్న నీటిని ఉపయోగిస్తే చర్మం, శిరోజాల్లోని సహజనూనెల శాతం తగ్గిపోయి పొడిగా, నిర్జీవంగా మారతాయి.

శీతాకాలంలో అన్నంకు బదులు వేడివేడిగా, స్పైసీగా ఏవైనా తినాలనిపిస్తుంది. రాత్రిపూట చపాతీలు తినేవారు అదే పిండితో పరాటాలు చేసుకోవచ్చు. పరాటాలను వివిధ రకాల స్టఫింగ్‌తో చేస్తారు కాబట్టి ఆరోగ్యానికి కూడా మేలే చేస్తుంది. కొన్నిసార్లు మెంతికూర, కొన్నిసార్లు క్యాబేజీ, కొన్నిసార్లు బంగాళాదుంప, పనీర్ ఇలా ఎన్నో స్టఫింగ్‌లతో పరాటాలను చేసుకోవచ్చు. ఇలా రుచికరమైన పరాటాల్లో కొన్ని నేటి మానవిలో....

పరాటాలతో పసందుగా



జొన్నపిండితో

జొన్నలు ఆరోగ్యానికి చాలా మంచిది. డయాబెటిస్ పేషంట్లు, చిన్న చిన్న అనారోగ్య సమస్యలున్నవారు రోజుకు ఒకటి రెండు జొన్న రొట్టెలు తింటే శరీరానికి కావాల్సిన శక్తి వస్తుంది. రోజూ జొన్న రొట్టెతింటే రోగనిరోధక శక్తి బాగా పెరుగుతుంది. జొన్న రొట్టె అనగానే చాలా మందికి బోర్ కొడుతుంది. కానీ ఈ జొన్న పరాటా చాలా టేస్టీగా వుంటుంది. ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌గా, లేదా రాత్రి డిన్నర్‌లోకి తీసుకోవచ్చు.

కావలసిన పదార్థాలు : జొన్న పిండి - ఒక కప్పు, గోధుమ పిండి - పావు కప్పు, మెంతి ఆకులు - కట్ చేసినవి ఒక కప్పు, ఉప్పు - రుచికి సరిపడ, దనియాల పొడి - ఒక స్పూన్, కారం - అర స్పూను, పచ్చిమిర్చి పేస్టు - అర స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - అర స్పూను, జీలకర్ర పొడి - అర స్పూను, పసుపు - పావు స్పూను, నువ్వులు - మూడు స్పూన్లు, పెరుగు -



ముప్పావు కప్పు. నూనె - తగినంత.

తయారీ విధానం : ముందుగా జొన్నపిండిని మిక్సింగ్ బౌల్‌లోకి తీసుకోవాలి. పరాటాలు బాగా రావటానికి పావు కప్పు గోధుమపిండిని అందులో కలుపుకోవాలి. పిండిలో ఒక కప్పు కట్ చేసిన మెంతి ఆకులు, లేదా పాలకూర ఆకులను తీసుకోవాలి. రుచికి సరిపడ ఉప్పు, దనియాల పొడి, కారం, అర టీస్పూన్ పచ్చిమిర్చి పేస్టును వేసుకోవాలి. అలాగే అల్లంవెల్లుల్లి పేస్టు, జీలకర్ర పొడి, పసుపు, మూడు స్పూన్ల నువ్వులను వేసుకోవాలి. నువ్వులతో పరాటాల రుచి మారుతుంది. బౌల్‌లో పిండిని బాగా కలపాలి. ఇందులో పెరుగును కూడా యాడ్ చేసుకోవాలి. ఒక స్పూను నూనెను కూడా వేసుకొని బాగా మిక్స్ చేసుకోవాలి. పిండిని బాగా కలుపుకోవాలి. మరీ గట్టిగా ఉంటే కొద్దిగా నీళ్ల పోసుకుని స్మూత్‌గా వచ్చేలా కలుపుకోవాలి. కొంచెం పిండి ముద్దను తీసుకొని గుండ్రంగా చేసుకోవాలి. తరువాత పొడి జొన్నపిండిలో డిప్ చేసి చపాతీలా రోల్ చేసుకోవాలి. మరీ మందంగా, మరీ సన్నగా కాకుండా పరాటాలు ఎలాగైతే చేస్తామో అలాగే రోల్ చేసుకోవాలి. ఇప్పుడు పెనం మీద వేసేముందు పరాటాపై కొన్ని నువ్వులను చల్లుకోవాలి. ఇలా చేయడం వల్ల పరాటా చూడ్డానికి బాగుండటమే కాకుండా పిల్లలూ ఇష్టంగా తింటారు. పెనంపెట్టి, మంటను హై ఫ్లేమ్‌లో పెట్టి పరాటాను రెండు పక్కలా కాల్చాలి. రెండు పక్కల నెయ్యిని వేసుకొని జాగ్రత్తగా మంటను అడ్జస్ట్ చేసుకుంటూ పరాటాను కాల్చుకోవాలి. మిగిలిన మొత్తం పిండిని కూడా ఇలా చేసుకోవాలి. ఇక దీంతో జొన్న పరాటా రెడీ అయినట్టే. పెరుగుతో ఈ పరాటాను సర్వ్ చేసుకోవచ్చు. రుచి మాత్రమే కాదు ఆరోగ్యానికీ మంచిది.

ఉల్లిపాయతో..

కావలసిన పదార్థాలు : గోధుమ పిండి - రెండు కప్పులు, ఉల్లిపాయలు - రెండు, కారం - అర స్పూను, అల్లం వెల్లుల్లి పేస్టు - ఒక స్పూను, నెయ్యి - నాలుగు స్పూన్లు, పచ్చిమిర్చి - రెండు, చాట్ మసాలా - ఒక స్పూను, కొత్తిమీర తరుగు - ఒక స్పూను, ఉప్పు - రుచికి సరిపడా,

తయారీ విధానం : ఉల్లిపాయ పరాటా చేయడానికి గోధుమపిండిని ఒక గిన్నెలో వేసుకోవాలి. ఆ పిండిలో ఒక స్పూను ఆయిల్ వేసి బాగా కలపాలి. రుచికి సరిపడా ఉప్పును కూడా వేయాలి. తర్వాత పిండిని గోరువెచ్చని నీటితో మెత్తగా కలుపుకుని కొద్దిసేపు పిండిని బాగా నాననివ్వాలి. ఈలోపు పరాటా స్టఫింగ్‌ను సిద్ధం చేసుకోవాలి. ఉల్లిపాయలను సన్నగా తరిగి ఓ గిన్నెలో వేసుకోవాలి. అందులో ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. తరువాత ఉల్లిపాయలోని నీటిని చేత్తోనే పిండుకోవాలి. ఆ ఉల్లిపాయలో కారం, అల్లం వెల్లుల్లి పేస్టు, పచ్చిమిర్చి తరుగు, కొత్తిమీర



తరుగు, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలుపుకోవాలి. అంటే స్టఫింగ్ రెడీ అయినట్టే.

గోధుమపిండి నుంచి చిన్న ముద్దను తీసి పూరీలా ఒత్తుకోవాలి. మధ్యలో ఉల్లిపాయ స్టఫింగ్ పెట్టి చుట్టూ మూసేసి మళ్లీ పరాటాలా ఒత్తుకోవాలి. స్టవ్ మీద పెనం పెట్టి నెయ్యి వేయాలి. అందులో పరాటాలను వేసి కాల్చాలి. రెండు వైపులా రంగు మారేవరకు కాల్చుకోవాలి. అంతే.. రుచికరమైన ఉల్లిపాయ పరాటా రెడీ అయినట్టే. దీన్ని తినేందుకు ఎలాంటి చట్నీ అవసరం లేదు.

ముల్లంగితో

కావలసిన పదార్థాలు : గోధుమపిండి - రెండు కప్పులు, ముల్లంగి తురుము - ఒక కప్పు, నూనె - సరిపడినంత, కొత్తిమీర తురుము - రెండు స్పూన్లు, ఉప్పు - రుచికి సరిపడా, జీలకర్ర పొడి



- అర స్పూను, ధనియాలు పొడి - అర స్పూను, గరం మసాలా - అర స్పూను.

తయారీ విధానం : ఒక గిన్నెలో గోధుమ పిండిని వేసుకోవాలి. అందులోనే ఉప్పును, నూనెను కూడా వేసి కలుపుకోవాలి. తర్వాత నీళ్ల పోసి చపాతీ పిండిలాగా కలుపుకొని అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ముల్లంగిని సన్నగా తురిమి నీళ్లలో వేయాలి. ఆ నీళ్ల నుంచి ముల్లంగి తురుమును తీసి గట్టిగా పిండి ఒక గిన్నెలో వేసుకోవాలి. ఆ గిన్నెలోనే పచ్చిమిర్చి తరుగు, అల్లం తరుగు, గరం మసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి, కొత్తిమీర తరుగు వేసి బాగా కలుపుకోవాలి. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేయాలి. ఈ ముల్లంగితో కలుపుకున్న మిశ్రమాన్ని అందులో వేసి పచ్చివాసన పోయేదాకా వేయించుకుని పక్కనపెట్టుకోవాలి. ఇప్పుడు గోధుమపిండి నుంచి చిన్న ముద్దను తీసి చపాతీలా వత్తి దాని మధ్యలో ముల్లంగి మిశ్రమాన్ని పెట్టి చపాతీలా ఒత్తుకోవాలి. స్టవ్ మీద పెనం పెట్టి నూనె వేసి ఈ ముల్లంగి పరోటాను రెండు వైపులా కాల్చుకోవాలి. అంతే టేస్టీ పరోటా రెడీ అయినట్టే. ఇది ఎంతో ఆరోగ్యకరమైనది. కేవలం డయాబెటిస్ పేషంట్లే కాదు ఎవరైనా కూడా దీన్ని తినవచ్చు. ఈ ముల్లంగి పరోటాను చికెన్‌తో తిని చూడండి. రుచి ఎంతో బాగుంటుంది.



మెంతి ఆలూతో..

కావలసిన పదార్థాలు : శనగపిండి - పావు కప్పు మైదా పిండి -రెండు స్పూన్లు, ఉడికించిన బంగాళదుంపలు - పావుకిలో, మెంతి ఆకులు - సన్నగా తరిగినవి రెండు కప్పులు, ఉప్పు - రుచికి సరిపడా, పచ్చిమిర్చి - నాలుగు, కారం - ఒక స్పూను,

తయారీ విధానం : ముందుగా ఓ గిన్నెలోకి కొంచెం శనగపిండి, మరికొంచెం మైదా వేసుకోవాలి. తర్వాత అందులో ఉడికించిన బంగాళదుంపలు వేసి బాగా కలపాలి. అందులోనే సన్నగా తరిగిన మెంతి ఆకు వేయాలి. సరిపడా ఉప్పు, పచ్చిమిర్చి ముక్కలు వేయాలి. అలాగే కారం, సాల్ట్‌ను జత చేయాలి.

ఇప్పుడు అవసరమైతే కొద్దిగా నీళ్ల పోసి, నెయ్యి లేదా వెన్నను జత చేస్తూ మెత్తగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కాసేపు అలానే వదిలేసి, చపాతీల్లా ఒత్తుకోవాలి.

అనంతరం పెనంపై సనన్ని మంటపై రెండు వైపులా కాల్చుకుని ప్లేట్ లోకి తీసుకుని పెరుగుతో సర్వ్ చేస్తే ఎంతో రుచిగా ఉంటాయి. ■

పాలస్తీనా నుంచి ఇజ్రాయిల్ వైదొలగాల్సిందే

న్యూఢిల్లీ : తూర్పు జెరూసలేం సహా 1967 నుండి తన ఆక్రమణలో ఉన్న పాలస్తీనా భూభాగం నుండి ఇజ్రాయిల్ వైదొలగాల్సిందేనన్న డిమాండ్‌ను భారత్ సమర్ధించింది. దీనికి సంబంధించి ఐక్యరాజ్యసమితి ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి మన దేశం అనుకూలంగా ఓటేసింది. ఈ ఓటింగ్ మంగళవారం జరిగింది.

ఇజ్రాయిల్-పాలస్తీనా మధ్య జరుగుతున్న ఘర్షణపై అంతర్జాతీయంగా జరుగుతున్న చర్చలో భాగంగానే ఐరాస జనరల్ అసెంబ్లీలో ఓటింగ్ నిర్వహించారు. 'పాలస్తీనా అంశంపై శాంతియుత పరిష్కారం' పేరిట రూపొందించిన ఈ తీర్మానాన్ని సెనెగల్ ప్రతిపాదించగా సభ్య దేశాలు భారీగా మద్దతు తెలిపాయి.

పాలస్తీనా నుండి ఇజ్రాయిల్ వైదొలగాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని 157 దేశాలు ఆమోదించాయి. పాలస్తీనాలో ఇజ్రాయిల్ దురాక్రమణకు స్వస్తి చెప్పేందుకు ఉద్దేశించిన ఈ తీర్మానాన్ని భారత్ సహా మెజారిటీ దేశాలు సమర్ధించాయి. తీర్మానాన్ని కేవలం తొమ్మిది దేశాలు...ఇజ్రాయిల్, అమెరికా, మైక్రోనేసియా, న్యూరూ, పాలవ్, పపువా న్యూ గునియా, అర్జెంటీనా, హంగరీ మాత్రమే వ్యతిరేకించాయి. కామెరూన్, చెచియా, ఈక్వెడార్, జార్జియా, పరాగ్వే, ఉక్రెయిన్, ఉరుగ్వే సహా పలు దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి.

భారత్ వైఖరి ఇదే

తీర్మానాన్ని భారత్ బలపరచడం ప్రాధాన్యతను సంతరించుకుంది. పాలస్తీనా విషయంలో దీర్ఘకాలంగా దేశం అనుసరిస్తూ వస్తున్న వైఖరిని ఇది ప్రతిబింబిస్తోంది. ఒకప్పటి మాండెటరీ పాలస్తీనా (1920-1948 మధ్యకాలంలో మనుగడలో ఉన్న భౌగోళిక రాజకీయ ప్రదేశం) భూభాగంలో రెండు దేశాలను ఏర్పాటు చేసి, తద్వారా ఇజ్రాయిల్-పాలస్తీనా ఘర్షణను నివారించడానికి ఉద్దేశించిన పరిష్కారానికి భారత్ ఎప్పటి నుండో మద్దతు ఇస్తోంది. మధ్యప్రాచ్యంలో శాంతి స్థాపనకు కట్టుబడి ఉన్నామని ఈ ఓటింగ్ ద్వారా భారత్ పునరుద్ఘాటించింది. ఇజ్రాయిల్ దురాక్రమణను అంతం చేసి, స్వతంత్ర పాలస్తీనా దేశాన్ని ఏర్పాటు చేయాలన్న ఐరాస పిలుపుతో ఏకీభవించింది.

తీర్మానంలో ఏముంది?

వివాదాస్పద తూర్పు జెరూసలేం సహా పాలస్తీనా ఆక్రమిత ప్రాంతాల నుండి ఇజ్రాయిల్ తక్షణమే వైదొలగాలని ఐరాస తీర్మానం డిమాండ్ చేసింది. పాలస్తీనా



ప్రజల అవిభాజ్య హక్కులను...ముఖ్యంగా వారి స్వీయ నిర్ణయాధికారాన్ని గుర్తించాలని, స్వతంత్ర దేశాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానం నొక్కి చెప్పింది. అంతర్జాతీయ చట్టానికి...ముఖ్యంగా జూలైలో అంతర్జాతీయ న్యాయస్థానం జారీ చేసిన సలహాపూర్వక సూచనకు కట్టుబడి ఉండాలని ఐరాస తీర్మానం ఇజ్రాయిల్‌ను డిమాండ్ చేసింది. చట్టవిరుద్ధ ఆక్రమణలో ఉన్న పాలస్తీనా భూభాగం నుండి వైదొలగాలని అప్పుడు అంతర్జాతీయ న్యాయస్థానం సూచించింది. కాగా గాజాలో భౌగోళిక లేదా ప్రాదేశిక మార్పులు చేపట్టడాన్ని ఐరాస తీర్మానం తిరస్కరించింది. ఆ ప్రాంతం 1967లో ఆక్రమించుకున్న పాలస్తీనాలో భాగమేనని పునరుద్ఘాటించింది.

పాలస్తీనా-ఇజ్రాయిల్ ఘర్షణను నివారించేందుకు ఐరాస చేసిన తీర్మానం ఆ తరహా ప్రయత్నాలలో మొదటిది ఏమీ కాదు. దీర్ఘకాల సమస్యను పరిష్కరించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలలో అది కూడా భాగమే. పాలస్తీనా భూభాగం నుండి ఇజ్రాయిల్ వైదొలగాలని ఐరాస పదేపదే కోరుతూనే ఉంది. సమస్యకు శాంతియుత పరిష్కారం కనుగొనాలని అనేక దేశాలు కోరుకుంటున్నాయి. ఐరాస తీర్మానం ఇజ్రాయిల్ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాన్ని గురించి ప్రస్తావిస్తూనే విస్తృతమైన భౌగోళిక రాజకీయ అంశాలపై దృష్టి సారించింది. అయితే ఈ విషయంపై అంతర్జాతీయ సమాజంలో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. పాలస్తీనాలో జరుగుతున్న పరిణామాలకు ఇజ్రాయిల్‌ను జవాబుదారీ చేయడాన్ని అమెరికా వంటి కొన్ని దేశాలు వ్యతిరేకిస్తున్నాయి.

గోలాన్ హైట్స్‌పై తీర్మానానికి కూడా...

పాలస్తీనా హక్కులకు మద్దతు ఇచ్చిన భారత్, ఆక్రమిత సిరియన్ గోలాన్ హైట్స్ నుండి ఇజ్రాయిల్ వైదొలగాలన్న మరో ఐరాస తీర్మానాన్ని కూడా సమర్ధించింది. 1967 నుండి సిరియన్ గోలాన్ హైట్స్‌లో ఇజ్రాయిల్ సెటిల్‌మెంట్ నిర్మాణాన్ని, ఇతర కార్యకలాపాలను భారత్ వ్యతిరేకిస్తూ అవి చట్టవిరుద్ధమని ఎత్తిచూపింది. ఈ తీర్మానాన్ని 97 దేశాలు సమర్ధించగా, 8 దేశాలు వ్యతిరేకించాయి. ఇజ్రాయిల్, బ్రిటన్, అమెరికా సహా 64 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. గోలాన్ హైట్స్‌లో ఇజ్రాయిల్ నిరంతర ఆక్రమణను తీర్మానం ఖండించింది. ఆ ప్రాంతంపై తన చట్టాలను, అధికారాన్ని రుద్దుతూ 1981లో ఇజ్రాయిల్ తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని కోరింది.



సంభాల్‌కు నోఎంట్రీ

లక్నో : హింసతో అట్టుడికిన యూపీలోని సంభాల్‌లో పర్యటించటానికి సిద్ధమైన కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను పోలీసులు అడ్డుకున్నారు. యూపీలోని తమ పార్టీ ఎంపీల బృందంతో కలిసి వీరిద్దరూ అక్కడ పర్యటించాలనుకున్నారు. అయితే, యూపీ పోలీసులు మాత్రం వీరిని సంభాల్‌కు వెళ్లటానికి అనుమతించలేదు. సంభాల్‌లో విధించిన నిషేదాజ్ఞలను చూపుతూ.. పోలీసు అధికారులు రాహుల్, ప్రియాంకల కాన్వాయ్‌ని ఘాజీపూర్ సరిహద్దు వద్ద నిలిపివేశారు. అక్కడ బారీకేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో ఆ రహదారిపై తీవ్రంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సంభాల్‌కు తానొక్కడినైనా వెళ్తానని రాహుల్ సీనియర్ పోలీసు అధికారులతో మాట్లాడారు. అయినప్పటికీ, పోలీసులు అందుకు ఒప్పుకోలేదు. పోలీసుల తీరును రాహుల్ ఖండించారు. ఇది తన రాజ్యాంగ హక్కుల ఉల్లంఘనగా అభివర్ణించారు. వాస్తవాలను తొక్కి పెట్టేందుకు బీజేపీ పోలీసులను ఉపయోగిస్తున్నదని ఆయన ఆరోపించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా సంభాల్‌కు వెళ్లి పర్యటించటం తన హక్కు, విధి అనీ, అయితే తనను అడ్డుకున్నారని రాహుల్ 'ఎక్స్' వేదికగా వివరించారు. అయితే, పోలీసులు ఎంతకూ అనుమతించకపోవటంతో దాదాపు రెండు గంటల తర్వాత రాహుల్, ప్రియాంకలు ఢిల్లీకి తిరుగు పయనమయ్యారు. సంభాల్‌లోని మసీదు సర్వే అంశం అక్కడ తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసి నలుగురి మరణాలకు కారణమైన విషయం విదితమే.


సమాచారం లేదు

(మొదటిపేజీ తరువాయి)

నేరాలు, వేధింపులు పెరిగాయని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) సమాచారాన్ని ఆయన ఉటంకించారు. గత పదేండ్లలో, ముఖ్యంగా ఐఐటీలు, ఎయిమ్స్, ఇతర పబ్లిక్ సెక్టార్ ఇన్‌స్టిట్యూషన్స్‌లలో ఎస్సీ, ఎస్టీలు వివక్ష ఎదుర్కొంటున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. దీనిపై ఫోకస్ చేస్తూ జేడీ(యూ) ఎంపీ ప్రశ్నను లేవనెత్తగా.. కేంద్రం అలాంటి సమాచారమేదీ లేదని సమాధానమివ్వటం గమనార్హం.

ప్యాకేజ్డ్ నీరు ప్రమాదకారే

(మొదటిపేజీ తరువాయి)



ముప్పుందని స్పష్టం చేసింది. ఈ నీటిని నిరంతరం పరీక్షిస్తూ, తనిఖీలు నిర్వహిస్తూ కఠినమైన రక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపింది. ప్యాకేజ్డ్ తాగునీటికి, మినరల్ వాటర్‌కు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సర్టిఫికేషన్ అవసరం లేకుండా అక్టోబరులో కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ తాజాగా మార్గదర్శకాలు జారీ చేసింది.

ప్యాకేజ్డ్ తాగునీటిని, మినరల్ వాటర్‌ను ఉత్పత్తి చేసే వారు, ప్రాసెస్ చేసే వారు లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందడానికి ముందు విధిగా తనిఖీలు చేయించుకోవాల్సి ఉంటుంది. ఈ నిర్ణయం గత నెల 29వ తేదీ నుండే అమలులోకి వచ్చింది. ఉత్పత్తిదారులు తప్పనిసరిగా థర్డ్ పార్టీ ఆహార భద్రతా తనిఖీలు చేయించుకోవాలి. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వాటికి కట్టుబడి ఉండాలి. లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ మంజూరు చేయడానికి ముందే తనిఖీలు నిర్వహిస్తారు. వినియోగదారుల ఆరోగ్యాన్ని కాపాడేందుకు, ప్యాకేజ్డ్ తాగునీటి పరిశ్రమ నాణ్యతా నియంత్రణలు పాటించేలా చూసేందుకు తాజా మార్గదర్శకాలు జారీ అయ్యాయి.

రిజర్వేషన్ల వర్గీకరణ వివాదాలతో మనువాదులకు అవకాశమివ్వొద్దు

(మొదటిపేజీ తరువాయి)

రోజులుగా ఎంఆర్‌పీఎస్, మాలమహానాడు బల ప్రదర్శనలు చేసి, ఒకరినొకరు విమర్శించుకుని, ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని వివరించారు. సమాజంలో కులవ్యవస్థ బలంగా వేళ్లూనికుని ఉన్న ఈ దశలో మాల, మాదిగల పేరుతో వైషమ్యాలు రెచ్చగొట్టి, వారి ఐక్యతను దెబ్బతీయడం సమంజసం కాదని పేర్కొన్నారు. సామాజిక న్యాయం సాధించుకునేందుకు ఇది ఆటంకమవుతుందని వివరించారు. అనైక్యతకు గురిచేసే ఇలాంటి పరస్పర ఆరోపణలు చేసుకోవడం సరైందికాదని సీపీఐ(ఎం) భావిస్తున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదాలు మతోన్మాదులు, మనువాదులకు అవకాశమిచ్చి ఎస్సీ, ఎస్టీలను, అన్ని ఉప కులాలనూ అణగదొక్కటానికే దారితీస్తుందని వివరించారు. పరిస్థితులను అర్థం చేసుకుని, సంయమనం పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అధికారమెవ్వరికీ శాశ్వతం కాదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అధికారమెవ్వరికీ శాశ్వతం కాదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తమ అధినేత కేసీఆర్‌పై ఉన్న కోపంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక కుట్రలు, కుయుక్తులకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. 'ఆ కోపంతో మాటల దాడి చేసుకుంటే చేసుకోండి, కానీ తెలంగాణ తల్లి రూపాన్ని మారిస్తే మాత్రం చరిత్ర క్షమించబోదు...' అని హెచ్చరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వెలువడిన పుస్తకాలతో కూడిన ప్రదర్శనను బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... సుసంపన్నమైన తెలంగాణకు 'మూర్తీభవించిన తెలంగాణ తల్లి' విగ్రహాన్ని కేసీఆర్ రూపొందించి, ప్రతిష్టింపజేశారని అన్నారు. నేటి ముఖ్యమంత్రి రేవంత్ ఆ తల్లిని పేదరికానికి, సమస్యలకు చిహ్నంగా ప్రతిష్టించేందుకు చూస్తున్నారని వాపోయారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రతిష్టించిన భారతమాతను ఆ తర్వాత వచ్చిన వాజ్‌పేయి మార్చలేదని గుర్తు చేశారు. దేశంలో ఎన్నోచోట్ల ఎన్నోసార్లు అధికార మార్పిడి జరిగినా, ఏ ఒక్కరూ విగ్రహాల జోలికి పోలేదని తెలిపారు. తెలుగుతల్లి, కన్నడమాత రూపాల్లో ఏర్పాటు చేసుకున్న విగ్రహాలను ఎవరూ మార్చలేదని వివరించారు. రేవంత్ మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ట్యాంక్‌బండ్‌పై మాజీ సీఎం ఎన్టీఆర్ ఏర్పాటు చేయించిన విగ్రహాల గురించి మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి... తమ నేత కేసీఆర్, అంబేద్కర్ పేరిట నిర్మించిన నూతన సచివాలయం గురించి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఆ పక్కనే ఏర్పాటు చేసిన అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం గురించి ఎందుకు ప్రస్తావించటం లేదని నిలదీశారు. పోలీస్ కమాండెంట్ కంట్రోల్ రూం నుంచి సమీక్షలు నిర్వహిస్తున్న సీఎంకు దాన్ని నిర్మించింది ఎవరో తెలియదా? అని ప్రశ్నించారు.

అది యువ వికాసం కాదు..విలాపం...

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన యువ వికాస సంబురాలపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఏడాది కాలంగా రాష్ట్రంలో జరిగింది యువ వికాసం కాదనీ, అది విలాపమని ఆయన అన్నారు.. ఎన్నికలకు ముందు ఎన్నో మాయమాటలు చెప్పి యువతను నిలువునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రజాపాలన బోగస్ హామీలు, అబద్ధాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లను తామే ఇచ్చినట్టుగా పబ్లిసిటీ చేస్తున్నారని తెలిపారు. ఆ రకంగా ఏడాదిలో 55,143 ఉద్యోగాలు భర్తీ చేసినట్టు రేవంత్ సర్కార్ బడాయికి పోతోందన్నారు. ఈ కాలంలో భర్తీ చేసింది కేవలం 12,527 ఉద్యోగాలు మాత్రమేనని తెలిపారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ప్రతీయేటా జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని కేటీఆర్ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి : ప్రొఫెసర్ జి.హరగోపాల్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

సీఎం రేవంత్ రెడ్డి హయాంలో జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని ప్రొఫెసర్ జి.హరగోపాల్ అన్నారు. హైదరాబాద్ హైదర్‌గూడలోని ఎన్‌ఎస్‌ఎస్‌లో బుధవారం మీడియా సమావేశంలో మృతుడు మధు సహచరి మీనాతో కలిసి ఆయన మాట్లాడారు. డిసెంబర్ 1న జరిగిన ములుగు ఎన్‌కౌంటర్‌కు సంబంధించి అన్నంలో విషం పెట్టి చిత్రహింసలకు గురిచేసి కిరాతకంగా హత్య చేశారని ఆరోపించారు. ప్రజల నుంచి వచ్చిన సమాచారం ప్రకారం వారికి అన్నంలో విషం కలిపి హత్య చేసినట్టుగా తెలిసిందన్నారు. అదే నిజమని మృతదేహాలను చూస్తే అర్థమవుతోందన్నారు. మధు మృతదేహాన్ని ఆయన సహచరి మీనా చూసిన తర్వాత వాస్తవాలు అర్థమయ్యాయని తెలిపారు. ఎన్‌కౌంటర్ అంటే ఎదురు కాల్పులుగా ఇంతకాలం చరిత్ర సాగిందని, కానీ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్‌కౌంటర్ అంటే పట్టుకుని కాల్చి చంపడమని అందరికీ తెలిసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 2015లో మేడారంలో జరిగిన శృతిసాగర్‌ది కూడా ఎన్‌కౌంటర్ కాదని, ముమ్మాటికీ ప్రభుత్వ హత్యేనని స్పష్టమైందన్నారు. అలాగే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇటీవల ములుగు, ఏటూరు నాగారంలో జరిగిన ఎన్‌కౌంటర్లన్నీ బూటకమని అన్నారు. అవి ప్రభుత్వ హత్యలేనని ఆరోపించారు. ఇప్పటికే సుమారు 300 మందికిపైగా ఆదివాసీలు, ఉద్యమకారులు హత్యకు గురయ్యారని, కేంద్ర ప్రభుత్వ ఆపరేషన్ కగార్‌లో భాగంగానే సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ బార్డర్‌లో ఇప్పటికే మూడు చోట్ల మిలటరీ క్యాంపులను ఏర్పాటు చేశారని అన్నారు. ఒకవైపు ఉద్యమాలనేవి మౌలిక సమస్యలకు పరిష్కారం వైపుగా ఉంటాయని చెబుతూనే అదే ఉద్యమకారులను ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



10 రోజులు.. 24 సినిమాలు

హైదరాబాద్ ఫిలిం క్లబ్ నిర్వహణలో ఈనెల 6 నుంచి 15వ తేదీ వరకు పది రోజులపాటు 29వ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ హైదరాబాద్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ ప్రివ్యూ థియేటర్‌లో జరగనున్నది.
ఈ సందర్భంగా తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీరశంకర్ మాట్లాడుతూ, 'ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వివిధ భాషలకు చెందిన ఫిల్మ్ ఫెస్టివల్స్ రెగ్యులర్‌గా మన దగ్గర జరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇలాంటి వాటికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహకారంతో పాటు ముఖ్యంగా ప్రభుత్వ సహకారం అత్యంత ఆవశ్యకం' అని తెలిపారు.
'యూరోపియన్ యూనియన్‌లోని వివిధ దేశాలకు చెందిన 29 భాషల్లో అవార్డులు గెలుచుకున్న 24 చిత్రాలను ఈ పది రోజుల పాటు ప్రదర్శిస్తాం. ఐరోపా సినిమాటిక్ విండోను అందించడం, ఖండంలోని అత్యుత్తమ చిత్రాలను ప్రదర్శించడం, క్రాస్-కల్చర్‌పై అవగాహన పెంపొందించడం కోసం ఈ ఫెస్టివల్ ఎంతగానో ఉపయోగపడుతుంది' అని హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ ప్రెసిడెంట్ కె.వి.రావు చెప్పారు.
హైదరాబాద్ ఫిల్మ్ క్లబ్ సెక్రటరీ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, 'మా ఫిల్మ్ క్లబ్ 50 ఏళ్ళు పూర్తి చేసుకుని, ఈ ఏడాది గోల్డెన్ జూబ్లీ ఇయర్‌లోకి ప్రవేశించింది. మేం నిర్వహిస్తున్న ఏడవ యూరోపియన్ యూనియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇది. ఫెస్టివల్స్ నిర్వహణలో మాకు శ్రీ సారథీ స్టూడియోస్ అందిస్తున్న సహకారం మరువలేనిది. ఈ ఫెస్టివల్‌లోని అన్ని చలనచిత్రాలు ఆంగ్ల ఉపశీర్షికలను కలిగి ఉంటాయి. ఎలాంటి డెలిగేట్ పాస్‌లు లేకుండా ప్రేక్షకులందరినీ ఆహ్వానిస్తున్నాం. 'లా చిమెరా, బాన్, జిమ్స్ స్టోరీ, యానిమల్, యాన్ ఐరిష్ గుడ్‌బై, అఫైర్, రిస్టోర్ పాయింట్' వంటి మరెన్నో ప్రశంసలు పొందిన చిత్రాలు ఈ ప్రదర్శనలో ఉన్నాయి' అని అన్నారు.

నవచిత్రం

అదృష్టంగా భావిస్తున్నా..



బెల్లంకొండ సురేష్

'ఇండస్ట్రీలో నిర్మాతగా 25 ఏండ్లు పూర్తి చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ జర్నీ అత్యద్భుతం' అని నిర్మాత బెల్లంకొండ సురేష్ చెప్పారు. నేడు (గురువారం) ఆయన పుట్టినరోజు. ఇది ఆయన 57వ బర్త్‌డే కావడం ఓ విశేషమైతే, నిర్మాతగా 25 ఏండ్లు పూర్తి చేసుకోవడం మరో విశేషం. ఈ నేపథ్యంలో బుధవారం తన సినీ జర్నీ గురించి, చేయబోయే ప్రాజెక్ట్ గురించి మీడియాతో షేర్ చేసుకున్నారు.

- శ్రీహరి 'సాంబయ్య' సినిమాతో సక్సెస్‌ఫుల్‌గా జర్నీ స్టార్ట్ చేశాను. ఈ 25 ఏండ్లలో 38 సినిమాలు చేశాను. నిర్మాతగా కీర్తి ప్రతిష్టలు సంపాదించుకున్నాను. ఇన్నేండ్ల జర్నీ నాకెంతో సంతృప్తినిచ్చింది.
- 9 ఏండ్ల తర్వాత ఏప్రిల్ నుంచి మళ్ళీ సినిమాలు స్టార్ట్ చేస్తున్నాను. ఫస్ట్ మా అబ్బాయితోనే సినిమా తీస్తున్నాను. ఇదే ఈ బర్త్‌డే స్పెషల్. ఇన్నాళ్ళ గ్యాప్‌కి కారణం మా పిల్లలు ఇద్దరూ హీరోలుగా బయట సినిమాలు చేయటమే.
- పెద్ద అబ్బాయి శ్రీనివాస్ ప్రస్తుతం నాలుగు ప్రాజెక్ట్ చేస్తున్నాడు. 'టైసన్ నాయుడు, సాహూ' సినిమాలు జరుగుతున్నాయి. 'గరుడన్'కి రీమేక్‌గా చేస్తున్న సినిమా క్రిస్మస్‌కి విడుదల అవుతుంది. కోడిరామకృష్ణ అల్లుడు నిర్మాణంలో చేస్తున్న సినిమా మ్యాసీవ్ బడ్జెట్ ఫిల్మ్. దానికి చాలా సీజీ వర్క్ ఉంటుంది. అది చాలా పెద్ద సినిమా. మా అబ్బాయిలు ఇద్దరూ కెరీర్‌పరంగా సెట్ అవ్వడం చాలా హ్యాపీగా ఉంది.
- 'నా ఆటోగ్రాఫ్' సినిమాని 4కేలో రాబోయే రవితేజ బర్త్‌డేకి రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఇటీవల రీ-రిలీజ్ చేసిన 'చెన్నకేశవ రెడ్డి'కి మేం ఊహించిన దానికంటే అద్భుతమైన రెస్పాన్స్, రెవెన్యూ వచ్చింది. మళ్ళీ బాలయ్యతో వంద శాతం సినిమా చేస్తాను. అలాగే ఒక రీమేక్ తీసుకున్నా. కథ నచ్చితే కొత్త దర్శకులతోనూ సినిమాలు నిర్మిస్తా.

'ఆదిత్య 369' సీక్వెల్‌గా మోక్షజ్ఞతో 'ఆదిత్య 999 మ్యాక్స్'

బాలకృష్ణ, సింగీతం శ్రీనివాసరావు కాంబినేషన్‌లో రూపొందిన సైన్స్ ఫిక్షన్ చిత్రం 'ఆదిత్య 369'. 1991లో విడుదలైన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అంతేకాకుండా అప్పట్లోనే ఇదొక ప్రయోగాత్మక చిత్రంగా అందరి ప్రశంసల్ని సొంతం చేసుకుంది. ఈ ఐకానిక్ సినిమా సీక్వెల్ కోసం ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు, అభిమానులకు బాలకృష్ణ ఓ శుభవార్త చెప్పారు.
'ఆదిత్య 369'కి సీక్వెల్‌గా 'ఆదిత్య 999 మ్యాక్స్'ని తెరకెక్కించబోతున్నారు. తన తనయుడు మోక్షజ్ఞ కథానాయకుడిగా నటిస్తారని బాలకృష్ణ తెలిపారు.
అన్‌స్టాపబుల్ (సీజన్ 4) ఆరవ ఎపిసోడ్ ఈనెల 6వ తేదీన టెలికాస్ట్ కానున్న సందర్భంగా బాలకృష్ణ ఈ సీక్వెల్‌ను అనౌన్స్ చేశారు. ఈ ఎపిసోడ్‌లో బాలకృష్ణ 'ఆదిత్య 369' అవతార్‌లో కనిపించి, సీక్వెల్ గురించి మరిన్ని వివరాలను వెల్లడించడంతో పాటు 'ఆదిత్య 999 మ్యాక్స్' మేకింగ్‌కి సంబంధించిన ప్రత్యేక గ్లింప్స్‌ను కూడా రిలీజ్ చేయబోతున్నారు. నవీన్ పోలిశెట్టి, శ్రీలీల వంటి అతిథులతో బాలకృష్ణ చేసిన ఈ ఎపిసోడ్ ఆహాలో ప్రసారం కానుంది.
టైమ్ మిషన్, టైమ్ ట్రావెల్ నేపథ్యంలో 'ఆదిత్య 369' తెరకెక్కింది. బాలకృష్ణ, మోహిని జంటగా నటించారు. కథానాయకుడు భూతకాలం, భవిష్యత్‌లోకి ప్రయాణిస్తే అతనికి ఎలాంటి పరిస్థితులు, పరిణామాలు ఎదురయ్యాయన్న కాన్సెప్ట్‌తో దీన్ని దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు రూపొందించారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరినీ ఈ సినిమా విశేషంగా ఆకట్టుకుంది. బాలకృష్ణ సినీ ప్రస్థానంలో ఓ మైలురాయిగా నిలిచింది.
ఇదిలా ఉంటే, ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో రూపొందబోయే సినిమాతో బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు.



బాలకృష్ణ



తెలుగులోనూ బ్లాక్‌బస్టర్ ఖాయం

తమిళంలో బ్లాక్ బస్టర్ సాధించిన 'డా...డా' చిత్రాన్ని తెలుగులో 'పా.. పా..' టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. ఈనెల 13న ఆంధ్ర, తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ను డైరెక్టర్ మారుతి విడుదల చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'తమిళ సెన్సేషనల్ మూవీ 'డా..డా'ని తెలుగులో 'పా.. పా..' పేరుతో విడుదలవ్వడం సంతోషంగా ఉంది. ఈ సినిమా తెలుగులోనూ బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయం. ఈ సబ్జెక్ట్ తెలుగు ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుంది' అని తెలిపారు.
కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన 'డా..డా' చిత్రం తమిళ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు రూ.30 కోట్లు వసూళ్లు సాధించి, బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. హృదయాల్ని స్పృశించే పాటలు ఈ సినిమాకు మరో హైలైట్. ఒకప్పటి పాపులర్ సాంగ్స్ మాదిరిగానే ఈ సినిమా పాటలు చిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది.
తండ్రీ కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కిన ఈ సినిమా తెలుగు ప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుందని నిర్మాత నీరజ కోట తెలిపారు. భావోద్వేగం, ప్రేమ, కామెడీ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు విడుదల చేయబోతున్నారని ఆమె చెప్పారు.

ఆటలు

హర్మన్ ముందు కఠిన పరీక్ష

నేడు భారత్-ఆస్ట్రేలియా తొలి వన్డే



బ్రిస్బేన్ : వచ్చే ఏడాది జరగనున్న ఐసీసీ వన్డే ప్రపంచకప్‌కు సిద్ధమయ్యే ముందు భారత మహిళలజట్టు పటిష్ట ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. బ్రిస్బేన్ వేదికగా గురువారం నుంచి భారత్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది. ఐసీసీ టి20 ప్రపంచకప్ ముగిసిన అనంతరం స్వదేశంలో న్యూజిలాండ్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను 2-1తో చేజిక్కించుకున్న ఉత్సాహంతో ఈ పర్యటనకు హర్మన్‌ప్రీత్ సేన సిద్ధమైంది. ఇక ఆస్ట్రేలియా జట్టు వరుసగా 16 వన్డేల్లో విజయాల రికార్డును మరింత పటిష్టం చేసుకొనే ప్రయత్నంలో ఉంది. భారతజట్టు ఇప్పటివరకు ఆస్ట్రేలియాపై కేవలం నాలుగు వన్డేల్లో మాత్రమే విజయాలను నమోదు చేసుకోగా.. చివరిసారిగా 2021లో ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 1-2తో కోల్పోయింది.

ఈ ఏడాది మార్చి తర్వాత ఆసీస్ మహిళల జట్టు తొలిసారి వన్డే సిరీస్‌లో పాల్గొనుంది. రెగ్యులర్ కెప్టెన్ అలైసా హీలీ మోచేతి గాయం కారణంగా ఈ సిరీస్‌కు దూరం కాగా.. తాహియా మెక్ గ్రాత్ సారథ్యంలో ఆసీస్ బరిలోకి దిగుతోంది. భారతజట్టు వైస్ కెప్టెన్ స్మృ తి మంధాన చివరి ఆరు వన్డేల్లో 75యావరేజ్‌తో ఏకంగా 448పరుగులు చేసి అద్భుత ఫామ్‌లో ఉంది. ఈ ఏడాది జరిగిన ఐసీసీ టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌కు చేరడంలో విఫలం కావడంతో హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీపై నీలిమేఘాలు కమ్ముకున్నాయి. ఆసీస్‌తో జరిగిన చివరి రెండు వన్డేల్లో హర్మన్ రెండంకెల స్కోర్ చేయడంలో విఫలమై తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మిడిలార్డర్‌లో జెమీమా రోడ్రిగ్స్, ఆల్‌రౌండర్ దీప్తి శర్మ రాణిస్తే భారత్ భారీస్కోర్ నమోదు చేయడం ఖాయం.

మహిళల బిగ్‌బాష్ లీగ్‌లో గాయపడ్డ వికెట్ కీపర్ యాస్తికా భాటియా లేకుండానే భారత్ బరిలోకి దిగుతోంది. ఆమె స్థానంలో ఉమా ఛెత్రీ టీమిండియా జట్టులో తొలిసారి చోటు దక్కించుకుంది. స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రీచా ఘోష్ తిరిగి జట్టులో చోటు దక్కించుకోగా.. హర్లీన్ డియోల్, మిన్ను మణికి తొలి వన్డేలో చోటు దక్కడం ఖాయం. తొలి వన్డే జరిగే బ్రిస్బేన్‌లో వాతావరం వేడి, తేమతో పాటు తేలికపాటి వర్షం కురిసే అవకాశం ఉన్నట్లు ఇక్కడి వాతావరణ శాఖ ప్రకటించింది.

జట్లు...

ఇండియా : హర్మన్‌ప్రీత్(కెప్టెన్), మంధాన(వైస్ కెప్టెన్), ప్రియ పునియా, రోడ్రిగ్స్, హెర్లిన్ డియోల్, ఉమా ఛెత్రీ, రీచా ఘోష్(వికెట్ కీపర్), తేజల్, దీప్తి, మిన్ను మణి, ప్రియా మిశ్రా, రాధా యాదవ్, టిటాస్ సద్ధు, అరుంధతి రెడ్డి, రేణుక, సైమా ఠాకూర్

ఆస్ట్రేలియా : తానియా(కెప్టెన్), గార్డినర్(వైస్ కెప్టెన్), బ్రౌన్, కిమ్ గరాత్, కింగ్, లిచ్‌ఫీల్డ్, సోఫియా, మూనీ, పెర్రీ, స్కట్స్, సథర్లాండ్, జార్జియా వోల్, వారేహామ్.

షెడ్యూల్...
డిసెంబర్ 5 : తొలి వన్డే (బ్రిస్బేన్)
డిసెంబర్ 8 : రెండో వన్డే(క్వీన్స్‌లాండ్)
డిసెంబర్ 11 : మూడో వన్డే(వాకా)

సత్తా చాటిన వైభవ్ సూర్యవంశీ

యూఏఈపై 10వికెట్ల తేడాతో గెలుపు
అండర్-19 ఆసియాకప్

షార్జా : ఆసియాకప్ అండర్-19 క్రికెట్ టోర్నీలో భారత బ్యాటర్, 13ఏండ్ల వైభవ్ సూర్యవంశీ సత్తా చాటాడు. యూఏఈ అండర్-19తో బుధవారం జరిగిన గ్రూప్ లీగ్ మ్యాచ్‌లో భారతజట్టు 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన యూఏఈ 44 ఓవర్లలో 137 పరుగులకే ఆలౌటైంది. రాయన్ అత్యధికంగా 35 పరుగులు చేశాడు. యుదజిత్ గుహకు మూడు, చేతన్ శర్మ.. హార్దిక్ రాజ్‌లు చెరి రెండు వికెట్లు పడగొట్టారు. 138 పరుగుల లక్ష్యాన్ని టీమిండియా సునాయాసంగా ఛేదించింది. 16.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 పరుగులు చేసి 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 13ఏళ్లకే ఐపిఎల్‌లో కోటి రూపాయల జాక్‌పాట్ కొట్టిన వైభవ్ సూర్యవంశీ(76), ఆయుష్ మాత్రే(67) పరుగులతో రాణించారు. వైభవ్ ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి.

సెమీస్‌లో భారత్ x శ్రీలంక ఢీ

బుధవారం జరిగిన చివరి మ్యాచ్‌తో ఆసియాకప్ అండర్-19 లీగ్ మ్యాచ్‌లు ముగిసాయి. గ్రూప్-ఎలో 2వ స్థానంలో నిలిచిన భారత్.. గ్రూప్-బిలో టాప్‌లో ఉన్న శ్రీలంకతో సెమీస్‌లో తలపడనుంది. లీగ్ దశలో భారత యువ జట్టు పాకిస్తాన్ చేతిలో ఓటమిపాలైంది. మరో సెమీస్ పాకిస్తాన్-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరగనుంది. 6న సెమీఫైనల్స్, 8న ఫైనల్ మ్యాచ్ జరగనుంది.



పాయింట్ల పట్టిక

గ్రూప్-ఎ					
పాకిస్తాన్	3	3	0	+1.94	6
ఇండియా	3	2	1	+2.55	4
యుఎఇ	3	1	2	+0.33	2
జపాన్	3	0	3	-4.42	0
గ్రూప్-బి					
శ్రీలంక	3	3	0	+1.28	6
బంగ్లాదేశ్	3	2	1	+0.91	4
నేపాల్	3	1	2	-0.74	2
ఆఫ్ఘనిస్తాన్	3	0	3	-1.41	0



బౌలింగ్‌లో బుమ్రాకు అగ్రస్థానం

జైస్వాల్, కోహ్లీ ర్యాంకులు పతనం
ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్ : అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసీసీ) ప్రకటించిన తాజా టెస్ట్ ర్యాంకింగ్‌లో జస్ప్రీత్ బుమ్రా అగ్రస్థానంలో నిలిచాడు. ఐసీసీ బుధవారం వెల్లడించిన టెస్ట్ బౌలర్ల జాబితాలో బుమ్రా 883 రేటింగ్ పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. ఇక టాప్-10 బౌలర్ల జాబితాలో రవిచంద్రన్ అశ్విన్(807) 4వ, రవీంద్ర జడేజా(794) 6వ స్థానంలో నిలిచారు. ఇక కుల్దీప్ యాదవ్(648) 19వ స్థానంలో నిలిచాడు. ఇక బ్యాటర్ల జాబితాలో ఆస్ట్రేలియాపై సెంచరీ కొట్టిన యశస్వీ జైస్వాల్‌తో పాటు విరాట్ కోహ్లీ ర్యాంకులు పతనమయ్యాయి. జైస్వాల్ రెండు ర్యాంక్‌లు పడిపోయి నాల్గో స్థానానికి చేరగా.. విరాట్ కోహ్లీ(689) 14వ స్థానానికి పడిపోయాడు. టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్(736) 6వ స్థానాన్ని సుస్థిరం చేసుకోగా.. శుభ్‌మన్ గిల్ టెస్టు బ్యాటర్ల జాబితాలో 18వ స్థానంలో ఉన్నాడు. అతడు ఖాతాలో 673పాయింట్లు ఉన్నాయి. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ జో రూట్(895పాయింట్లు) మరోసారి అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకోగా.. బ్రూక్(ఇంగ్లండ్) 854రేటింగ్ పాయింట్లతో 2వ స్థానంలో, కేన్ విలియమ్సన్(న్యూజిలాండ్) 830రేటింగ్ పాయింట్లతో 3వ స్థానంలో కొనసాగుతున్నారు. ప్రస్తుతం టీమిండియా ఆస్ట్రేలియా పర్యటనలో ఐదు టెస్టుల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉండగా.. పెర్త్ వేదికగా జరిగిన తొలిటెస్ట్‌లో టీమిండియా 295 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక విరాట్ కోహ్లీ పెర్త్ టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో 100 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. పెర్త్ టెస్టులో రిషబ్ పంత్ బ్యాట్ రాణించలేకపోయాడు. తొలి ఇన్నింగ్స్‌లో 37 పరుగులు, రెండో ఇన్నింగ్స్‌లో కేవలం ఒక పరుగు మాత్రమే చేశాడు. అయితే, ర్యాంకింగ్‌లో ఎలాంటి ప్రభావం కనిపించలేదు. టెస్ట్ బ్యాటర్ల టాప్-10లో కేవలం పంత్, జైస్వాల్ మాత్రమే ఉన్నారు. ఆస్ట్రేలియాతో ఆడిన తొలిటెస్ట్‌లో బుమ్రా ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. ఈ టెస్ట్‌కు అశ్విన్‌కు విశ్రాంతినిచ్చినా అతడు నాలుగో స్థానంలో కొనసాగుతుండగా.. స్పిన్నర్ రవీంద్ర జడేజా ఒక స్థానం మెరుగుపరుచుకొన్నాడు. ఇక టెస్టుల్లో భారత్ 111పాయింట్లతో 2వ స్థానంలో కొనసాగుతోంది.

వరుసగా ఐదో గేమ్ డ్రా

ఫిడే ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్



సింగపూర్ : డి. గుకేశ్-డింగ్ లెరెన్‌ల మధ్య జరుగుతున్న ఫిడే ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ ఎనిమిదో రౌండ్ గేమ్ డ్రా అయ్యింది. దీంతో వరుసగా ఐదో గేమ్ డ్రాతో ముగిసినట్టయ్యింది. బుధవారం జరిగిన ఎనిమిదో రౌండ్ గేమ్‌లో డి. గుకేశ్ నల్ల పావులతో, డింగ్ తెల్ల పావులతో గేమ్‌లు ఆడారు. లిరెన్ సి-4తో, గుకేశ్ ఇ-5తో గేమ్‌లను ప్రారంభించారు. ఎనిమిదోరౌండ్ గేమ్ కూడా డ్రా కావడంతో ఇరువురు గ్రాండ్‌మాస్టర్లకు అర పాయింట్ చొప్పున దక్కింది. ఈ గేమ్ సుమారు 51 ఎత్తుల సేపు సాగింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన చైనా గ్రాండ్‌మాస్టర్‌కు గుకేశ్ చెమటలు పట్టిస్తున్నాడు. ఎనిమిదోరౌండ్ గేమ్ ముగిసేసరికి ఇరువురు గ్రాండ్‌మాస్టర్లు 4పాయింట్లతో సమంగా ఉన్నారు.

7, 8, 9 తేదీల్లో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవ ముగింపు వేడుకలు

9న సీఎంచే తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ, భారీ డ్రోన్ షో

థమన్, రాహుల్ సిప్లిగంజ్, వందేమాతరం శ్రీనివాస్‌చే మ్యూజికల్ కాన్సర్ట్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఈ నెల 7,8,9 తేదీలలో జరిగే ముగింపు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడ్రోజుల పాటు సినీరంగ ప్రముఖులచే మ్యూజికల్ నైట్, నగరంలోని ప్రముఖ హొటళ్లు, డ్వాక్రా, రెస్టారెంట్లు, సంస్థలచే స్టాళ్ల ఏర్పాటు, భారీ ఎత్తున డ్రోన్ షో, లేజర్ షో, క్రాకర్స్ షో తదితర కార్యక్రమాలుంటాయని తెలిపారు. డిసెంబర్ 7న వందేమాతరం శ్రీనివాస్ బృందం, 8న రాహుల్ సిప్లిగంజ్, 9న థమన్‌చే సినీ సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని చెప్పారు. 9న సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేస్తారనీ, అనంతరం సభా కార్యక్రమం, డ్రోన్ షో, లేజర్ షో, క్రాకర్ ప్రదర్శన, అనంతరం థమన్‌చే ఐమాక్స్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. తెలుగు తల్లి ఫ్లైఓవర్ నుంచి పీవీ మార్గ్ వరకు ఐదు కేంద్రాల వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికల్లో భిన్న రీతుల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఇదే మార్గంలో ఫుడ్ స్టాళ్లు, హస్తకళల స్టాళ్లు, పలు శాఖల స్టాళ్లతో దాదాపు 120 స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యువతకై సెల్ఫీ పాయింట్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ట్యాంక్‌బండ్ నుంచి రాజీవ్‌గాంధీ జంక్షన్, సచివాలయం, ఇందిరా గాంధీ ఐమాక్స్ జంక్షన్ నుంచి పీవీ నర్సింహారావు మార్గ్ వరకు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలని ఆదేశించారు.

కాంగోలో అంతుచిక్కని వ్యాధితో 143మంది మృతి!

కాంగో: కాంగోలో అంతుచిక్కని వ్యాధితో 143మంది మృతి చెందినట్టు ఆంగ్ల మీడియా కథనాలు వెలువడుతున్నాయి. నైరుతి కాంగోలో రెండు వారాల్లో డజన్ల కొద్దీ ప్రజల మృతికి కారణమైన ఫ్లూ లాంటి వ్యాధిని పరిశీలిస్తున్నట్టు స్థానిక అధికారులు తెలిపారు. క్వాంగో ప్రావిన్స్‌లోని పాంజీ హెల్త్ జోన్‌లో నవంబర్ 10-నవంబర్ 25 మధ్య ఈ మరణాలు నమోదయ్యాయి. జ్వరం, తలనొప్పి, దగ్గు మరియు రక్తహీనత వంటి లక్షణాలు ఉన్నాయని ప్రాంతీయ ఆరోగ్య మంత్రి అపోలినైర్ యుంబా వారాంతంలో విలేకరులతో అన్నారు. 67-143 మంది మధ్య మరణించారని డిప్యూటీ ప్రావిన్షియల్ గవర్నర్, రెమీ సాకి అసోసియేటెడ్ ప్రెస్ కు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎపిడెమియోలాజికల్ నిపుణుల బృందం నమూనాలను తీసుకొని సమస్యను గుర్తించాలని భావిస్తున్నారని ఆయన తెలిపారు. ఆరోగ్య సంక్షోభాన్ని ఎదుర్కోవటానికి వైద్య సామాగ్రిని పంపాలని ఆయన జాతీయ,అంతర్జాతీయ భాగస్వాములకు పిలుపునిచ్చారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, కాంగో ఇప్పటికే ఎం-పాక్స్ మహమ్మారితో బాధపడుతోంది. సెంట్రల్ ఆఫ్రికన్ దేశంలో 47,000 కంటే ఎక్కువ అనుమానిత కేసులు, 1,000 మందికి పైగా అనుమానాస్పద మరణాలు సంభవించాయి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

అల్లు అర్జున్‌ను చూసేందుకు ఎగబడ్డ అభిమానులు



- తొక్కిసలాటలో మహిళ మృతి

హైదరాబాద్: ఆర్టీసీ క్రాస్ రోడ్డులోని సంధ్య థియేటర్‌లో 'పుష్ప2' చిత్రం ప్రీమియర్ షో నేపథ్యంలో అపశ్రుతి చోటుచేసుకుంది. ప్రీమియర్ షో వీక్షించడానికి అల్లు అర్జున్ థియేటర్‌కు రాగా.. ఆయనను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఒక్కసారిగా తోసుకుంటూ ముందుకు రావడంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. ఈక్రమంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో గాయపడిన రేవతి (39) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. తీవ్ర అస్వస్థతకు గురైన బాలుడు శ్రీతేజ్ (9)కు పోలీసులు సీపీఆర్ చేశారు. అనంతరం బేగంపేట్ కిమ్స్‌కు తరలించారు. థియేటర్ వద్ద దాదాపు 200 మంది పోలీసులు మోహరించారు.

త్వరలో ఎస్పీ బాలు విగ్రహం ఏర్పాటు

12న రచయితలు, కళాకారులతో సమావేశం : సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

నవతెలంగాణ-కల్చరల్/
నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



త్వరలో రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రఖ్యాత గాయకులు ఎస్పీ బాలు విగ్రహం ఏర్పాటు చేస్తామని, అది ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. హైదరాబాద్ రవీంద్ర భారతి ప్రధాన వేదికపై భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో సీల్ వెల్ కార్పొరేషన్ ఆదర్శ ఫౌండేషన్ శ్రుతి లయ ఆర్ట్స్ అకాడమీ నిర్వహణలో బుధవారం విఖ్యాత గాయకులు ఘంటసాల జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ గాయని ఎస్పీ శైలజకు ఘంటసాల జీవన సాఫల్య పురస్కారం, గీత రచయిత డాక్టర్ సుద్దాల అశోక్ తేజకు ఘంటసాల సినీ గీత పురస్కారం, శంభు ప్రసాద్‌కు ఘంటసాల యువ సంగీత దర్శక పురస్కారం, సత్య జగదీష్‌కు నాటక రచనా పురస్కారం, సందీప్‌కు యువ గాయక పురస్కారాలను మంత్రి బహుకరించారు. మంత్రి మాట్లాడుతూ.. తెలుగు భాష జాతి ఉన్నంత కాలం ఘంటసాల ఉంటారన్నారు. శైలజ 5 వేల పాటలు పాడిన గొప్ప గాయని అని, అశోక్ తేజ తెలంగాణ జాతిని జాగృతం చేసిన కవి అని ప్రశంసించారు. సమాజాన్ని సంఘటితం చేసే శక్తి కళాకారులు, రచయితలకే ఉందన్నారు. ధ్వంసమైన సాంస్కృతిక జీవన విధానాన్ని సరైన మార్గంలోకి నడిపేందుకు ఈ నెల 12న కళాకారులు, రచయితలతో ప్రభుత్వం సమావేశం జరుపుతుందని తెలిపారు.

పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ కోలేటి దామోదర్ అధ్యక్షత వహించిన సభలో నటుడు సుధాకర్, కుసుమ భోగరాజు, విజయ కుమార్, కళా రఫీ, భీం రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తొలుత ప్రముఖ గాయని ఆమని, గాయకులు సుభాష్, శ్రీనివాస్ రాజన్, ఉదయచంద్ర, శిరీష, అరుణ, శాలిని, రోహిణి, అనుష తదితరులు అలనాటి సినీ గీతాలను మధురంగా ఆలపించారు.

హుస్సేన్‌సాగర్‌లో వాటర్ స్పోర్ట్స్ పోటీలు : ప్రారంభించిన పర్యాటక శాఖ మంత్రి జూపల్లి

హుస్సేన్‌సాగర్ వాటర్ స్పోర్ట్స్ పోటీలకు వేదికైంది. జల పర్యాటకాభివృద్ధిలో భాగంగా అమరావతి బోటింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీజీటీడీసీ) చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డితో కలిసి మంత్రి జైట్ స్కి పై హుస్సేన్ సాగర్‌లో విహారించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో వాటర్ స్పోర్ట్స్‌కు ప్రజాదరణ లభిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో జల పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని సోమశిల బ్యాక్ వాటర్, నాగర్జున సాగర్, హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తదితర ప్రాంతాలను జల పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రభుత్వానికి వ్యాపారత్మక ధోరణి లేదనీ, నిరుపయోగంగా ఉన్న ప్రాంతాలను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చేందుకు పీపీపీ మోడల్‌లో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మెనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాని తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ :ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



మహిళా స్వయం సహాయక సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను 365 రోజులు అమ్ముకునేలా, ఆర్థికంగా నిలదొక్కుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో గల శిల్పారామంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి బజార్ గురువారం ప్రారంభం కానున్నది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు.

దానికి సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ(సీతక్క) బుధవారం పరిశీలించారు. పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన గురువారం ఉదయానికల్లా పూర్తిచేయాలని ఆదేశించారు. షాపింగ్ మాల్స్‌లోని వసతులు, ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ప్రతి ఆడబిడ్డకూ రూ.2,500 ఇవ్వాల్సిందే

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి ఆడబిడ్డకూ రూ.2500 ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. గత 12 నెలల కాలానికి సంబంధించి లెక్కగట్టి బాకీపడ్డ రూ.30 వేలను మహిళల ఖాతాలో వేయాలని కోరారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడం కాదు..మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినట్టు అన్నారు. బుధవారం హైదరాబాద్‌లో ఉమ్మడి వరంగల్, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల తెలంగాణ జాగృతి నాయకులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత ఒక్క ప్రాజెక్టులో కూడా చెంచెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి దమ్ముంటే నాగార్జునసాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపి మన నీళ్లను మనకు తీసుకురావాలని సవాల్ విసిరారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా ఏపీ ప్రభుత్వం నీళ్లను తరలించుకుంటూ పోతుంటే సీఎం తనకేం పట్టనట్టు ఉంటున్నారని విమర్శించారు.

వచ్చే ఏడాది భారత పారాసెటమాల్

- సీఎస్ఐఆర్ డైరెక్టర్ జనరల్ కలయిసెల్వి వెల్లడి



న్యూఢిల్లీ : వచ్చే ఏడాది మేడ్ ఇన్ ఇండియా పారాసెటమాల్ అందుబాటులోకి రానుందని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎన్ కలైసెల్వి తెలిపారు. దీంతో చైనా లాంటి పారిశ్రామిక ఆవిష్కరణలపై ఆధారపడటం తగ్గనుందన్నారు. సిఎస్ఐఆర్ తొలి మహిళ డైరెక్టర్ జనరల్ అయినా కలైసెల్వి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. భారతదేశ పారిశ్రామిక ఆవిష్కరణలను పెంచడానికి తమ పరిశోధనా సంస్థ చేస్తున్న ప్రయత్నాల గురించి వెల్లడించారు. గడిచిన మూడు, నాలుగేండ్లలో ఎన్నో ఆవిష్కరణలు చేశామన్నారు. తాము స్వదేశీ హైడ్రోజన్ సిలిండర్ టైప్-4 పారాసెటమాల్‌ను అభివృద్ధి చేశామన్నారు. ఇతర ఆవిష్కరణలలో హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ టెక్నాలజీ, హన్సా-3 టూ-సీటర్ లైట్ ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్ వంటి ఏరోస్పేస్ టెక్నాలజీ, సివిడి ఫార్మింగ్ టెక్నాలజీ, రోడ్డు నిర్మాణంలో స్టీల్ స్లడ్జ్ నిర్వహణ తదితర వినూత్న కల్పనలు చేపట్టామన్నారు."భారత్ ఇప్పటి వరకు వివిధ దేశాల నుంచి పారాసిటమాల్ పదార్థాలను దిగుమతి చేసుకుంటుంది. వచ్చే ఏడాది నాటికి భారతదేశం తన స్వంత పారాసెటమాల్‌ను తయారు చేయనుంది. సిఎస్ఐఆర్ ప్రభావవంతమైన, చౌకైనా కొత్త సాంకేతికతతో దీన్ని ఆవిష్కరిస్తుంది. భారత్‌ను ఔషధ రంగంలో మరింత స్వావలంబనగా మార్చడానికి సిఎస్ఐఆర్ టెక్నాలజీతో కర్నాటకకు చెందిన సత్య దీప్త ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ దేశీయ నూతన పారాసెటమాల్, ఇతర టాబ్లెట్లను తయారు చేయనుంది." అని కలైసెల్వి తెలిపారు.పరిశ్రమల తలుపు తట్టడం నుండి పరిశ్రమలే తమ అవసరాలు, ఆవిష్కరణల కోసం సీఎస్ఐఆర్‌ను ఆశ్రయించేలా తమ విధానం మారిందన్నారు. ప్రపంచ సరఫరా చెయిన్‌లో తమ ఉత్పత్తి వ్యవస్థలను మార్చడానికి ఎనిమిది భిన్న ప్రాంతాలను గుర్తించామన్నారు. పరిశ్రమల అవసరాలు, ఉత్పత్తి నమూనాలు, సంస్కృతి, శైలి, యంత్రాంగాన్ని అర్థం చేసుకోవడానికి సిఎస్ఐఆర్ బృందాలు క్రమం తప్పకుండా పరిశ్రమలకు అందుబాటులో ఉంటూ సాయం చేస్తున్నాయన్నారు. ఆగ్రోకెమికల్స్, ఫార్మాస్యూటికల్స్, ఆటోమోటివ్, మైనింగ్, లీజర్ ఇండస్ట్రీలలో రిడ్యూసింగ్ ఏజెంట్‌గా ఉపయోగించడానికి ఐరోపా దేశాల నుండి భారతదేశం ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న హైడ్రాజైన్ హైడ్రేట్ (హెచ్‌హెచ్) అనే రసాయనాన్ని తయారు చేయడానికి సిఎస్ఐఆర్ స్వదేశీ ప్రక్రియను అభివృద్ధి చేసిందన్నారు. దీన్ని భారత్ స్వయంగా తయారు చేసుకోవడంతో ఆ దిగుమతులు 60 శాతం తగ్గాయన్నారు. రోడ్ల తయారీలో స్టీల్ స్లగ్‌లను నిర్వహించడం మరో కీలక ఆవిష్కరణ అని పేర్కొన్నారు.2047 నాటికి భారతదేశాన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధారిత గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా మార్చేందుకు దేశంలోని అన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థలు ఉదాహరణగా నిలుస్తాయని సిఎస్ఐఆర్ తన గౌహతి డిక్లరేషన్‌లో తెలిపింది. దేశీయ తయారీ రంగాన్ని మార్చేందుకు, విస్తరించేందుకు సంస్థలు తమ కార్యకలాపాలను మరింత మెరుగు పర్చుకోవడం ద్వారా ప్రపంచ సరఫరా చెయిన్‌లో భారత్ స్థానం మెరుగుపడనుందని పేర్కొంది.

అమ్మకాలు సన్నగిల్లాయ్.. దేశంలో డిస్కౌంట్ విక్రయాలు పెరుగుతాయ్

- హోండా కార్స్ ఇండియా ప్రెసిడెంట్ వెల్లడి



న్యూఢిల్లీ : భారత్‌లో వినియోగదారల విశ్వాసం సన్నగిల్లిందని హోండా కార్స్ ఇండియా ప్రెసిడెంట్ అండ్ సీఈఓ టకుయా సుమురా అన్నారు. ప్రతీ నెల కృత్రిమ డిమాండ్ పెరుగుతుందన్నారు. అమ్మకాలు పడిపోవడం ద్వారా డిస్కౌంట్లు పెరగొచ్చని ఆయన ఇటీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే దేశంలో అమ్మకాలు మందగించాయని అన్నారు. సార్వత్రిక ఎన్నికలప్పటి నుంచి ఇప్పటి వరకు డిమాండ్ పుంజుకోలేదన్నారు. గతేడాదితో పోల్చితే పరిశ్రమల వద్ద నెల స్టాక్ అదనంగా ఉందన్నారు. గతేడాదితో పోల్చితే డిమాండ్‌లో తగ్గుదల చోటు చేసుకుంటుందన్నారు. దేశంలో డిమాండ్ ఎక్కడా కూడా బలంగా లేదన్నారు.

రియాల్టీ వృద్ధిలో రిట్స్ కీలకం

- పెట్టుబడులపై మెరుగైన రాబడులు
- రిట్స్, ఇన్విట్ క్యాంపెయిన్‌లో నిపుణులు

నవతెలంగాణ - హైదరాబాద్



రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రిట్స్)లో పెట్టుబడులు మెరుగైన రాబడులు అందిస్తాయని ఆ రంగం నిపుణులు పేర్కొన్నారు. భవిష్యత్తులో రియాల్టీ వృద్ధిలో ఇవి కీలక పాత్ర పోశించనున్నాయన్నారు. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం బుధవారం హైదరాబాద్‌లో ఇండియన్ రీట్స్ అసోసియేషన్, భారత్ ఇన్విట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తొలి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. బ్రూక్‌ఫీల్డ్ ప్రాపర్టీస్ ప్రెసిడెంట్ అకింత్ గుప్తా, నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్ సీఎఫ్ఓ రాజేష్ డీఈఓ, క్యూబ్‌హైవే ఇన్విట్ సీఈఓ వినయ్ శేఖర్, అంజెన్ ఇండియా ఎనర్జీ కాపిటల్ మార్కెట్స్ హెడ్ సుజయ మోఘెపద్యే మాట్లాడారు. రిట్స్, ఇన్విట్లు రెండింటినీ సెబీ నియంత్రిస్తుందన్నారు. ఇవి భారతదేశ రియల్ ఎస్టేట్, మౌలిక సదుపాయాల రంగాలలో వృద్ధిని నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. రిట్స్ ఆదాయాన్ని సృష్టించే రియల్ ఎస్టేట్‌ను కలిగి ఉన్న లేదా నిర్వహించే సంస్థలు. పెట్టుబడిదారులు నేరుగా ఆస్తులను కొనుగోలు చేయకుండా ఆదాయంలో వాటాను పొందడానికి ఇవి అనుమతిస్తాయన్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు (ఇన్విట్లు) రోడ్లు, పంపిణీ, పైప్ లైన్లు, టెలికాం, వేర్ హౌసింగ్ లాంటి వివిధ మౌలిక సదుపాయాల రంగాలలో ఆదాయాన్ని సృష్టించే ఆస్తులను కలిగి ఉన్నాయన్నారు. గడిచిన ఐదేండ్లల్లో వీటిల్లో పెట్టుబడులపై సగటున 17.1 శాతం రాబడి ఉందన్నారు. ఇన్విట్స్ ఎయుఎం రూ.5 లక్షల కోట్లకు చేరిందన్నారు.

గోల్డ్ డ్రాప్‌కు సీఐటీడీ జాతీయ అవార్డు

నవ తెలంగాణ - హైదరాబాద్




ప్రముఖ వంట నూనెల ఉత్పత్తిదారు గోల్డ్‌డ్రాప్‌కు ప్రతిష్టాత్మకమైన కౌన్సిల్ ఫర్ ఇండస్ట్రియల్ అండ్ ట్రేడ్ డెవలప్‌మెంట్ (సీఐటీడీ) అవార్డును అందుకున్నట్లు తెలిపింది. నాణ్యత, భద్రత పట్ల సర్వోన్నత ప్రమాణాల విభాగంలో ఇది దక్కిందని పేర్కొంది. ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్‌డ్రాప్ సేల్స్ అండ్ మార్కెటింగ్ డైరెక్టర్ మితేష్ లోహియా అందుకున్నారు. ఈ అవార్డును గోల్డ్‌డ్రాప్ గెలుచుకోవడం ఏడవసారి అని మితేష్ లోహియా తెలిపారు. ఈ అవార్డు అందుకోవడం నాణ్యత, ఆవిష్కరణ పట్ల మా అవిశ్రాంత ప్రయత్నాలకు నిదర్శనంగా నిలుస్తుందన్నారు.

ట్రిబుల్ ఆర్ రోడ్డుకు అటవీ భూమి అప్పగింత

కేంద్రం గ్రీన్ సిగ్నల్

- గజ్వేల్ పీయూసీ పేరిట ఉత్తర్వులు జారీ
- మల్లన్న సాగర్ కాలనీకి ట్రిబుల్ ఆర్ తాకనుందా ?
- అనుమానాలు వ్యక్తం చేస్తున్న నిర్వాసితులు
- డీపీఆర్ విడుదలయ్యే వరకు కొనసాగనున్న ఆందోళన

నవతెలంగాణ-గజ్వేల్



ట్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అటవీ భూమి అనుమతుల కోసం మూడు నెలలు క్రితం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. రోడ్డుకు కావలసిన ప్రతిపాదనలు పంపడంతో మంగళవారం రాత్రి గజ్వేల్ పీయూసీ పేరిట కేంద్ర ప్రభుత్వం, పర్యావరణ శాఖ గ్రీన్ సిగ్నల్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ట్రిబుల్ ఆర్ ఉత్తర భాగంగా అటవీ సంరక్షణ చట్టంలో భాగంగా ఎంపవర్‌మెంట్ కమిటీ అటవీశాఖ అనుమతులను పొందింది. గజ్వేల్, సిద్దిపేట ప్రాంతంలో 28.2544 హెక్టార్ల అటవీ భూమి అవసరం ఉంటుంది. ఉత్తర భాగాన్ని సంగారెడ్డి, తూప్రాన్, గజ్వేల్, చౌటుప్పల్ వరకు మొత్తం 161 కిలోమీటర్ల మేర నిర్మించనున్నారు. దీనికి 1,940 హెక్టార్ల భూమి అవసరం ఉందని అధికారులు గుర్తించారు. ఇందులో 72.35 హెక్టార్ల అటవీ ప్రాంతం ఉన్నది. దీనికి సంబంధించి జులై 26న కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరం రాసింది. స్పందించిన కేంద్ర పర్యావరణ శాఖ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ రోడ్డు నిర్మాణంపై కొన్ని రోజుల క్రితమే నేషనల్ హైవే కాన్సులేటర్ సంస్థ డీపీఆర్‌ను సమర్పించింది. ఇందులో ఇంటర్ చెంజ్‌లు, అండర్ పాసులు, బ్రిడ్జీలు, కల్వర్టులు ఎక్కడెక్కడ నిర్మించాలో పొందుపరిచారు. కాగా టెక్నికల్‌గా అనుమతులు వస్తే తప్ప ముందుకు వెళ్లే అవకాశం లేదు. ఆ అనుమతులు వస్తే టెండర్లు పిలిచే అవకాశం ఉంది. ఈ నెల లేదా జనవరిలో ట్రిబుల్ ఆర్‌కు టెండర్లు పిలిచే అవకాశం ఉందని అధికార వర్గాల సమాచారం.

ట్రిబుల్ ఆర్ వేగం పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు

తెలంగాణను మరింత వేగంగా అభివృద్ధి చేయడానికి రీజనల్ రింగ్ రోడ్డు నిర్మించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఎక్కువగా ఫారెస్ట్ భూమి నుంచి వెళుతున్న గజ్వేల్, సిద్దిపేట, మెదక్ ప్రాంతాల్లో రోడ్డుకు టెండర్లు పిలిచే అవకాశం ఉంది. గజ్వేల్ నియోజకవర్గంలో 950 ఎకరాల భూమిని ట్రిబుల్ ఆర్ కోసం సేకరిస్తున్నారు. ఇందులో ఎక్కువ భూమి అటవీ ప్రాంతంలో ఉండటం, ఇందులో 177 ఎకరాలు ఉన్న గజ్వేల్ అర్బన్ పార్కు నుంచి ట్రిబుల్ ఆర్ వెళ్లడం అందరినీ కలవరపెడుతోంది. దాని సమీపంలో ఉన్న మల్లన్న సాగర్ కాలనీకి ఈ రోడ్డు తాకుతుందని నిర్వాసితులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే భూములు, ఇండ్లు కోల్పోయిన తాము మళ్లీ ఇక్కడ కూడా ట్రిబుల్ ఆర్ మూలంగా ఇండ్లు కోల్పోతామా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఎలాట్‌మెంట్ మార్చే అవకాశం ఉందని రెవెన్యూ అధికారులు నిర్వాసితులకు సమాచారం ఇచ్చినట్టు తెలుస్తోంది. మల్లన్న సాగర్ కాలనీ అర్బన్ పార్కు సమీపంలో ఉండటంతో ఈ అనుమానాలు వస్తున్నాయని పలువురు నిర్వాసితులు అంటున్నారు. భూసేకరణ పూర్తి చేసి డీపీఆర్ విడుదలయ్యే వరకు ప్రజల్లో ఆందోళన కొనసాగనుంది.

అసెంబ్లీని సందర్శించిన జవహర్ బాలమంచ్ విద్యార్థులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

జవహర్ బాలమంచ్ సంస్థ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ టూర్‌లో భాగంగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మంచిర్యాలకు చెందిన 120 మంది విద్యార్థిని, విద్యార్థులు బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసనసభను సందర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ పనితీరును స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మెన్ కే. శంకరయ్య, అసెంబ్లీ కార్యదర్శి డాక్టర్ వి.నరసింహాచార్యులు, బాలమంచ్ సంస్థ స్టేట్ చైర్మెన్ రిషికేశ్ రెడ్డి, సభ్యులు సునీల్ యాదవ్ , సాయికృష్ణ తదితరులు ఉన్నారు. అనంతరం విద్యార్థులు స్పీకర్‌తో గ్రూప్‌ఫోటో దిగారు. శాసనసభ, శాసనమండలి మెస్సెంజర్లకు నూతన ద్విచక్ర వాహనాలను స్పీకర్ అందించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారాన్ని చేరవేయడంతోపాటుగా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు శాసనసభల మధ్య ఉత్తర, ప్రత్యుత్తరాలు అందించడంలో సేవలు అందిస్తారు.

కేసు కొట్టేయండి

హైకోర్టును ఆశ్రయించిన హరీశ్‌రావు

నవతెలంగాణ-హైదరాబాద్



హైదరాబాద్‌లోని పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కేసును కొట్టేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ దురుద్దేశంతో, కక్షసాధింపుతో రియల్ ఎస్టేట్ వ్యాపారి జి.చక్రధర్‌గౌడ్ చేసిన ఫిర్యాదుపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని ఆయన సవాలు చేశారు. ప్రాథమిక విచారణ, పరిశీలన చేయకుండానే పోలీసులు కేసు నమోదు చేశారనీ, రాధకిషన్‌రావు ద్వారా ఫోన్‌ట్యాపింగ్ చేయించారనే ఫిర్యాదుకు అర్థం లేదని పేర్కొన్నారు. తన కీర్తిప్రతిష్టలను దెబ్బతీసేందుకే ఫిర్యాదు చేశారనీ, చట్టప్రక్రియను అమలు చేయడం లేదని వాపోయారు. ఫిర్యాదు చేసిన చక్రధర్‌గౌడ్ తనపై ఎలక్షన్ పిటిషన్‌వేశారనీ, ఫోన్ ట్యాపింగ్ పిటిషన్ వేసి వెనక్కి తీసుకున్నారని గుర్తుచేశారు. కేసుపై కేసు పెట్టి ఇబ్బంది పెట్టి అరెస్టయితే ప్రతిష్ట దెబ్బతినేలా చేయడమే లక్ష్యంగా ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. ఈ రిట్‌ను గురువారం హైకోర్ట్ విచారిస్తుంది.

ధర్మపురి అరవింద్‌కు చుక్కెదురు

హైదరాబాద్ మాదన్నపేట పీఎస్‌లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసును కొట్టేయాలని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అరవింద్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు జస్టిస్ లక్ష్మణ్ బుధవారం తీర్పు చెప్పారు. 2022లో చంచలగూడ జైలు వద్ద ఎస్సీ, ఎస్టీలను కించపరచేలా వ్యాఖ్యలు చేశారంటూ బంగారు సాయిలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజామాబాద్‌లో నమోదైన కేసు మాదన్న పేట పీఎస్‌కు బదిలీ అయ్యింది. ఎస్సీ, ఎస్టీలను కించపరచలేదనీ, కేసును కొట్టేయాలని అర్వింద్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కేసు విచారణను విచారణను ఎదుర్కోవాల్సిందేనని తేల్చి చెప్పింది.

పట్నం నరేందర్‌రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

లగచర్లలో అధికారులపై రైతుల దాడి ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి వేసిన బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. కింది కోర్టు ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను సవాలు చేసిన పిటిషన్‌ను బుధవారం తిర్కరించింది. లగచర్లలో అధికారులపై రైతుల దాడి ఘటనలో పోలీసులు అరెస్ట్ చేయగా రిమాండ్‌కు పంపుతూ కింది కోర్టు జారీ చేసిన డాకెట్ ఆర్డర్ ఇచ్చింది. దాన్ని కొట్టేసి బెయిలివ్వాలని పట్నం వేసిన వ్యాజ్యాన్ని జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ అనంతరం డిస్మిస్ చేస్తూ తీర్పు చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే కొడుకు రాహిల్ పిటిషన్ డిస్మిస్

ప్రజాభావన్ హిట్ అండ్ రన్ రోడ్ యాక్సిడెంట్ కేసును కొట్టేయాలని బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడు మహమ్మద్ రాహిల్ అమీర్ వేసిన పిటిషన్‌ను హైకోర్టు డిస్మిస్ చేసింది. పోలీసుల ఎదుట విచారణకు హాజరుకావాలని జస్టిస్ లక్ష్మణ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 16న జరిగే పోలీసుల విచారణకు హాజరై సహకరించాలని రాహిల్‌ను ఆదేశించారు.

కాంగ్రెస్ పాలనలో అణచివేతలు, కూల్చివేతలే

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కాంగ్రెస్ ఏడాది పాలనలో అణచివేతలు, కూల్చివేతలు తప్ప ఏమీ లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణను కాంగ్రెస్ నేతలు పదినెలల్లోనే అగం చేశారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన చూసి భూమి కూడా కంపిస్తోందన్నారు. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజల తరపున బీఆర్ఎస్ ఉద్యమాలు చేస్తుంటే కొత్త కొత్త కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ఈ ప్రయత్నంలో కేసీఆర్ ను కూడా అరెస్టు చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. గన్ మెన్లు లేకుండా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెలంగాణలో పర్యటించే పరిస్థితి లేదన్నారు. సంక్రాంతిని ఊళ్లల్లోకి ఎమ్మెల్యేలు సెలబ్రేషన్ చేసుకోవాలని సవాల్ విసిరారు. అలాగే స్థానిక సంస్థ ఎన్నికల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

సుందరం ఫైనాన్స్ రెండు కొత్త శాఖల ప్రారంభం


నవ తెలంగాణ - హైదరాబాద్

వాహన రుణాలు, సాధారణ బీమా రంగంలోని సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లో రెండు కొత్త శాఖలను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. కొంపల్లి, ఘట్‌కేసర్‌లో వీటిని ప్రారంభించినట్లు బుధవారం వెల్లడించింది. ఈ రెండు శాఖలను పలువురు ప్రముఖులు, చిరకాల ఖాతాదారులు, శ్రేయోభిలాషుల సమక్షంలో కంపెనీ అధికారులు ప్రారంభించారు. హైదరాబాద్‌లో సేవలను విస్తరించడాన్ని కొత్త టచ్ పాయింట్లు మరింత దోహదం చేయనున్నాయని ఆ సంస్థ పేర్కొంది. అన్ని రకాల వాహన రుణాలపై ఈ శాఖలు దృష్టి సారిస్తాయని తెలిపింది.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని విరమించాలి

రాజ్యసభలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో



వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం రాజ్య సభలో ఈ అంశాన్ని లేవనెత్తారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్(రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్) ను 100 శాతం ప్రయివేటీకరిస్తూ... ఎకనామిక్ ఎఫైర్స్ క్యాబినెట్ కమిటీ - 2021 లో నిర్ణయం తీసుకుందని గుర్తు చేశారు. ఉమ్మడి ఏపీలో... 'విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు' ఉద్యమం జరిగిందన్నారు. ఈ స్టీల్ ప్లాంట్ కు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1977 లో శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. 64 గ్రామాలు ప్రజలు 22 వేల ఎకరాలను ఈ ప్లాంట్ కోసం త్యాగం చేశారన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం సుమారు 16 వేల మంది ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని తెలిపారు. ఇలాంటి ప్లాంట్ ను ప్రయివేటీకరించడంపై కార్మికులు, స్థానిక ప్రజలు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తోన్న విషయాన్ని సభ ద్వారా కేంద్రం ద ృష్టికి తెచ్చారు. ప్రజల ఉద్యమాన్ని అర్థం చేసుకొని ప్రభుత్వం ప్రయివేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

బోధన్-బీదర్ మధ్య రైల్వే లైన్ మ్యాప్ చేయండి.. : లోక్ సభలో రైల్వే సవరణ బిల్లుపై చర్చలో పాల్గొన్న ఎంపీ మల్లు రవి

బీదర్-బోధన్ వయా నారాయణ్‌ఖేడ్-ప్రీతంపూర్ రైల్వే లైన్ మ్యాప్ చేయాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. జడ్చర్ల-నాడెండ్ల, గద్వాల-మాచర్ల రైల్వేలైన్ల సర్వే పనులు కొనసాగుతున్నాయని గుర్తుచేశారు. అయితే.. ఈ మార్గంలో ఆదాయం రాదని సర్వే చెబుతోందని, వెనుకబడిజిల్లాల కింద వీటిని పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు రిక్వెస్ట్ చేశారు. బుధవారం రైల్వే సవరణ బిల్లు-2024 పై లోక్ సభలో జరిగిన చర్చలో కాంగ్రెస్ తరపున మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారదర్శకత లేకుండా, విజన్-2024 లక్ష్యంతో తీసుకొచ్చిన ఈ బిల్లు కాగితాలకే పరిమితవుతుందన్నారు. ఇందులో రైల్వేలో పారదర్శకత కోసం స్వతంత్ర రెగ్యులేటరీని ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను కేంద్రం పట్టించుకోలేదని చెప్పారు. ఈ బిల్లు రైల్వే బోర్డు అధికారాలపై, దాని పనితీరుపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఈ బిల్లు విషయంలో కేంద్రం చెబుతోన్న ఉద్దేశాలు ఒకటైతే... క్షేత్రస్థాయిలో పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ఈ బిల్లులో పారదర్శకత ఉండేల చూడాలని కేంద్రానికి సూచించారు.

రైల్వే జోన్ ఆపరేషన్స్‌పై భాగస్వామ్య పక్షాలతో చర్చిస్తాం : కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

వైజాగ్ రైల్వే జోన్ ఆపరేషన్స్‌పై భాగస్వామ్య పక్షాలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. బుధవారం టీడీపీ ఎంపీ భరత్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. రైల్వే జోన్ కార్యాలయల భూమి కేటాయింపు విషయంలోనే గతంలో తీవ్ర జాప్యం జరిగిందన్నారు. సౌత్ కోస్టల్ జోన్ ఏర్పాటు కోసం ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్‌డీ)ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఆపరేషన్స్ చేపట్టేందుకు అధ్యయనం చేసి, ఆ తరువాత కార్యాకలాపాలు ప్రారంభించేలా చూస్తామన్నారు.

రైల్వే సమస్యలను పరిష్కరించండి : లావు శ్రీకృష్ణ దేవరాయలు

రైల్వే సమస్యలను పరిష్కరించాలని టీడీపీ ఎంపీ లావు శ్రీక ృష్ణ దేవరాయలు కోరారు. లోక్‌సభలోరైల్వే సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ఈ బిల్లును స్వాగతించారు. ఈ బిల్లుతో దేశవ్యాప్తంగా రైలు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ప్రాజెక్ట్ అమలును వేగవంతం చేసేలా స్వయంప్రతిపత్తిని వికేంద్రీకరించాలని కేంద్రాన్ని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులు నడికుడి-శ్రీకాళహస్తి, కడప-బెంగళూరు, రేణిగుంట-గూడూరు, కోటిపల్లి-నర్సాపూర్ లైన్లను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. నరసరావుపేటలో స్టాపేజితో గుంటూరు - బెంగళూరు మధ్య వందే భారత్ కనెక్టివిటీని ప్రవేశపెట్టాలని, కోవిడ్ లాక్ డౌన్‌లో నిలిపివేసిన రైల్వే స్టాప్‌లను పునరుద్ధరించాలని కోరారు. ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యం కోసం 24 రైల్వే అండర్‌పాస్‌లను ఓవర్‌పాస్‌లుగా మార్చడానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. పండ్లు, కూరగాయలకు 50 శాతం రవాణా సబ్సిడీతో పాటు, ఉద్యానవన ఉత్పత్తులకు కీలకమైన సేవ అయిన అనంతపురం నుంచి న్యూఢిల్లీకి కిసాన్ రైలును పునరుద్ధరించాలని కోరారు. కోవిడ్‌లో నిలిపివేసిన సీనియర్ సిటిజన్ ప్రయాణ రాయితీలను పునరుద్ధరించాలని అభ్యర్థించారు.

రైల్వే బోర్డులో ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని చేర్చాలి : తనుజా రాణి

రైల్వే బోర్డులో ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని చేర్చాలని వైసీపీ ఎంపీ గుమ్మా తనుజా రాణి డిమాండ్ చేశారు. బుధవారం లోక్‌సభలోరైల్వే సవరణ బిల్లుపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడుతూ బిల్లులో ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని నిర్ధారించే నిర్దిష్ట నిబంధనలు లేకపోతే, రైల్వే కనెక్టివిటీ బాగా ఉన్న ప్రాంతాలకు, తక్కువ ఉన్న ప్రాంతాల మధ్య అంతరం పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించి ప్రయాణికుల డిమాండ్లను నెరవేర్చడంలో ఆలస్యం అవుతుందని ఆమె అన్నారు. ప్రాంతీయ ప్రాతినిధ్యాన్ని చేర్చాలని, అధిక రవాణా ప్రాముఖ్యత కలిగిన రాష్ట్రాల్లో అభివ ృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు.

సీనియర్ సిటిజెన్స్, జర్నలిస్టుల రాయితీ పునరుద్ధరణ కష్టమే

అలాగే.. సీనియర్ సిటిజెన్స్, అక్రిడెటెడ్ జర్నలిస్టులకు రైల్వేలో గతంలో కల్పించిన రాయితీల పునరుద్ధరణ కష్టమని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తేల్చి చెప్పారు. సీనియర్ సిటిజెన్స్, అక్రిడెటెడ్ జర్నలిస్టులకు రాయితీలపై ఒక ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. రైల్వేలో అన్ని రకాల రాయితీలు, సబ్సిడీలతో రూ. 56,993 కోట్లు భారం పడుతోందన్నారు. రైల్వేకు రూ.100 ఖర్చు అయితే ప్రయాణికుల నుంచి వసూలు చేస్తున్నది కేవలం రూ.54 రూపాయలు మాత్రమే అని తెలిపారు. ఈ లెక్కన ప్రతి రూ. 100కి, రూ. 46 వరకు సబ్సిడీ లేదా రాయితీ ప్రతి ప్రయాణికుడికీ లభిస్తోందని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.